# గీర్వాణ భాషాభ్యాసం

౧

సింహళ దేశ రాజకుమారిక లీలావతీదేవికి, హాల శాతవాహన చక్రవర్తికీ వివాహం జరిగి అప్పుడే రెండు మాసాలైంది. నూతనవసంతోదయంతో ప్రతిష్ఠాన నగరోద్యానాలన్నీ కోకిలకాకలీ కుహూకుహూ రవాలతో కలకలలాడి పోయాయి. నవోఢ లీలావతీదేవి అంతఃపుర ప్రవేశ మహోత్సవ సమయంలో ఆ పరిసరోద్యానవనాలేకాక అంతఃపుర స్తంభాలు కూడా చిగిర్చి పుష్పించాయని అందరు అనుకున్నారు.

అయితే హాలశాతవాహన చక్రవర్తి పట్టమహిషి మలయవతీదేవి హృదయానికి మాత్రం ఆ ఉదంతం కేవలం శిశిరర్తువుగా పరిణమించింది.

పట్టమహిషి అయినతరవాత మరి నూతనవధూ గృహప్రవేశ మహోత్సవానికి వెంచేయకపోవడం సముచితం కాదన్న కారణం చేత నే ఆ మహోత్సవానికి తాను విచ్చేసింది. మిగిలిన రాణీవాసపు రాణులందరూ ఆ కొత్తరాణికి తమ చేతులారా కర్పూర నీరాజనాలెత్తారు!

కాని మలయవతీదేవి పట్టమహిషీ గౌరవభావంతో తులతూగుతూ లీలావతీదేవి నొక్కమారలవోకగా ఆశీర్వదించింది.

అటుపిమ్మట దీపడీపాల వేళ మళ్లీ లీలావతి పట్టమహిషికి పాదాభివందనం చెయ్యడం కోసమని ప్రత్యేకంగా ఆమె భవంతికి విజయం చేసింది.

పట్టమహిషి చెలికత్తెలు, దాసీలు ఆమెకు కర్పూర మంగళహారతులెత్తి, గౌరవంగా ప్రత్యుత్థానం చేసి ఎంతో మర్యాదగా లోపలికి తోడుకుపోయారు. తరవాత కొంతసేపటికి నూతనవధువు తిరిగి స్వీయ ప్రాసాదానికి మరలిపోయింది.

మలయవతి సంజవేళ కర్పూర నీరాజన కాంతులలో నూతనరాజ్ఞి లీలావతి కజ్జలనీల కటాక్ష రేఖాభంగిమ అంతా అత్యంతాసక్తితో పరిశీలించింది.

"అందగత్తెలైన రాజకుమారికల ఎన్నిక చెయ్యడంలోను, వారిని కోరి కోరి వివాహమాడడంలోను చక్రవర్తి బహు సమర్థుడు!" అనుకొన్నది పట్టమహిషి మలయవతి. ఆపైన ఒక దీర్ఘ నిశ్శ్వాసం విడిచి పెట్టింది. పిమ్మట ఆమె చెక్కిళ్లపై రెండే రెండు కన్నీటి బిందువులు మెల్లిగా మెల్లిగా దిగజారాయి.

హాలచక్రవర్తి దక్షిణాపథ సామ్రాజ్య పట్టాభిషేకము, పట్టమహిషి మలయవతీదేవి కల్యాణ మహోత్సవము ఒకే శుభముహూర్తంలో జరిగాయి. నాటినించి చక్రవర్తికి అప్పుడే నాలుగు వివాహ మహోత్సవాలు జరిగాయి. సింహళ రాజకన్యాపరిణయంతో ఆరవ వివాహం కూడా జరిగిపోయింది!

ఇన్నాళ్లనించీ ఇన్ని వివాహమహోత్సవాలు జరిగినా మలయవతీదేవి పట్టమహిషీ గౌరవ మర్యాదలకు, మన్ననలకు అంతగా లోటుపాటు లేవి జరగలేదు. కాని కొత్త రాణీ లీలావతి యౌవన సౌందర్యాలవలోకించేసరికి పట్టమహిషికి పంచప్రాణాలు పైపైనే ఎగిరిపోయినట్టయింది. నాటితో తన ప్రాభవం అంతా అస్తమించిపోయినట్టే అని ఆమె పరిపరి విధాలుగా వాపోయింది.

హాలచక్రవర్తి కప్పుడే యాభైయోపడి ప్రవేశించింది. అయినా అంతలోనే ఆయనకు ఆరు వివాహ మహోత్సవాలు జరిగిపోయాయి!

మంత్రి సామంత పురోహితాది చక్రవర్తి పరివారం అంతా ఆ వివాహాలు ఆర్షధర్మ ప్రతిష్ఠాపన కర్తవ్యంతావశ్యకములనీ, చక్రవర్తి వైదికమత ప్రతిష్ఠాపనకోసం భూలోకంలో ప్రత్యక్షంగా అవతరించిన ధర్మదేవతా స్వరూపుడనీ వేనోళ్ల ప్రశంసించారు.

దానికి కొక చిన్న కారణం కూడా లేకపోలేదు. పట్టమహిషివల్ల చక్రవర్తి కొకే ఒక మగసంతతి కలిగింది. ఇక మిగిలిన రాణులెవరికీ సంతానమే కలగలేదు. ఒక కుమారుడున్నా లేకపోయినట్టే అని మన ధర్మశాస్త్రాలుద్ఘోషిస్తున్నాయి కనక చక్రవర్తి తిరిగి మగసంతు కలిగేవరకు అనవరత కల్యాణ మహోత్సవాలలో మునిగి తేలుతూండవలసిందేనని పురోహితులంతా ముక్తకంఠాలతో ప్రవచించారు!

చక్రవర్తి మంత్రులందరు దక్షిణాపథ సామ్రాజ్యస్థైర్యానికీ కల్యాణ మహోత్సవాలు కేవలం పెట్టనికోటలనీ, వీటివల్ల చక్రవర్తి యశోవర్తికి స్వీయనృత్యచాతుర్యంతో దిగంతాలలో నవతనీకానికి కనులు మిరుమిట్లు గొలుపుతున్నదనీ ఎన్నో విధాల ఎలుగెత్తి చాటారు.

కాని పట్టమహిషికీస్తోత్ర పాఠాలన్నీ కేవలం అర్థవాదాలవతుగానే వినిపించాయి.

"చక్రవర్తికేమి మహారాజులు! ఆయన నిత్యనూతనప్రియులు అంతఃపురం అంతా అనవరతంగా నిత్యకల్యాణాలతోను, పచ్చతోరణాలతోను విలసిల్లుతూండడమే వారికి కావలసింది! నేను నిత్యము గృహదేవతలను కోరుకునేదీ అదే! వారి ఆనందమే నా ఆనందం! లేక లేక నాకు కలిగిన వంశాంకురం పదికాలాలపాటు పచ్చగా ఉంటే నాకదే పదివేలు!" అని ఆమె పక్కగా నిలబడి వింజామర మెల్లమెల్లగా విసురుతూన్న చెలికత్తె సేవంతికకు వినబడీ వినబడనట్టుగా అతి మెల్లిగా గొణుకొన్నది.

చెలికత్తె సేవంతిక దానికేమీ సమాధానం చెప్పలేదు! అలాగే మెల్లిగా మెల్లిగా వింజామర వీచింది.

లీలావతి అంతఃపుర ప్రవేశం జరిగినప్పటినుంచి పట్టమహిషి తన ప్రాసాదం విడిచిపెట్టి ఒక్కమారైనా ఉద్యానవనంవైపు తొంగిచూడలేదు. నాటినించీ ఆమె కేదో తీరని మనోవ్యథ పట్టుకొని వేధిస్తున్నదనీ, అందువల్లనే అలాగ కుమిలి కృశించిపోతున్నదనీ చెలికత్తె సేవంతిక గ్రహించింది. అయినా సాయశక్తులా ఆమెకు కొంత ఓదార్పు కలిగించవలెనని నిశ్చయించింది:

"ఏమైనా అంతంత మిడిసిపాటులు కూడదమ్మా!"

"ఎవరిమాటే! నీవనేది?"

"కొత్తరాణీగారి హెగ్గడికత్తెలకే మరి పట్టపగ్గాలు లేకపోతే ఇక ఆ అమ్మగారిమాట వేరే చెప్పాలా?"

మలయవతి తీవ్రంగా బొమముడి విరిచింది:

"ఇంతకీ ఏమి జరిగింది?"

"స్వయంగా కానుకలర్పించబోతే అనంగరేఖా దేవిగారికికూడా చిన్నరాణీగారి దర్శనమే లభించలేదట!"

"ఔరా!"

"నేను విన్నవించేది ఆవగింజలో అరభాగంకూడా కాలేదు! చిత్తగించదలచితే ఇంకొక్క చిన్నవిశేషం కూడా విన్నవించుకుంటాను"

మలయవతి అలాగే ఆశ్చర్యపోతూ జిజ్ఞాసార్థకంగా సేవంతికవైపు చూచింది:

"చక్రవర్తి నిన్న దీపదీపాలవేళ చిన్నరాణీగారి అంతఃపురానికి విజయం చేశారట!"

"ఓహో అలాగా! ఆతరవాత?"

"వారికికూడా లీలావతిదేవి అంతఃపుర ద్వారందగిర గడియ సేపటివరకు పడిగాపులు పడిఉండవలసిన అవస్థ పట్టిందట!"

"అవును మరి! వారంతగా దాసానుదాసులుగా మారిపోయినతరవాత ఎదటివారెంతగానైనా కించపరిచి తీరతారు! ఇందులో వింత ఏముందిలే? ఇంతకీ ఆ లీలావతి కెందుకే అంత మిడిసిపాటు?"

"ఉన్న రాణులందరిలోను మరింక తానే 'మహాసౌందర్యవతినని!'"

"అంతమాత్రం చేత చక్రవర్తిని కూడా కించెపరచాలా?"

"అంతేకాదు! తానొక గొప్ప గీర్వాణ భాషా విదుషీమణిననీ ఇక్కడి రాణులందరూ కేవలం నిర్గంధ కుసుమాలనీ ఆమె ఈసడించి కొట్టి మాట్లాడని క్షణమే లేదట!"

"వచ్చి రెండు నెలలయిందో లేదో! అప్పుడే అంత టెక్కు, గర్వం, బలిసిందా? ఇంతకీ ఆమెననవలసిన పనేముందిలే! దీనికంతటికీ మూలకారణం ఆయనే లే!"

"మీరింకా పాతకాలం ధోరణిలోనే ఉన్నారమ్మా! లీలావతీదేవిగారి హెగ్గడికత్తెకూడా తనొక మహారాణి అన్నట్టుగా వక్కిసడించి వేసింది!"

"ఎప్పుడు?"

"మొన్న"

"అలాగా! దానిపేరు?"

"మల్లిక"

అంతలోనే దూరంగా ద్వారందగర మల్లిక ప్రత్యక్షమైంది. సేవంతిక "అదె నమ్మా! ఆ మల్లికే ఎందుకో మీ దర్శనానికి వచ్చింది." అని వేలెత్తి చూపించింది.

ఆ పిమ్మట మలయవతి అనుమతి తీసుకొని మల్లికను లోపలికి తోడుకువచ్చింది.

మల్లిక లోపలికి వస్తూనే నుదుటిపై దోసిలి ఒగ్గి నిలబడింది. నుగునాటి సాయంకాలం వేళ వసంతోత్సవం జరగనున్నదనీ, తదనంతరం చక్రవర్తి రాణులందరితోను కలిసి అంతఃపురోద్యానవన సరోవరంలో జలక్రీడ లాడనున్నారనీ, దానికి విచ్చేయవలసిందని చక్రవర్తి స్వయంగా అభ్యర్థిస్తున్నారనీ సవినయంగా విన్నవించింది. పట్టమహిషి మల్లిక కేసి విశితంగా చూసింది:

"చక్రవర్తి ఇప్పుడెక్కడ ఉన్నారే?"

"లీలావతీదేవి, వారు ప్రస్తుతం చతురంగ ఖేలనంలో తన్మయులై ఉన్నారు"

అని చెప్పి మల్లిక సవినయంగా సెలవు తీసుకొని వెంటనే అక్కడినించి వెళ్ళిపోయింది.

"మాకారమ్మ దాని పొగరు!" అన్నది సేవంతిక.

కాని పట్టమహిషికదేమీ బోధపడలేదు.

"వెళ్ళేటప్పుడు మల్లిక 'మాడు నే నెంత దాన్నో' అన్నట్టుగా నాకేసి చూసి ఒక చిరునవ్వు విసిరి కొట్టింది!"

"నేనది గమనించలేదే!"

"సరే! రేపు మీరు జలక్రీడకు విజయం చేస్తున్నారు గదా! అప్పుడే తెలుస్తాయి మీకా రాణిగారి ఒయ్యారాలు, ఆమె హెలికత్తె మల్లిక వగలూను! ఇంతలోనే తినబోయే వంటకాలు రుచి వర్ణించనేల?"

అని సేవంతిక అల్లాగే ఒయ్యారంగా వింజామరవీస్తూ ఉసూరుమన్నట్టొక నిట్టూర్పు విడిచిపెట్టింది. పట్టమహిషి కూడా అలాగే ఆమెవైపు విస్తుపోయి చూసింది

## ౨

ఆంధ్రసాతవాహన రాజధాని ప్రతిష్ఠాననగరం నవ వసంతోత్సవ కోలాహలంతో తలమునకలైనది. విశాలదక్షిణాపథ సామంతరాజన్యులందరు ధన కనక వస్తువాహనాది సంపదలతో ఆ వసంతోత్సవానికి విచ్చేసి, హాలసాతవాహన చక్రవర్తికనేకమైన అమూల్యములైన కానుకలర్పించి, చక్రవర్తి కరుణాకటాక్ష వీక్షణానికి పాత్రులై ధన్యులమైనామని భావించారు.

ఆనాడు ధాన్యకటక నగరం కూడా ఆంధ్రసాతవాహన చక్రవర్తులకు రాజధానీనగరమే అన్నంత మహాప్రసిద్ధి వహించింది. సాతవాహన చక్రవర్తులు సంవత్సరంలో చాలాకాలం ధాన్యకటక నగరంలోనే నివసించేవారు. అయితే ప్రతిష్ఠానం ప్రాచీన సాతవాహనచక్రవర్తులకు రాజధానిగా పేరు పొందిన ఉండడంవల్ల అప్పుడప్పుడక్కడ కూడా విడిది చెయ్యడం ఆ చక్రవర్తులందరికీ ఒక పరిపాటి.

ఆనాటి వసంతోత్సవానికి ధాన్యకటక నగరంనించి ఎందరెందరో ప్రాకృతగాథా కవీశ్వరులు, వీణావేణుమృదంగాది వాద్యనిపుణులు, నర్తకీనర్తకులు మస్తర్మనీ పారంగతులు, ఇంకా ఎందరెందరో వివిధశాస్త్ర విద్వాంసులు విచ్చేశారు. హాలసాతవాహన చక్రవర్తికి ప్రాకృతగాథలంటే ప్రాణం. ఒకొక్క గాథకొకప్పుడు చక్రవర్తి సహస్రదీనారాలు కూడా సమర్పించడం కద్దు. ఒకొక్క గాథా సంపాదన కోసం చక్రవర్తి చేసే విశ్వప్రయత్నాలు చూచి కవీశ్వరులెందరో తమతమ గాథారచనలతో ప్రతిష్ఠాననగరానికి విచ్చేశారు.

మొటమొదటగా ఆ చిన్న చిన్న గాథలన్నీ పరిశీలించి, వానిలో రత్నశలాకలవంటి గాథలు కొన్ని ఏర్చికూర్చి, అవి చక్రవర్తికి నివేదించే ప్రత్యేకాధికారం ఆనాటి వసంతోత్సవాలలో గుణాఢ్య ప్రధానామాత్యునిపై పడింది. అయితే చక్రవర్తి స్వయంగా నిర్వహించే ఆ ఘనకార్యం గుణాఢ్య మంత్రి భుజస్కంధాలపై ఒకించుక ఒరిగిందనగానే చక్రవర్తి అమాత్యవర్గంలో ఒక విచిత్రమైన కల్లోల కలకలం చెలరేగింది!

అందులోను అమాత్యులను శర్వవర్మకది మరింత కన్నెర్రగా తయారయింది. చక్రవర్తి మహానుగ్రహకటాక్షాని కది ఒక నాంది ప్రస్తావన కావచ్చుననీ, ముందు ముందు గుణాఢ్య మహామంత్రి ఇతోధికంగా చక్రవర్తి బహుమానాదరాలకు పాత్రం కావచ్చునని శర్వవర్మ గ్రహించివేశాడు.

గుణాఢ్యుడే ప్రధానామాత్యుడైనా చక్రవర్తికి శర్వవర్మపై బాగా ప్రత్యేకాభిమానం ఏర్పడింది. ఇటీవల సింహళరాజకన్యక లీలావతిదేవి కళ్యాణోత్సవ రూపకానికి నాంది ప్రస్తావన చేసిన సూత్రధారుడు శర్వవర్మ. ఆ వివాహంద్వారా సాతవాహన సామ్రాజ్యానికి శత్రుమండలంగా నిలిచిన సింహళం మిత్రమండలంగా మారిపోయింది. ఇది శర్వవర్మ స్వీయప్రతిభా చాకచక్యంవల్ల,

బొల్లి
మహాపాడు సమస్త చర్మవ్యాధులకు అమోఘ చికిత్స.
క్యాటలాగు సలహా ఉచితం
జి.వి.రెడ్డి & కో రిజిష్టర్డ్
భాస్కరాశ్రమము గోపాలపురం తూర్పుగోదావరి జిల్లా

సాధించిన ఘనకార్యమని చక్రవర్తి బహుధా ప్రశంసించాడు.

అయితే ఆ ప్రాకృత గాథారత్న పరీక్షక గౌరవం గుణాఢ్యమంత్రికే కట్టబెటనేల? ఆమాత్రం అల్పగౌరవానికి నేను తగనా? అని అనేకవిధాలుగా మథనపడ్డాడు శర్వవర్మ.

అసలు సామాన్య శ్లోకాలకన్నా హ్రస్వతరమైన ప్రాకృతగాథల కీవిధంగా సువర్ణ దీనార శత సహస్రాలు గుమ్మరించడం శర్వవర్మకు సుతరాము రుచించలేదు. అసలు కవిత్వానికీ అతనికీ పగమెరుక. అందులోను ప్రాకృతగాథా కవిత అంటే అతనికి మరీరోత. ప్రాకృతగాథా కవులంటే కేవలం ఎందుకు కొరగాని వ్యర్థులనీ, నట విట విదూషకులయినా వారికన్నా కొంత నయమే అనీ అతని దృఢాభిప్రాయం!

శర్వవర్మ షట్శాస్త్రాలు క్షుణ్ణంగా పఠించిన మహావిద్వాంసుడు. ప్రత్యేకంగా కౌటిల్యనీతిలో అతి దిట్టయైనా ఘటికుడు! గుణాఢ్యునికన్నా వేయిమడుగు లెక్కువ లోకజ్ఞుడు. అందువల్లనే రాజ్యతంత్ర నిర్వహణలో చక్రవర్తి ప్రత్యేకంగా అతనితోనే మంతనాలు సాగిస్తూ ఉంటాడు.

అయితే ఆ గాథారత్న పరీక్షాధికారం గుణాఢ్య మంత్రి కీయడంలో రహస్యమేమో! దానిలో ఏదో కొంత నిగూఢార్థం ఉండి తీరాలని శర్వవర్మ నిశ్చయించాడు.

శర్వవర్మ ఆస్థానంలో చక్రవర్తి ముఖతః వెలువడిన చిన్ని చిన్ని చిరునవ్వులకుకూడా ఏదో అంతరార్థం ఉండితీరాలని అతి జాగ్రత్తగా పరిశీలిస్తూంటాడు. అలాగే అమాత్యులలోను, చివరి కిక అంతఃపురపరిచారికలలోను బయలుదేరే చిన్న చిన్న ఛలోక్తులలోను, పరిహాస ప్రసంగాలలోను ఏవేవో రహస్య రాజకార్య భాష్యాలు వెలువడుతూంటాయని అతని అభిప్రాయం!

అందుచేతనే ప్రతి చిన్న విషయము వేగులద్వారా పరిశీలిస్తే తప్ప అతనికిక ఆరాత్రి నిద్రపట్టదు. అంతఃపుర పరిచారికలలో కూడా అతని కొందరో రహస్య

శ్రీకాఫ్
దగ్గు, ఉబ్బసములకు
దివ్యౌషధము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
లిమిటెడ్, మదరాసు-30

రాజకార్యా లెరిగించేదూతికన్నారు.

ఆరాత్రి శర్వవర్మ గోదావరీ తీర ప్రాసాదంలో రహస్య మంత్రాగారంలో అంతఃపుర పరిచారిక సేవంతికకోసం నిరీక్షిస్తూ కూర్చున్నాడు.

ప్రతిష్ఠాన నగర రాజవీథులలో హస్త్యశ్వరథాది యానాల సందడి క్రమక్రమంగా సమసిపోయింది. కాని నట విట విదూషకాది విలాసపురుషులు కొందరు కొందరింకా గోదాల నదీ సైకతాల్లో విహరిస్తూనే ఉన్నారు. శర్వవర్మకా నగరం అంతా అప్పుడే చిరువెన్నెలలో గూటికిచేరి నెమ్మది నెమ్మదిగా రెక్కలల్లల్లాడిస్తున్న ఒక మహావిహంగంలా భాసించింది.

అతని హృదయంలోకూడా ఒక జిజ్ఞాసా విహంగం రెక్కలల్లల్లాడిస్తూనే ఉన్నది. అయితే అతడావిహంగముపై అధిరోహించి ఆకాశంలో మహామాత్యాధికార తరంగ జలాలలో ఉయ్యాలలూగవలెనని ఉవ్విళ్లూరుతున్నాడు.

అంతఃపురంలో ఏదో ఒక చిన్న గాలి దుమారం చెలరేగిందనీ అది చిలికి చిలికి గాలి వాన కానున్నదనీ అతనికి కొంచెం చూచాయగా తెలిసింది అంతఃపురాభ్యంతర మందిరాలలో చెలరేగిన గాలి దుమారాలు కూడా ఒకొక్కప్పుడు రాజ్యతంత్రంలో పెద్ద గాలివానలుగా చెలరేగడం అనేకమారు లతని అనుభూతిలోనికి వచ్చింది. కనకనే సేవంతిక రాకకై అతడంత నిశితంగా నిరీక్షిస్తున్నాడు. ఆమె సామాన్యంగా అతని రహస్యమందిరానికి వచ్చేవేళ ఇంకా దాటిపోలేదు. అయినా ఆమె రాకకోసం అనుక్షణము నిరీక్షిస్తున్న శర్వవర్మకామె బాగా జాగుచేసినట్లే కనిపించింది.

అంతలోనే సేవంతిక లోపలికి వచ్చింది. ఆమెను చూడగానే శర్వవర్మ ఒక చిరునవ్వు నవ్వి—

"నీవీవేళ ఇపుడిప్పుడే వికసించిన సేవంతిలాగున్నావే!" అన్నాడు.

సేవంతిక కొంచెం సిగ్గుపడి — "అవును! ఎంత తొందరగా బయలుదేరినా కొంచెం ఆలస్యమే అయింది." అని మరి మాటాడలేక అలాగే నిలుచుండిపోయింది.

ఆమెకావేళ శర్వవర్మ ముఖకవళిక చూడగానే లోలోపల ఏదో గుబులు బయలుదేరింది.

శర్వవర్మ కార్తికేయ మంత్రోపాసకుడు. భ్రూవల్లికలు రెండు ఏకైక వినీల వల్లికగా స్ఫురించే అతని ఫాలంపై దిద్ది తీర్చిన కుంకుమ తిలకం తిలకించేసరికి ఆమెకు సాక్షాత్తుగా నిటలాక్షుని ఫాలలోచనమే సందర్శించినట్టయింది!

శర్వవర్మ ఆమెకు కొంచెం ఉల్లాసం కలిగించడానికే ఆ విధంగా పరిహాసప్రసంగం ప్రారంభించాడు. కాని ఘరికాగ్రాల్లా మెరిసే అతని చిన్న చిన్న కన్నుల సూది చూపులు, శూలాగ్రంగా స్ఫురించే అతని శుష్కనాసిక, ఆ సుదీర్ఘ ముఖము పరిశీలించేసరికామె మరి మాటాడలేక పోయింది. శర్వవర్మ అదిగ్రహించి ఒక చిరునవ్వు చిందించి నెమ్మదిగా తిరిగీ ప్రసంగం ప్రారంభించాడు:

"నీ ధోరణిచూస్తే అంతఃపురంలో ఏదో పెద్దవిశేషమే జరిగినట్టుందే!"

"పెద్దవిశేషమే జరిగిఉండవచ్చును గాని నాకేమీ తుద, మొదలు తెలియడంలేదు."

"ఇంతకీ ఏమిజరిగిందో!"

"చక్రవర్తి జలక్రీడలాడిన విషయం మీకెరిగిందేగదా!"

"తెలిసిందికాని పట్టపురాణికూడా ఆసమయానికక్కడ ఉన్నారా?"

"ఉన్నారుగాని ఎందుచేతనో జలక్రీడలింకా ముగియకముందే ఎంతో చిన్నబుచ్చుకొని వెంటనే అక్కడినుంచి వెళ్లిపోయారట!"

"'ట!' అంటున్నావే! ఆ సమయానికి నీవక్కడ లేవన్నమాట!"

"లేను!"

"మరి ఇదంతా నీ కెలాగ తెలిసింది?"

"కొంచెం చూచాయగా విన్నాను"

"అయితే పట్టమహిషి ఆవిధంగా కోప

## వినతి

నయాగరా జలపాతం చూడ వచ్చిన జనానికి అక్కడిఉద్యోగి మంచి చెడ్డా. తెలియచెప్పాడు

"ప్రకృతి సౌందర్యం అంతా ఇక్కడే ఉంది. ఈ జలపాతం ధ్వని, ఈసౌందర్యానికి చక్కని ఉపశ్రుతి వంటిది. ఇక్కడి మహిళామణులు ఒక్క నిముషం మౌనం వహిస్తే, మనం అంతా, గంభీరము, మధురాతి మధురమూ అయిన జలపాత గీతికను చెవులారా విని, ఆనందించవచ్చును..."

గించి వెళ్ళిపోవడానికి కారణం?"

"చిన్న రాణిగారేదో అని, ఘాటకారంగా నవ్వారట!"

"అమాత్యానికే అంతగా చిన్నబుచ్చుకోవాలా?"

"సాక్షాత్తు చక్రవర్తే ఆ మాటవిని క్షణకాలం ఖిన్నులైనారట!"

"తరవాత?"

"తరవాత లీలావతీదేవి అదేపనిగా విరగబడి నవ్వడం మొదలు పెట్టినదట!"

శర్వవర్మకు ఆమె చెప్పిందేమీ అవగాహన కాలేదు. అతనికి ప్రాణం విసిగిపోయింది.

"ఇంతకీ చివరికి ఏమిజరిగిందో మాత్రం బోధపడలేదు!" అన్నాడు కొంచెం విసుగ్గా.

"ఆ సమయంలో చక్రవర్తి ముఖంలో అంతగా వైమనస్యం గోచరించలేదు గాని అటుపిమ్మట కొంతసేపటికాయన తమ శయ్యాగృహంలోనికి వెళ్ళిపోయారట!"

"వెళ్ళి?"

"అటుతరవాత మరి ఎవరితోను ప్రసంగించలేదట!"

"రాత్రి భోజనమైనా చేశారా?"

"మరి ఎవ్వరితోను ప్రసంగించడానికే ఇష్టపడనప్పుడిక వారిదగ్గర భోజన ప్రసంగం ఎవరెత్తగలరు?"

"ఇంతకీ వారా రాత్రి భోజనమే చెయ్యలేదన్నమాట?"

"లేదు!"

"దానికి కారణమేమో!"

"శిరోవేదనగా ఉన్నదని అన్నారట!"

"ఇంతకీ లీలావతీదేవి అంతగా విరగబడి నవ్వడానికి గల కారణమేమో!"

"అదే తిన్నగా తెలియడంలేదు!"

కాని ఆ కారణం తెలుసుకోవాలని శర్వవర్మ హృదయంలో విపరీతమైన తహతహ బయలుదేరింది. అయితే ఆమెవల్ల అంతకంటె విశేషాలేవీ తెలిసే అవకాశం లేదని తేలిపోయింది.

తరవాత ఆమెను పంపించివేసి ఇంకా ఇద్దరు ముగ్గురు అంతఃపుర పరిచారికలను పిలిపించి, ఆ విషయమే కొంచెం లోతుగా ప్రశ్నించాడు.

అలాగ కొంతసేపు మథనపడగా శర్వవర్మకు అంతఃపురంలో జరిగిన విషయాలన్నీ సంపూర్ణంగా అవగాహన అయ్యాయి.

వెంటనే ఆ విషయాల మూలంగా కొంతవరకు తన సంకల్పం నెరవేరే ఆశ లేకపోలేదని అనుకున్నాడు.

అంతలో అతని హృదయంలో హఠాత్తుగా ఏదో స్ఫురించింది. వెంటనే అతని ముఖంలో చిరునవ్వులు చిందులుదొక్కాయి!

—సశేషం.



ఈ ఆదర్శమైన క్రీమ్ వాడి అందముగ కనపడండి

ఇది మీ చర్మమును మృదువుగా, అందముగా ఉండేలా చేయును ...లోపములను కనపడనీయక నిష్కళంకముగ ఉంచును

చల్లని, మంచువలెనున్న పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ వాడి మీరు ఎల్లప్పుడూ మనోహరముగ ఉండండి.

పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ రోజూ ఉదయము పైపైన రాసుకోండి. కొన్ని సెకండ్లలోనే అది మాయమవుతుంది...కాని అది ఆశ్చర్యకరముగ చర్మమును నిష్కళంకముగా చేస్తుంది! మీ ముఖము ఎంతో సహజముగ మృదువుగా ఉండుట మీరు చూస్తారు.

ముఖముమీద పౌడరు అంటుకుని ఉంటుంది!

మీరు పౌడరు రాసుకునేటప్పుడు లేక మేకప్ చేసుకునే ముందు ప్రతి సారి జిడ్డులేని పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ పైపైన రాసుకోండి. అది మీ చర్మమును ఏకరీతిగా మృదువుగా చేస్తుంది. రోజంతా మనోహరముగ ఉండుటకు మంచువలెనున్న పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ వాడండి!




పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్

P 2900

# గీర్వాణ భాషాభ్యాసం

(గత సంచిక తరవాయి)

## 3

శర్వవర్మ అంతఃపుర పరిచారికల నింకా కొంతమందిని పిలిచి తరిచితరిచి ప్రశ్నించడంవల్ల విచిత్రమైనవిషయాలెన్నో బయట పడ్డాయి సేవంతికకు, మల్లికకు మైనుస్యా లేర్పడడం శర్వవర్మకు సులభంగానే అవగాహన అయింది అయితే చిన్న రాణి లీలావతీదేవి కంతటి గీర్వాణం బలిసి పోవడమే అంతనికంతగా అవగాహన కాలేదు దానికి చక్రవర్తి ప్రేమానురాగాలే ప్రధానకారణమై ఉండవచ్చుననీ, వాని మూలంగానే ఆమె అంతగా విర్రవీగుతున్నదనీ అతడు గ్రహించివేశాడు. అయితే ఇన్నాళ్లనించీ చక్రవర్తికిన్ని కళ్యాణమహోత్సవాలు జరిగినా పట్టమహిషి మలయవతీదేవి గౌరవాదరాలకెన్నడు ఎటువంటి లోపము కలగలేదు ఇప్పుడీ విధంగా ఆమె గౌరవానికి కొంతవరకు భంగం కలగడానికి గల కారణమేమో అతనికి బోధపడలేదు అటుపిమ్మట జలక్రీడోత్సవ సమయంలో చిన్నరాణి చేసిన అధిక్షేపానికి చక్రవర్తి అంత ఎక్కువగా ఖేదపడడానికి కారణమేమో కూడా అతనికి అవగాహన కాలేదు. క్రమక్రమంగా అదే అవగాహన కాగలదనీ వానిలో ఏదో దురవగాహమైన రహస్యం అంతర్గర్భితమై ఉండవచ్చునని శర్వవర్మ గ్రహించాడు. మొత్తంమీద పరిచారికలను కొందరిని తరిచి తరిచి ప్రశ్నించగా శర్వవర్మకు తెలిసిన జలక్రీడోత్సవ విశేషాలివి:

హాలసాతవాహన చక్రవర్తి రాణులందరితోను కలిసి వసంతోత్సవ వినోదాలలో మునిగి తేలుతూండగా క్రమక్రమంగా పొద్దు బాగా వాలిపోయింది వసంత సాయంకాల వేళ ఎండవేడిమి కొంచెం తగ్గినా ఆ ఉత్సవాలలో అలిసి సొలిసిన రాణులందరికీ హాల చక్రవర్తితో కలిసి జలక్రీడ లాడవలసిన సమయం సమాసన్నమైనదని అనిపించింది.

చక్రవర్తి అది గ్రహించి రాణులందరితోను కలిసి అంతఃపురోద్యానవన సరోవరంలో ప్రవేశించారు. పట్టపురాణీ మలయవతీదేవి కూడా వారందరితోను కలిసి సరోవరంలో ప్రవేశించిందిగాని లోలోపల ఆమె "చక్రవర్తికింకా చిన్నతనం పోలేదు! కాకపోతే ఇన్నేళ్లు ముదిరినా ఇంకా ఈ జలక్రీడలేమిటి!" అని గొణుగుకొన్నది అయినా లోలోపలలేని ఉత్సాహం తెచ్చిపెట్టుకొని వారితో కలిసి మెలిసి జలక్రీడలలో ప్రవేశించింది

ఆసమయంలో సాంధ్యకాంతులు ప్రసరించిన సరోవరం అంతా రాణుల చెక్కిళ్లకుంకుమ రక్తిమ వ్యాపించినట్లుగా తళతళలాడింది జలక్రీడా కోలాహలంలో సరోవరంలో పొంగిన తరంగాలతో బాటు తామరపూవులే కాక, రాణుల తలకట్టులుకూడా ఒయ్యారంగా నృత్యం చేశాయి రాణుల కర్ణాభరణాలలోను, తామరాకులపై చలించే నీటిబిందువులలోను సంధ్యా పద్మరాగ రత్నప్రభ బాగా విజృంభించింది మల్లిక, సేవంతిక సరోవర తీరంపై నిలబడి చక్రవర్తి సేవావసరాలకోసం

## ప్రాచీన గాథాలహరి

ఎదురు తెన్నులు చూస్తున్నారు

ఏ రాణితో కలిసి ఎక్కువగా వినోదించినా ఇతర రాణుల కటాక్షవీక్షణాలెర్రబడగలవేమో అనే భయంతో సాతవాహన చక్రవర్తి అందరియెడల సమానానురాగమే ప్రదర్శిస్తూ అత్యంతచాకచక్యంతో జలక్రీడలాడుతున్నాడు అందులోను పట్టమహిషి యెడల మరింత అనురాగం ప్రదర్శిస్తున్నాడు.

చిన్నరాణి లీలావతి అది కనిపెట్టింది కొంచెం పక్కగా నిలబడిన అనంగలేఖ కేసి చూసి కన్నుగీటి చక్కని చిరునవ్వు చిందించింది

"లోలోపల లేని అనురాగాలు పైపైకి నటించడంలో చక్రవర్తి చాలా చతురులు సుమా!"

అనంగలేఖ కా మాటతో చెక్కిళ్లెర్రబడ్డాయి లీలావతి పట్టమహిషిని ఎత్తిపొడవడానికే ఆ విసురు విసరింది కాని అనంగలేఖ అది తనమీదనే ప్రయోగించినదని అనుమానపడింది పిమ్మట ఒక పెద్దనిట్టూర్పు విడిచింది.

"ఆ! దీనిలో అంత విడూరం ఏమి ఉన్నదమ్మా! వారి ఇచ్చకాలన్నీ కేవలం మూన్నాళ్ల ముచ్చటలే!"

లీలావతికీ మాట బాకులా పొడుచుకుంది.

"చక్రవర్తి మనసెరిగి మసులుకోలేని వారికలాగే అనిపిస్తుంది కాని వారు మీరనుకున్నంతటి చపలచిత్తులు కారు!"

"కాకేమి! కొంచెం ఓపికపడితే అన్ని ముచ్చటలు వాటంతట అవే బైట పడిపోతాయి!" అని అతి హేలగా నీటిలో ఒక్క మునుగు మునిగింది అనంగలేఖ


"అయితే సరే! అదేదో చూస్తానుగా!" అని లీలావతి నాగకన్యకలా నెమ్మది నెమ్మదిగా ఈదుకుంటూ చక్రవర్తిని సమీపించింది అక్కడ పట్టమహిషితో బాటుమరి ఇద్దరు రాణులుకూడా ఉన్నారు. అయినా ఆమే వారి నందరినీ నిర్లక్ష్యంగా చూచింది దోసిళ్లనిండా నీళ్లు నించి చక్రవర్తి కూపిరితిరగకుండా ముఖంపైవిసిరి కొట్టడం మొదలు పెట్టింది అది చూచి పట్టమహిషి, మిగిలిన రాణులు దిగాలు పడిపోయారు! అయినా లీలావతి తన ఔద్ధత్యం విరమించలేదు చక్రవర్తికొక నిమిషంవరకు ఊపిరే ఆడలేదు! అటుపిమ్మట మళ్ళీ కళ్లు తెరిచిచూచేసరికి లీలావతి మరి ఆపరిసరాలలో ఎక్కడా కనిపించలేదు హఠాత్తుగా తనకు తెలియకుండా నీటిలో ఎక్కడో మునిగిఉండవచ్చునని ఊహించాడు చక్రవర్తి

అంతలో ఎదురుగా పదిబారల దూరంలో ఆమె ముఖం ప్రత్యక్షమైంది. మొట్టమొదట అది వేయిరేకుల తామరపూవేమో అనుకున్నాడు వెంటనే సరోవరతీరానికి సమీపంలో ప్రత్యక్షమైన ఆమె సమీపానికి చేరుకొని దోసిళ్లలో నించిన నీళ్లతో జలుకోరు ప్రారంభించాడు లీలావతికూడా కాయశక్తులా చక్రవర్తిపై నీళ్లు విరజిమ్మింది.

పి. గణపతి శాస్త్రి

సరసులో ప్రవేశించారు. పట్టపురాణీ మలయ

పక్కనే సరోవర తీరంపై నిలుచున్న



## తాండవనృత్యం

—ఫొటో: వి. దుర్గాప్రసాద్.

మల్లిక వారిద్దరు తిరిగి కొలనులో నీట ముత్యాలతిలంబాలతో వినోదిస్తున్నట్లుగా ఉన్నారనిఅనుకొని వారి పరస్పరానురాగానికి హృదయంలో ఎంతైనా మురిసిపోయింది!

అంతఃపురంలో జరిగిన విచిత్ర విశేషం యావత్తూ ఆ క్షణంలోనే జరిగిపోయింది లీలావతి చిట్టచివరి కొలను జల్లు పోరాటంలో పరాజితురాలై మరి ఊపిరి సలపక చక్రవర్తితో గీర్వాణవాణిలో "మోదకైస్తాడయ! మోదకైస్తాడయ!" అని మూడుమారులు మొరపెట్టుకొన్నది పిమ్మట చక్రవర్తి తీరంలో నిలుచున్న మల్లికతో వెంటనే మోదక భక్ష్యాలు తీసుకొనిరమ్మని ఆజ్ఞాపించాడు జల్లు పోరాటంలో ఊపిరి సలపక తికమకపడుతున్న లీలావతి కా ఆజ్ఞ వినిపించలేదు

ఆమె కొంచెం సేదదీరి కళ్లు తెరిచి నలువైపులా తిలకించేసరికి మల్లిక సరోవరతీరం మీద మోదక భక్ష్యాల పళ్లెరంతో ప్రత్యక్షమైంది

అది చూడగానే లీలావతికి కొవ్వకోపం అంతా ఒక్క క్షణంలో అతి గాఢమైన

అయిపోయింది "అయ్యో! చక్రవర్తికి మాత్రం సామాన్య సంస్కృతి జ్ఞానంకూడా లేకపోయెనే!" అని కొలని సోపానాలపై కూలబడి అదేపనిగా విరగబడినవ్వడం మొదలు పెట్టింది! ఆ సరాగంతో ఆమె అర్ధనగ్న శరీరసౌందర్యం వేయి మడుగులినుమడించింది!

కొంతదూరంలో నిలబడి అజలు పోరుపడూరం అంతా విస్తుపోయి తిలకిస్తున్న పట్టపురాణి మలయవతికి లీలావతి కేవలం తనవైపేచూచి తన్నే పరిహసిస్తున్నట్లనిపించింది!

అంతే! ఆమె మరి అక్కడ ఒక్క క్షణమైనా నిలబడలేకపోయింది పరిచారిక సేవంతిక వెంటరాగా వెంటనే తన ప్రాసాదంలోనికి తరలిపోయింది

చక్రవర్తికా క్షణంలో తాను చేసిన తప్పిదం అంతా బోధపడిపోయింది అయితే ప్రభువులకు తాముచేసిన తప్పిదాలు పరిచారకులపై నెట్టివెయ్యడం ఒక పరిపాటి కనక, మల్లిక తన మాట తిన్నగా వినిపించుకోలేదనీ, అవమాన

ద్రవ్యాలు—అనగా పరిమళద్రవ్యాలు—తీసుకొనిరావలసినదని ఆజ్ఞాపిస్తే పొరబడి మోదక భక్ష్యాలు తీసుకొనివచ్చినదనీ అన్నాడు

అయితే చక్రవర్తి స్వయంగా మోదక భక్ష్యాలు తీసుకురావలసిందని ఆజ్ఞాపించడం మల్లికేగాక ఆపరిసరాలలో నిలబడిన మరి ఇద్దరు రాణులకుకూడా విస్పష్టంగా వినబడింది చక్రవర్తి అవిఘంగా మాటమార్చి తమ తప్పిదంఅంతా తన పరిచారికపై నెట్టివేసిన సంగతి గమనించి లీలావతి మళ్లీ మరింతగా విరగబడి నవ్వింది! ఎంతగా నటించినా ఆ సమయంలో చక్రవర్తి ముఖంలో కళాకాంతులన్నీ ఒక్కసారిగా మటుమాయమైపోయాయి!

ఈ తిరక్షణంలో మళ్ళీ కోలుకున్నా చక్రవర్తి ముఖంలో ఆ పూర్వోత్సాహం మరింక రేకెత్తలేదు

అది చూచి మిగిలిన రాణులు చల్లచల్లగా జలక్రీడ విరమించేశారు అటుపిమ్మట చక్రవర్తి అక్కడనించి తరలిపోగానే వారు కూడా తమ తమ ప్రాసాదాలకు మరలి

# ★ గీర్వాణ భాషాభ్యాసం ★

పోయారు. వెనువెంటనే లీలావతికూడా మల్లికతో కలసి తన ప్రాసాదానికి వెళ్లిపోయింది.

చక్రవర్తి తన శయ్యాగారంలోనికి వెళ్ళి విశ్రమించి "సామాన్యమైన గీర్వాణభాషా పరిచయంకూడా లేకపోవడం వల్లనే గదా! ఈనాడింతగా కించపడవలసి వచ్చింది!" అని అదేపనిగా మథనపడ్డాడు.

చక్రవర్తి లీలావతిపై అదేపనిగా నీళ్లు చల్లినప్పుడామె ఊపిరి సలుపక "మోదకైస్తాడయ!" అని ప్రార్థించి, తన గీర్వాణ భాషా వైదుష్యం అంతా వెళ్లగక్కింది. 'మా-ఉదకైః-తాడయ' అంటే నాపై నీళ్లు చల్లవద్దు! అని అర్థం. కాని చక్రవర్తికి మోదకైః అనే పదంలో మా-ఉదకైః అనేరెండు మాటలకు సంధి జరిగినవిషయం బోధపడలేదు! మోదకైఃఅనేది ఒకేసంస్కృత పదమని భావించి వెంటనే మల్లికను పంపించి మోదకభక్ష్యాలు తెప్పించాడు!

లీలావతి విరగబడి నవ్వడం గమనించి క్షణకాలం ఖిన్నుడై తన తప్పిదం అంతా అవగాహన చేసుకున్నాడు. వెంటనే ఆ తప్పిదం కమ్మకొన్నాడు. కాని అంతగా ప్రయోజనం కలగలేదు!

ఈవిషయం అంతా అంతఃపురపరిచారికల ద్వారా సంగ్రహించిన శర్వవర్మకు చక్రవర్తి ఆనాటి రాత్రి మరి భోజనంకూడా చెయ్యలేదనీ ఎందుకో మథన పడుతున్నారనీ తెలియగానే "గ్రంథం అంతా మహా మాంచిపాకంలోపడిందే!" అని ధీమాగా తల పంకించి "సాధు! సాధు!" అనుకొన్నాడు!




## ౪

అనంతరం కొన్నాళ్లవరకు మహామాత్యుడు గుణాఢ్యునికికూడా చక్రవర్తి సందర్శనభాగ్యమే కరవైపోయింది హాలచక్రవర్తి జనకునికాలం నించీ గుణాఢ్యుడు సాతవాహన సామ్రాజ్య మహామాత్యపదవి అత్యంత చాకచక్యంతో నిర్వహిస్తున్నాడు. ఇంత కాలంనుంచీ తానై కోరినప్పుడు అతనికెన్నడు చక్రవర్తి దర్శనం లభించక పోవడమనేది జరిగి ఉండలేదు!

"అయితే ఇన్నాళ్లకిటువంటి ఉత్పాతాలు పుట్టుకొస్తున్నాయి మరి! "అని సంబాళించుకొన్నాడు మహామాత్యుడు.

కాని వెంటనే ఆ విషయం విస్మరించి ప్రాకృత గాథాపరిశీలనలలో మునిగిపోయాడు. ఆ గాథలు పరిశీలిస్తూంటే గుణాఢ్యునికి ప్రాకృత బాణిలో నూతనంగా దివ్యకవితా ప్రాదుర్భావం జరిగినట్టనిపించింది ఆ నూతన కవితా విర్భావం వాల్మీకి మహర్షికి జరిగిన 'మానిషాద' మహా కవితా విర్భావంతో సరిపోల్చదగినదని అతని అభిప్రాయం!

గుణాఢ్యుడు మహామాత్యుడుగానే గాక మహాకవిగాకూడా సాతవాహన సామ్రాజ్యంలో అంతటా ప్రసిద్ధి వహించాడు. అతని విశాల నేత్రాలెప్పుడూ,కవితా భావలోనే విహరిస్తూంటాయనీ, రాజ్యతంత్రం నిర్వహణంలో అతని కంతగా చాకచక్యం లేకపోవడాని కదే కారణమనీ శర్వవర్మ అప్పుడప్పుడనుకుంటూండడం కద్దు. అంతలోనే రాజకంచుకి మహామాత్యుని సన్నిధికి వచ్చి సవినయంగా చేతులు జోడించి నిలుచున్నాడు. గుణాఢ్యుడతనివైపు జిజ్ఞాసార్థకంగా చూచాడు

"చక్రవర్తి కింకా శిరోవేదన అలాగే ఉన్నదట!" అన్నాడు కంచుకి.

"మరి దర్శనంమాటో?"

"అదే తేలడంలేదు!"

"అభ్యంతర మందిరంలో ఆయన సన్నిధిని ఇంకెవరు లేరా?"

"లేకేమి! అమాత్యులు శర్వవర్మ వారి సన్నిధినే ఉన్నారే!"

"ఎప్పటినించి?"

"నేటి మధ్యాహ్నంనించి"

"ఓహో అలాగా!" అని మహామాత్యుడు కంచుకిని పంపించివేశాడు తనకు దర్శనమే లభించకపోవడము, శర్వవర్మ చక్రవర్తి సన్నిధినే ఉండడము గుణాఢ్యునికెంతో విడ్డూరంగా కనిపించాయి. ఏమైనాసరే! [illegible] తీరాలని నిశ్చయించి వెంటనే చక్రవర్తి భవనానికి బయలుదేరి వెళ్లాడు.

స్వయంగా గుణాఢ్య మహామంత్రి తన సందర్శనానికి విచ్చేసిన తరవాత చక్రవర్తి కింక దర్శనమీయక తప్పలేదు.

మహామాత్యుడు లోపలికి వెళ్లేసరికి చక్రవర్తి హంసతూలికా తల్పంపై శయనించి శర్వవర్మతో ఏదో మంత్రాంగం సాగిస్తున్నాడు శర్వవర్మ సమీపంలో విదూషకుడింకొక సుఖాసనంపై కూర్చుని చక్రవర్తి ప్రసంగం శ్రద్ధగా ఆలకిస్తున్నాడు.

గుణాఢ్యుడు లోపలికిరాగానే శర్వవర్మ కొంచెం లేవబోయినట్లు నటించి మళ్లీ అలాగే కూర్చుండిపోయాడు. గుణాఢ్యుడు విదూషకునికేసి నిశితంగా చూచాడు.

"చక్రవర్తి దృష్టిలో నాకు విదూషకుడు విశ్వంభర శర్మకున్నంత గౌరవంకూడా లేకపోయినదన్నమాట! అప్పుడే వ్యవహారం బాగా విషమసంధిలో పడ్డట్టున్నదే! ఇటీవలనే గదా! ఎంతో ఆప్యాయంగా పిలిచి గాథా రత్నపరీక్ష చెయ్యవలసిందని సెలవిచ్చారు! ఇంతలోనే ఏమిపుట్టి మునిగిందో మరి!" అని అనేకవిధాలుగా ఆలోచించాడు.

గుణాఢ్యుడు చక్రవర్తి దేహస్వాస్థ్యం విషయంలో కుశల ప్రశ్న చేశాడు. హాల సాతవాహనుడటువంటి అస్వాస్థ్యమేమీ లేదన్నట్టుగానే ముక్తసరిగా మూడు మాటలతో సమాధానం ఇచ్చాడు ఆ సమాధానం గుణాఢ్యునికి మరింత ఆశ్చర్యం కలిగించింది.

అటుపిమ్మట కొంత సేపటి వరకు ఎవరి నోట ఒక్కమాటైనా వెలువడలేదు మధ్యాహ్నం మూడు యామాలు గడిచిపోయిన సూచనగా వైతాళికలప్పుడే మంగళ పాఠాలారంభించారు. గుణాఢ్యుడు దూర దూరంగా వినవచ్చే వారి గానలహరిలో తన్మయుడై చేతివేళ్లతో తాళం వేస్తున్నాడు. అంతలోనే చక్రవర్తి గుణాఢ్యుని వైపు చూచాడు:

"అయితే, దేవభాషాభ్యాసం చాలా దుష్కరమని అంటారే! అది తథ్యమేనా!" అని ప్రశ్నించాడు.

గుణాఢ్యుని కసలీ ప్రశ్న ఉదయించడానికి గల కారణమేమో బోధపడలేదు! అదీగాక సాతవాహన చక్రవర్తులెక్కువగా ప్రాకృత భాషాభిమానులు అందులోను హాల చక్రవర్తి ప్రాకృత గాథాభిమాని. అటువంటి చక్రవర్తి కీవిధమైనజిజ్ఞాస కలగడానికి హేతువేమా! అని గుణాఢ్యుడనేక విధాలుగా ఆలోచించాడు. అయితే వెంటనే ఏదో సమాధానం చెప్పాలి కనక యథాలాభంగా అన్నాడు:

"దేవర వారన్నట్లు దేవభాషాభ్యాసం కొంచెం దుష్కరమే మరి!

# ★ గీర్వాణ భాషాభ్యాసం ★

చక్రవర్తి ఒక నిట్టూర్పు విడిచిపెట్టాడు. గుణాఢ్యుడు మళ్ళీ అందుకొన్నాడు:

"మహా ప్రభూ! నేను వారాణసిలో పన్నెండేళ్ళ పాటత్యంత్యక్లిష్టమైన గురుకుల వాసం చేసి దేవవాణి అధ్యయనం చేశాను. అయితే ఇన్నాళ్ళు ఇంతగా గాఢపరిశ్రమ చేయగా చేయగా నేను తెలుసుకొన్న దేమిటంటే-దేవవాణిలో నాకుండుకున్న పాండిత్యం కేవలం అత్యల్పమని మాత్రమే! అది సాక్షాత్తు దేవతా వాణి గదా! అందువల్ల ఆభాషా వైదుష్యం అంత దుస్సాధ్యం!"

వెంటనే చక్రవర్తి సాభిప్రాయ వీక్షు శర్వవర్మ వైపు తిరిగింది :

"పూర్వకాలంలో పాణినీయ వ్యాకరణంతో దేవభాషా పఠనం బాగా క్లిష్టమైన మాట నిజమే గాని నేటికాలపు ఇంద్రచంద్ర వ్యాకరణాలతో అది కొంచెం తేలికపడింది. అది ఇంకా సుగమం చెయ్యవలెననే దృష్టితో నేనొక నూతన వ్యాకరణం రచించాలని కూడా సంకల్పించాను" అన్నాడు శర్వవర్మ. "ఔరా ఎంతటి సాహసి! ఇతగాడు గుండెలుతీసిన బంటే!" అనుకొని గుణాఢ్యుడు చురుకుగా శర్వవర్మకేసి చూచాడు.

"అయితే గీర్వాణ భాషా పాండిత్యం ఎంతకాలంలో సాధించవచ్చు నంటారు?" అని నాటిగా ప్రశ్నించాడు చక్రవర్తి.

"నావంటి వ్యుత్పింనె బుద్ధి ఎన్నేళ్లు చదివినా అంతే! అది తమవంటి ప్రతిభావంతులు సాధించవలసిన ఘనవిషయం!" అన్నాడు విదూషకుడు.

గుణాఢ్యుని కిప్పటికీ ఈ ప్రశ్న ఎందుకు పుటిందో తెలియలేదు. అందుచేత ధైర్యంగా సమాధానం ఇచ్చాడు:

"కొంచెం వ్యుత్పన్నులయినవారా భాషా పాండిత్యం సులభంగా ఆరు సంవత్సరాల్లో గడించవచ్చును".

శర్వవర్మకు చక్రవర్తి హృదయంలో ఈ జిజ్ఞాస రేకెత్తడానికిగల కారణాలన్నీ బాగా తెలిశాయి కనక చక్రవర్తి దృష్టి తనపై పడడంతోనే తడుముకోకుండా అతికినట్లుగా అన్నాడు :

"మహామాత్యులమాటకు అడ్డుచెప్పడానికి కొంచెం కిందగానే ఉందిగాని, ఆ భాషా పాండిత్యం ఆరుమాసాల్లోనైనా సాధించవచ్చునని నా దృఢ నిశ్చయం!"

ఆ మాట వినగానే గుణాఢ్యుని ఆత్మ నిగ్రహం సడలింది. "అది బొత్తిగా గీర్వాణ సంప్రదాయం తెలియని వారన వలసినమాట! ఆరుమాసాల్లో ఆవాణిలో అక్షరజ్ఞానంకూడా కలగదు!" అన్నాడు గుణాఢ్యుడు దురుసుగా.

శర్వవర్మ ఆ ఎత్తి పొడుపుమాట కేమీ జంకలేదు. కాని కొంచెం చలించినట్లు నటించాడు: పట్టి అలసులు, మందులు అయినవారి మాట నేను చెప్పలేనుగాని, లేకపోతే ఆరు సంవత్సరాలకాలం కేవలం అనవసరం!"

చక్రవర్తి వ్యవహారం రసకందాయంలో పడిందని గ్రహించి గుణాఢ్య మంత్రికేసి తిరిగి అవహేళనగా నవ్వాడు:

"తాము మహాకవీశ్వరులు కనక ప్రతీ

(55-వ పేజీ చూడండి)


చల్లనైన, తెల్లని

## బ్రిల్‌క్రీమ్ BRYLCREEM

బ్రిల్‌క్రీమ్ వాడి మీ కేశములను ఎక్కువ నిగనిగలాడుచు నలుపుగా ఉంచుకొనండి

★ బ్రిల్‌క్రీమ్‌లోనున్న పరిశుభ్రమైన పేరుకున్న నూనెలు మీ కేశముల సహజ వర్ధనమును, తళతళ మెరుస్తు కనపడేలాగ చేయును.

★ శుభ్రమైన, తెల్లని బ్రిల్‌క్రీమును ప్రతిరోజు మీ శిరస్సునకు వాడండి. ఇది చుండ్రు రాకుండా మీ కేశములను శుభ్రముగ మరియు ఆరోగ్యకరముగా నుంచును.

★ బ్రిల్‌క్రీమ్ కొద్దిగా రాచుకుంటేనే చాలును! అందువలన పొదుపు చేకూరును. నేడే ఒక సీసాను కొని మీరే నిర్ధారణ పరచుకొండి.



ఇతర ఉన్నతి పొందిన వారివలె వినూ మన్‌కడ్ కూడ బ్రిల్‌క్రీమ్ వాడును




ఇహా ఉన్నతి పొందిన వారు వాడేది

బ్రిల్‌క్రీమ్

# గీర్వాణ భాషాభ్యాసం

(10-వ పేజి తరువాయి)

స్వల్ప విషయము గోరంతలు కొండంతలుగా అభివర్ణిస్తారేమోనని నా భయం!"

అని విదూషకుడు విశ్వంభరశర్మవైపు చూచాడు.

"కొండలు కొండలు ఢీకొంటున్నప్పుడు గోరంతవాణ్ణి నేనేమి విన్నవించగలను మహాప్రభూ!" అన్నాడు విదూషకుడు అతి వినయంగా దోసిలిఒగ్గి నిలబడి గుణాఢ్యుడు మళ్లీ అందుకొన్నాడు

"కేవల రాజ్యతంత్రజ్ఞులే పాండిత్య వ్యవహారాల్లో కలగజేసుకుంటే మరి నేనేమని విన్నవించేది!

ఆరుమాసాల్లో గీర్వాణ పాండిత్యం కలగడమనేది కలలోనిమాట! ప్రభువులదగ్గర ఇచ్చకాలు చెప్పడం నాకు సుతరాముకిట్టదు! కావైన తమ చిత్తం!"

"పరీక్ష పెట్టించండి! నే నారుమాసాల్లో నా ప్రతిజ్ఞ నెరవేర్చి చూపిస్తాను" అని ఎదిరించాడు శర్వవర్మ

"ఒకవేళ నెరవేర్చుకోలేక పోతే?" అని అంతకన్నా తీవ్రంగా ఎదిరించాడు గుణాఢ్యుడు.

"మీ పాదుకల నా శిరస్సుపై ధరించి నిండు పేరోలగంలో మీ కూడిగంచేస్తాను! మరి అయితే నా ప్రతిజ్ఞ నెరవేరిన పక్షంలో మరి తామో!"

అని రెట్టించి కవ్వించాడు శర్వవర్మ.

"నా మాటే నా మీర నేది?"

"అవును! మీ మాటే!"

"నేనా? నా మాట తప్పినపక్షంలో సంస్కృత ప్రాకృతాది ఆర్యభాష లన్నిటిలోను చేసే నా కవితావ్యాసంగం యావత్తు విసర్జించి కేవలం అనార్యమైన పైశాచీ భాషలోనే నా వ్యాసంగం సాగిస్తాను! సరేనా!" అని తిరిగి గర్జించాడు గుణాఢ్యుడు! అనంతరం కొంతసేపటి వరకు ఆ అతడా భావోన్మాదంలో పడి అలాగే రోజుతూ కూర్చున్నాడు

అంతలో విశ్వంభరశర్మ అందుకొన్నాడు.

"సార్వభౌమా! ఈ వ్యవహారం అంతా నాకేదో నేలవిడిచిన సాములా తోస్తూంది ఇంతకీ ఈ గీర్వాణభాషాభ్యాసం చెయ్యవలెనని కుతూహలం కలిగింది తమకేనా?"

"అవును చక్రవర్తిమాటే! వారివంటి అనన్య సామాన్య ప్రతిభావంతులకీభాష ఆరుమాసాల్లో సాధించడం ఒక లెక్కా!" అన్నాడు శర్వవర్మ

"నా వంటి మందబుద్ధికి పన్నెండేళ్లు సాధించినా ఆ భాష పట్టుబడక పోవచ్చును! ప్రభువరేణ్యులకారుమాసాలెందుకు? ఆరు రోజులు చాలవా? జగతీచక్రం చిటికెన వ్రేలితో తిప్పగలిగిన ఏలినవారికీ స్వల్ప విషయం ఒక లెక్కా!"

అని పకపకా నవ్వాడు.

దీనితో గుణాఢ్య మంత్రికి గొంతులో పచ్చి వెలక్కాయ చిక్కు పడ్డట్లయింది.

విదూషకుడు విసిరినమాట అంతరార్థం అతనికప్పుడే అవగాహనం కావడం మొదలు పెట్టింది తానీవిషయంలో కొంత తొందర పడ్డానేమోనని అనుకొన్నాడు ఇంతవరకు అతనికి చక్రవర్తికీ నూతిన భాషాభ్యాస కుతూహలం కలగడానికిగల కారణమే తెలియలేదు. అయితే దీనిలో ఏదో మహత్తరమైన అంతరార్థం ఉండి తీరాలని అనుకున్నాడు ఇక తొందరపడకూడదని నిశ్చయించుకొన్నాడు

అంతలో విదూషకుడు తిరిగి చక్రవర్తి కంజలి ఘటించి—'నాదొక్క మనవి' అన్నాడు.

చక్రవర్తి అతనివైపు చూచి బొమముడి విరిచాడు:

"తాము ఆరుమాసాలపాటు అధ్యయనం చేసిన అనంతరం తమకు గీర్వాణవాణీ పాండిత్యం కలిగిందో లేదో నిర్ణయించే ప్రాడ్వివాక గౌరవం నాకిప్పించాలి!"

విశ్వంభరశర్మకు, సంస్కృత పాండిత్యానికీ సగమెరుక! అందుచేత అందరు అతని మాట విని అలవోకగా నవ్వారు. కాని గుణాఢ్యుడు పెదవి కదపలేదు అంతలోనే శర్వవర్మ తిరిగి అందుకొని "దానికేమి! గుణాఢ్యామాత్యులు నిర్ణయించిన విద్వాంసు లెవరినైనా పరీక్షాధికారులుగా నిశ్చయించి ఈ విషయంలో జయాపజయాలు నిర్ణయించుకోవచ్చును." అన్నాడు.

"దానికి నే నంగీకరించేది లేదు!" అన్నాడు విదూషకుడు.

"ఎందుచేత?" శర్వవర్మ ప్రశ్నించాడు.

"ఎందుచేత నేమిటి? గుణాఢ్యామాత్యులు నియమించిన విద్వాంసుడు చక్రవర్తి ఎంత శ్రమపడి పఠించినా, ఏమీ పాండిత్యం కలగలేదని నిర్ణయించడం తథ్యం! చక్రవర్తి చిరకాలంనించీ నన్ను కేవలం విద్యాగంధంలేని అజ్ఞుడని అంటున్నారు! పరీక్షాధికారినైన తరవాత నేనే వారికా అజ్ఞతానుభోగౌరవం కలిగింతామని సంకల్పించాను!"

అని చక్రవర్తి కేసి చూచి విరగబడి నవ్వాడు. అటుపిమ్మట మరి అక్కడఉన్నవా రెవరు నవ్వకుండా ఉండలేకపోయారు!

—సశేషం.


## హకల్ బెరీఫిన్

**వెల రూ. 2-0-0**

పోస్టుఖర్చులు అదనము.

## ఆంధ్రగ్రంథమాల,

మద్రాసు–1.

స్థాపితము: 1920 సం॥రం.
సమస్త చర్మవ్యాధులకు,
తెలుపు మచ్చలు వగైరా
లకు చికిత్సా నిపుణులు.
కేటలాగు, సలహా ఉచితము.
**రెడ్డి & కో,** (రిజిష్టర్డు)
గోపాలపురం తూర్పుగోదావరి జిల్లా
(వయా) తణుకు.

## కుటుంబ నియంత్రణం

గర్భ నిరోధకానికి స్త్రీలు సేవింపదగిన ఔషధము

"స్పెక్ టేబ్లెట్స్" (రిజిష్టర్డ్) గర్భము రాకుండేందుకు తేలికగా నోటిలో వేసి




కొని మింగే మందని తెలుపుటకు మేము చాల సంతసించుచున్నాము 12 రోజులు మందు పుచ్చుకొంటే గర్భధారణ కాకుండచేయును. ఇండియాలోను, విదేశాలలోను ఈ మందు వాడినవారు అయాచితంగా అనేక యోగ్యతా పత్రములను పంపియున్నారు 24 మాత్రల గల పూర్తి కోర్సుకు ప్యాకెట్టు రు 12/-లు వి పి పి. అదనము.

ప్రతిచోటా దొరకును. లేదా దిగువ అడ్రెసుకు వ్రాయండి

**SEENU & CO.,** 28-K, Thandavaraya Gramani St, Madras-21.

తంతి "ORCAS" (స్థాపితం, 1946) ఫోన్. 55357

బ్రాంచి సింగపూరు 8 ఏజెంట్లు. సిలోన్ & థాయిలాండ్.

వ్యాపార వివరములకు వ్రాయండి

Advt Permitted under G. O. Ms No. 1121, Health

# గీర్వాణ భాషాభ్యాసం

ॐ

గత సంచిక తరువాయి

ఎక్కడైనా ఏదైనా ఒక చిన్న విశేషం జరిగినదంటే అది పలువురి నోళ్ళలో పడి పలు విధాలుగా చిలవలు పలవలు వేస్తుంది. చిట్ట చివరి కా చిన్న విశేషానికీ, తరవాత బయలుదేరిన చిలవలకు పలవలకు ఎక్కడా కార్య కారణభావం కనిపించదు.

జలక్రీడోత్సవంలో జరిగిన చిన్న విశేషానికి కూడా సరీగా అదే గతి పట్టింది. ఆ మరునాడంతఃపురంలో ఎవరినోట విన్నా దానిని గురించిన గుసగుసలే!

అందులోను అయిదవరాణి అనంగలేఖకా విషయంలో ఎక్కడలేని తహతహ బయలు దేరింది! ఇన్నాళ్ళనించీ పట్టమహిషి మలయవతికీ ఆమెకు అంతటి సయోధ్యవిమీ లేదు గాని లీలావతి రాకతో వారిద్దరిమధ్య కొంత అప్యాయత పెరిగింది.

ఎన్నడు లేనిది అనంగలేఖ ఆనాటిఉదయమే పట్టమహిషి మలయవతీదేవి భవంతికి విచ్చేసింది. ఇద్దరుకొంతసేపిష్టాగోష్ఠిలో పడ్డారు. చివరికా ఇష్టాగోష్ఠి జలక్రీడా పరిహాసం వైపుతిరగడాని కాట్టేకాలం పట్ట లేదు. ఆరవ రాణి లీలావతిహావభావ చేష్టలు, అభావ చేష్టలు, పట్టమహిషికన్నా అయిదవ రాణి అనంగలేఖనే ఎక్కువగా కలవర పరిచాయి. ఇన్నాళ్లనించీ కొద్దిగానో గొప్పగానో చక్రవర్తి దగ్గర చిన్నరాణిగా మన్నన లందుకుంటున్న అనంగలేఖకు కొత్తరాణి రాకతో ఆ 'చిన్న'తనం కాస్తా పెద్దతనంగా మారిపోయింది! కనకనే అది పట్టమహిషిపై ఆమె కంత అప్యాయత బయలుదేరడానికొక కారణంగా మారింది.

అనంగలేఖ వచ్చేసరికి పట్టమహిషి సాతవాహన సార్వభౌమ వంశాని కంతటికీ ఏకైక వంశాంకురమైన తన చిన్నికుమారుని కేదో నలతగా ఉన్నదని దిగులుపడుతున్నది.

ఆ పసికందు పుట్టినప్పటినించీ, నేటి వరకు—అంటే అయిదేళ్లు నిండినా—అలాగే ఉన్నాడు. పట్టపురాణి కుమార భృత్యాకుశలులైన భిషగ్వరులచేత చికిత్స లేవో చేయిస్తూనే ఉన్నదిగాని ఆ నిదానాలవల్ల ప్రయోజనమేమీ కలగడం లేదు. అది అలాగుండగా లీలావతీదేవి బెడద ఒకటి పులిమీద పుట్రలా వచ్చి పడింది. యువసార్వభౌముని శరీర స్వాస్థ్యాన్ని గురించి కుశలప్రశ్న లడిగిన తరవాత అనంగలేఖ మలయవతికి కొంచెం దగ్గరగా జరిగి రహస్యస్వైఖరిలో ప్రసంగం ప్రారంభించింది:

"విన్నారా? ఈ విచిత్రం! చక్రవర్తి గీర్వాణాధ్యయనం చేస్తారట!"

"ఓహో! అలాగా! నిజంగానే!"

"ఇంకా నెమ్మదిగా అంటున్నారేమిటి? శర్మవర్మామాత్యులు వారిచేత గీర్వాణాధ్యయనం చేయించడంకోసం ప్రత్యేకంగా ఒక నూతన వ్యాకరణం కూడా రచిస్తున్నారట!" అని కొంచెం వెటకారంగా నవ్వింది అనంగలేఖ.

"అంటే వారి వ్యాకరణ రచన పూర్తికాగానే వీరు గీర్వాణాధ్యయనాని కుపక్రమిస్తారన్నమాట!"

## ప్రాచీన గాథాలహరి

"అవును! అమాత్యుల వ్యాకరణ రచన ఆషాఢ మాసాంతానికి పూర్తికాగలదట! శ్రావణిలో వీరు తమ అధ్యయనం ప్రారంభిస్తారట."

"ఇంకా ఎంతెంతటి వికారాలు, విద్దూరాలు పుట్టుకొస్తాయో మరి!" అని పట్టమహిషి ఒక దీర్ఘనిశ్వాసం విడిచిపెట్టింది.

"పసివాడిమీద పంచప్రాణాలు నిలుపుగుని నేనిలాగ కాలం వెళ్ళబుచ్చుకుందామనుకున్నాను గాని, ఇంతకీ నా నుదుట ఏమి వ్రాసిఉన్నదో ఎవరు చెప్పగలరమ్మా!"

గద్గదికవల్ల మలయవతి మరి మాటాడలేక పోయింది.

అంతలో ఆమెకు - పూర్వం నవోఢగా తానా అంతఃపురంలో ప్రవేశించిన నాటి ఆప్యాయతలన్నీ జ్ఞాపకం వచ్చాయి. అప్పుడు చక్రవర్తి ఒక్క నిమిషమైనా విడిచిపెట్టకుండా నిత్యము తోడునీడలా నా వెన్నంటి తిరిగేవారు! అలాంటి అనురాగం నేటి కిలాగైపోయింది! ఏదో ఆ పసికందు కలిగాడు కనక కొంచెం చుట్టపుచూపుగానైనా ఇక్కడికి విజయం చేస్తున్నారు గాని లేకపోతే ఈపాటికి నాగతి ఏమైపోయేదో! అని ఆ నాటి ఆనందోత్సాహాలన్నీ జ్ఞాపకం చేసుకొని, మలయవతి మళ్ళీ ఒకమారు కుమారుని అస్వాస్థ్యం తలుచుకొని అదేపనిగా కంటనీరు పెట్టుకొన్నది. తిరిగి ఒక నిమిషంలో మనస్సు కుదుటబరుచుకొని అనంగలేఖవైపు చూచింది:

"వారెప్పుడైనా మీభవంతికి విజయం చేస్తున్నారా?"

"లేదు! మీ భవంతి కెప్పుడైనా చుట్టంచూపుగానైనా రాకపోకలు సాగిస్తున్నారు. కాని నేనుదానికి కూడా నోచుకోలేదు!"

"అదేమిటి చెప్మా!"

"ఆ లీలావతీదేవి అమ్మగారి అభ్యనుజ్ఞ లభించాలిగదా!"

"అప్పుడే అంతవరకు ముదిరిందా వ్యవహారం?"

"ఇంకొక విచిత్రం కూడా ఉంది! అది వింటే మీరు మరీ ఆశ్చర్యపోతారు!"

మలయవతి అనంగలేఖ వైపు ఆశ్చర్యంగా చూచింది:

"చక్రవర్తి లీలావతీదేవిగారి దగ్గరకూడా సంస్కృత భాషాధ్యయనం చేస్తున్నారట!" అన్నది అనంగలేఖ అతి రహస్యంగా. "ఔరా! అందరి రాణులలోను అంత అవహేళనచేసి న్యూనతపరిచినా చివరికి వారి కి ఆమెగారిమీదే అనురాగం ఇనుమడించిన దన్నమాట!"

"అవునంతే మరి! కాళ్ళా వేళ్ళా పడి బతిమాలుకునే వారిని ఈసడించి కొడతారు! ఈసడించి కొట్టే వారిని కాళ్ళా వేళ్ళాపడి బతిమాలుకుంటారు. మగవారి తీరే అంత!"

"త్వరలోనే శర్మవర్మామాత్యుల దగ్గర గీర్వాణం ప్రారంభించ బోతున్నారు గదా! అంతలోనే అంతటి తొందరా?"

"అంతవరకు వారు మనసు నిలవరించుకోగలిగితేనా?"

ఎ. గణపతి శాస్త్రి



జడి అలజడిలో పర్వతారోహణం.

—ఫొటో: సోమంచి బాలకృష్ణ.

"అక్షరాలా చెప్పారు! అమాంతంగా సంస్కృతం మీద వారికెంతటి భక్తి కుదిరింది!"

"మీరింకా పొరబడుతూనే ఉన్నారమ్మా! అది సంస్కృతం మీద భక్తి కానేకాదు!"

పట్టపు రాణి మరింతగా ఆశ్చర్యపోయింది.

"అయితే మరి దేని మీద?"

"చిన్న రాణి లీలావతీదేవి గారి మీద!"

"ఇదంతా వట్టి నటనేనన్న మాట!"

"వారి నటన చాతుర్యం ఇంకా వర్ణించి చెప్పమన్నారా?"

"ఇంకా చిత్ర విచిత్రాలెన్నో ఉన్నాయన్న మాట!"

అనంగ లేఖ కనురెప్పలు వాలిపోయాయి. నేలకేసి చూస్తూ నెమ్మదిగా మొదలు పెట్టింది.

"చక్రవర్తి లీలావతీదేవిగారి సన్నిధిని ఓన్నమశ్శివాయ అని గీర్వాణంలో అక్షరాభ్యాసం చేశారట!"

"అవును! ఆమాట మీరిప్పుడే అన్నారు గదా!"

"అలాగ కొన్ని రోజులైన తరవాత వారి వో చిన్న చిన్న పొరబాటులు చేశారట!"

"ఏ విషయంలో?"

"సంస్కృతాభ్యాసంలో!"

"సరే! ఇన్నేళ్లు ముదిరిన తరవాత ఇప్పుడు గీర్వాణాభ్యాస మేమిటి లేక పోతేను!"

"అచ్చే! అసలంతా చక్రవర్తి నటన చాతుర్యమేనమ్మా! వారెంతటి వారని! అలా పొరబాటులు చేసినప్పుడల్లా లీలావతీ దేవి వారి అరిచేయిమీద సువర్ణవేత్రంతో చురుకు చురుకుమని దండించినదట!"

ఆ ప్రహారాలు మలయవతి హృదయంలో శూలాలై వేధించాయి:

"ఔరా! వారికేళ్లు ముదిరినకొద్దీ నానాటికీ మరీ చిన్నతనం వస్తూన్నట్లుందే! తరవాత ఏమిజరిగిందో!"

"అలాగ దండించిన తరవాత ఆ లీలావతీ దేవి "అయ్యో! నేనెంతటి అపచారం చేశాను! తామర రేకువంటి మీ అరిచేయి ఎంత ఎర్రగా కందిపోయిందో!" అని అదేపనిగా దానిపై ముద్దుల వర్షం కురిపించినదట!"

"ఔరా! వారి గీర్వాణాభ్యాస శ్రద్ధ అంతా చివరికిలాగ పరిణమించినదన్న మాట!"

"ఇంతా చేస్తే అవగింజలో అరపాలు కాలేదు వారి నాట్యచాతుర్యం!"

అని అనంగలేఖ తిరిగి ఇంకొక విశేషం సంగతి విన్నవించబోయింది కాని పట్టమహిషి ఆమె మాటకడ్డు తగిలింది:

"చాలు చాలులే! దీనితోనే నా కడుపు నిండిపోయింది! ఇంకా విస్తరించి వర్ణించాలా వారి హావభావ చేష్టలన్నిని!"

అని మలయవతి తన ముఖం మరి ఒక పక్కకు తిప్పివేసుకొన్నది. ఎంతగా నిగ్రహించుకొన్నా ఆమె చెంపలనుండి బాష్పధారలు విరళధారగా ప్రవహించడం మానలేదు. తనలోని అక్కసంతా వెళ్లబోసుకోవడానికే అనంగలేఖ ఆవృత్తాంతం అంతా ఆమె దగ్గర పూసగుచ్చినట్టుగా ఏకరువు పెట్టింది. పట్టపురా

# ★ గీర్వాణ భాషాభ్యాసం ★

ణిలో కూడా కొంత అక్కసు రెచ్చి పోయిన తరవాత అనంగ లేఖ హృదయం కొంచెం ఉపశాంతి పొందింది.

హృదయంలో రేకెత్తిన ఆ అక్కసుతో మలయవతి కొక్కమారుగా చిన్నికుమారుని దుర్గతి విషయం జ్ఞాపకం వచ్చింది.

వెంటనే ఆమె అనంగ లేఖతో కలిసి బంగారు తూగుటుయ్యాలలో నిద్రిస్తున్న కుమారుని సందర్శించవలెనని బయలుదేరింది.

అలసి సొలసి అమాయిక ముఖంతో నిద్రిస్తున్న కుమారుని ముఖం చూడగానే చక్రవర్తి తన యెడల ప్రదర్శిస్తున్న నిరాదరణ అంతా ఆమె కొక్కమారుగా స్ఫురణకు వచ్చింది:

"నా బంగారు తండ్రీ! పెరిగి పెద్దవాడవై మళ్లీ నా కేవో పెద్ద పెద్ద గౌరవాలు, మన్ననలు కలిగిస్తావని పగటి కలలు కంటున్నాను! అయితే ఏమి ప్రయోజనం! వారికి తప్పినట్టే గృహదేవతలకు కూడా నాపై దయ తప్పినట్టున్నది."

అని పైట చెరుగుతో నిరంతర ధారగా ప్రవహించే కన్నీటిధార తుడుచుకొన్నది.

౭

చక్రవర్తి సందర్శనం చేసుకుని తిరిగి తన భవంతి కెలాగ చేరుకొన్నాడో గుణాఢ్యామాత్యునికే తెలియదు! తన ప్రాసాదం చేరుకు నేవరకు అతిడట్టుడికి పోయినట్టుడికి పోయాడు.

భవంతిలో ప్రవేశించిన పిమ్మట, పరిచారకు లెవరికి అతనిని పలకరించ డానికి కూడా సాహసం కలగలేదు.

గుణాఢ్యుని కా వేళ జరిగినదంతా స్వప్నమా? యధార్థమా? అనే సంశయం పట్టుకుని వేధించింది.

ఎంత ప్రయత్నించినా అతనికి చక్రవర్తి దర్శనమే దొరకలేదు. అయినా సాహసించి చక్రవర్తి దర్శనానికి వెళ్లి పోయాడు. అక్కడ జరిగినదంతా అతనికొక విచిత్రమైన భీభత్సనమువాకారంలా భాసించింది!

ఆరుమాసాల్లో గీర్వాణపాండిత్యం సాధించవచ్చునట! అలాగ తమ ప్రతిజ్ఞను నిలుపుకో లేనిపక్షంలో నిండు పేరోలగంలో నా పాదుకలు శిరసుపై ధరించి శర్వవర్మామాత్యులు స్వయంగా నాకూడిగం చేస్తారట! ఆరు మాసాలలో సంస్కృత పాండిత్యం సాధించడాని కనువుగా తామొక వ్యాకరణం కూడా వెలగబెట్టవలెనని సంకల్పించారట! ఆహా! పాణినాద్యాది మహర్షులు చిరకాలం ఘోర తపస్సుచేసి సాక్షాత్కరింప జేసుకొన్న శబ్దబ్రహ్మ స్వరూపం వీరికొక లిప్త కాలంలోనే ప్రత్యక్షం కాబోతున్నదన్న మాట! ఎవరు చెప్పగలరు? కలిలో ఎలాంటి అత్యద్భుతాలైనా బయలుదేర వచ్చును! అందులో ఆశ్చర్యం ఏమిఉన్నది! అని ఆ వృత్తాంతం తలుచుకుని గుణాఢ్యుడనేక విధాలుగా గుంజాటన పడాడు.

హాలచక్రవర్తి ఏదైనా ఒకవిషయం జిజ్ఞాసార్థకంగా ప్రశ్నించినప్పుడా ప్రశ్నమీద మంత్రులలో కొంత మీమాంస బయలుదేరడం సామాన్యంగా జరిగేవిషయమే! ఒక్కొక్కప్పుడు వాదోపవాద ధూళి ఝంఝామారుతంలా చెలరేగడంకూడా కద్దు. అయితే ప్రతిజ్ఞపట్టడం వంటిదెన్నడు జరగలేదు! ఒకవేళ మంత్రులెవరయినా మాటపట్టింపుకోసం శపథం పట్టి మాట్లాడినా చక్రవర్తి ఆశపథాలాట్టే పట్టించుకొనేవాడు కాడు. కాని సంస్కృతాభ్యాసం మీద వాదోపవాదాలు, శపథాలు చెలరేగినప్పుడు చక్రవర్తి అవన్నీ యథార్థాలున్నట్టుగానే వ్యవహరించాడు!

దానితో గుణాఢ్యుని ఆత్మ నిగ్రహం యావత్తు ఒక్కమారుగా పటాపంచలై పోయింది. హాలశాతవాహన చక్రవర్తి జనకుని కాలంనించీ తానన్న మాటకు తిరుగు లేకుండా 'ఓహో' అనిపించుకొన్న గుణాఢ్యామాత్యుని కానాటితో అటకట్టినట్టయింది.

గుణాఢ్యుని జనకుడు, తాతముత్తాతలు, అవిరళ జపహోమతత్పరులు. సోమపీథులు. నిత్యషట్కర్మ నిరతులు. వారిలో ఎవరు ఎప్పుడు రాజసేవల్లో తలవంచినవారు కారు. వారి వంశంలో కవితా వ్యాసంగము, రాజసేవ గుణాఢ్యునితోనే అవతరించాయి.

మొట్టమొదట గుణాఢ్యుని జనకుని కివి రెండు రుచించలేదు. క్రమక్రమంగా కవితా వ్యాసంగంమీద ఆయనకు కలిగిన వైముఖ్యం కొంతవరకు సడలిపోయింది.

కాని రాజసేవ కాయన ఎంత మాత్రము అంగీకరించలేరు. "నాయనా! సేవావృత్తిశ్వవృత్తి! ద్విజన్ములయిన వారు శ్వవృత్తి చేపట్టరాదని మానవీయ ధర్మశాస్త్రం ఉద్బోధిస్తున్నది. అదిన్నీ గాక "విశ్వాసో నైవ కర్తవ్యః స్త్రీషు రాజకులేషుచ" అని పెద్దలంటారు. స్త్రీలయందున్ను, రాజులయందున్ను విశ్వాసం కూడదని చెప్పేమాటలో ఎంతైనా అంతరార్థం ఉన్నది. కనక రాజసేవ సమీపానికైనా నీవు పోరాదు సుమా!"

అని ఎన్నో విధాలు గుణాఢ్యుని కుపదేశించాడు. కాని యౌవనోన్మాదంలో గుణాఢ్యుడా సదుపదేశం చెవికెక్కనీయ లేదు.




ఎస్ట్రెలా బ్యాటరీలు లిమిటెడ్.,
బ్యాటరీలు
బొంబాయి–కలకత్తా–ఢిల్లీ–కాన్‌పూర్–మద్రాస్–నాగపూర్

ఇప్పుడు గుణాఢ్యామాత్యుని కేసభిమో పశి ప్రవేశించింది.

అతడు కొంతకాలంనించీ రాజసేవ విరమించి వింధ్యాటవిలో వింధ్యవాసినీ దేవి సన్నిధికిని మహాకావ్య వ్యాసంగంతోను, గాఢ తపశ్చర్యతోను కాలక్షేపం చేస్తూ అలాగే తనువు చాలించవలెనని అనుకున్నాడు. కాని నానాటికీ పెరిగిపోతున్న కుటుంబ భారం వల, కుమారులెవరు చేతికందిరాకపోవడంవల ఆ సంకల్పం కొనసాగలేదు. అంతలో నే శర్వవర్మ ఔద్ధత్యం క్రమక్రమంగా పెచ్చు పెరిగిపోవడం ప్రారంభమైనది. చక్రవర్తికి గుణాఢ్యుని మీద ఆదరానురాగాలు క్రమక్రమంగా సన్నగిల్లిపోయాయి అటుపిమ్మట సంస్కృతభాషాభ్యాస విషయంలో వాదోపవాదాలు, శపథాలు చెలరేగాయి.

ఆ విధంగా తనపై హఠాత్తుగా ఆదరణ తగిపోవడానికి కారణమేమీ ప్రధానామాత్యునికి గోచరించలేదు! బహుశః వృద్ధాప్యంవల్ల చక్రవర్తికి తనపై అనాదరణ కలిగిందేమో ననిఅనుకున్నాడు. ఏదైనా ప్రభువరేణ్యుల ఆదిరానాదరాలు కేవలం వారి స్వప్రయోజనాలపై ఆధారపడిఉండడం సహజమేకదా! దానికింత డొంక తిరుగుడెందుకో!

గుణాఢ్యునికేదైనా దురవగాహమైన జటిలసమస్య ఉదయించినప్పుడు శిష్యులు గుణదేవ నందివర్మలతో కొంతవరకాయా విషయాలు చర్చిస్తూంటాడు. గుణదేవుని కంటె నందివర్మ కొంచెం ఎక్కువ లోకజ్ఞుడు. వయస్సులోకూడా గుణదేవునికంటె బాగా పెద్ద. అనా డెంతసేపటికీ ఆలోచన తెటూ తెగక నందివర్మతో తన హృదయభారం అంతా వెళ్లబోసుకొన్నాడు నందివర్మ తటపటాయిస్తూ నీళ్లు నమిలాడు:

"శర్మవర్మామాత్యుల కెక్కడా పట్టపగ్గా లున్నట్లు కనబడదు! కనక కొంత కాలంపాటు ప్రవాహానికి తలవంచే నీటి ప్రబ్బలి ధోరణి అవలంబించక తప్పదు!" అని గుణాఢ్యుని విశాల నేత్రాంతాలపై కొనలు దేరుతున్న నీల నీల వార్ధక్య రేఖల వైపవలోకిస్తూ కూర్చున్నాడు.

గుణాఢ్యుడు వ్యెత్తుగా నవ్వాడు:

"నీరాజ్య తంత్రజ్ఞతను నేనేమీ అనలేను గాని తలవంచితే మాత్రం ప్రవాహపు టురవడి తగ్గగలదనే నమ్మకమేమైనా ఉన్నదా?"

"తాము తలవంచినప్పుడు గదా! అవిషయం తేలేది? కొంచెం ఓపికపట్టి తలవంచడానికి సంసిద్ధులై ఉండాలి మరి!" అన్నాడు నందివర్మ

"నంది! నీకీ విషయం కూలంకషంగా అవగాహనకాలేదు, ఏమీ చేసినా ఈ ప్రవాహవేగం మరి తగ్గుముఖం పట్టబోదు!"

"అలాంటప్పుడు మరింత జాగరూకత వహించాలి గదా!" అన్నాడు నందివర్మ కొంచెం తటపటాయిస్తూ. అసమాధానంతో గుణాఢ్యుని ముఖం తామ్ర కలశంలా ఎఱ్ఱబడిపోయింది. కోపప్రేకంతో అతని అధరం అల్లల్లాడింది:

"జాకరూకత! జాగరూకత! ఈ జాగరూకత కోసమే అనూచానమైన నా ఆర్షేయ పౌరుషేయాలన్నీ గోదావరిలో కలిపి అహోరాత్రాలుగా ఐశ్వర్య దుర్మదాంధులు, అజ్ఞులు అయిన దక్షిణాపథ చక్రవర్తుల దురహంకారానికి దాసోహదామని తల ఒగ్గాను!" అన్నాడు ఒణికిపోతూ.

"తమరంతగా తొందరపడితే నేనేమని విన్నవించగలను! చక్రవర్తి మీరన్నంతటి అజ్ఞులూ కాదు. దుర్మదాంధులూ కాదు! కాకపోతే గీర్వాణ పాండిత్యవ్యవహారం వారి కంతలోతుగా తెలియకపోవచ్చును! అంత మాత్రంచేత వారి నిలా తూలలాడడం న్యాయంకాదు!"

"వారికన్నీ తెలుసును! ఆ రహస్యం నీకు తెలియదు!"

"కావచ్చును! కాని తాము కొంచెం తొందరపడుతున్నారేమోనని అనిపిస్తూంది! ...నాదొక్క మనవి!"

"గుణాఢ్యుడా మాటపై కొంచెం తమాయించి జిజ్ఞాసార్థకంగా నందివర్మ వైపు మాచాడు:

"ఇంతకీ వారు పెట్టిన ఆరుమాసాల అవధి గడిచిపోలేదు! ఆరుమాసాల అనంతరం చక్రవర్తే స్వయంగా శర్వవర్మామాత్యుని తప్పిదం గుర్తించకూడదా?"

"గుర్తింప కూడదని ముందుగానే నిశ్చయించుకొన్నప్పుడా గుర్తింపు మరి జరుగనేరదు!"

"పోనీ అంతవరకు వేచి ఉండడం వల్ల మనకు వచ్చే ప్రత్యవాయం ఏమీ లేదు గదా!"

"లేనిమాట నిజమే!" అన్నాడు గుణాఢ్యుడు కొంచెం ఆలోచించి.

"అయితే అంతవరకు కొంత ఓరిమి వహించవలసిందని నా ప్రార్థన!" అన్నాడు నందివర్మ.

దానికి గుణాఢ్యుడేమీ బదులు చెప్పలేదు. అతడు కొంత అర్ధాంగీకార ధోరణిలో పడ్డాడని నందివర్మ గ్రహించాడు. అందువల్ల కొంత సేపటివరకూ మారు పలకకుండా నిశ్చల దృష్టితో ఆచార్యుని ముఖ కవళిక పరిశీలిస్తూ మెమ్మదిగా నసిగాడు:

"అసలు దీనికంతటికీ శర్వవర్మామాత్యుడే ప్రధాన కారణమని నా ఊహ!"

"శర్మవర్మకేమి తెలుసును! అతని కింకా ముక్కుపచ్చలే ఆరలేదు! కాని తానే మహా సర్వజ్ఞుడని మన్ను మిన్ను కానకుండా వ్యవహరిస్తున్నాడు. ఇదంతా విషసర్పాలతో చెరలాటమని అత డెరగడు! కాని క్రమంగా అన్నీ అతనికే తెలిసివస్తాయిలే!" తిరిగి గుణాఢ్యుని పెదవులు క్రోధావేశంతో వణికిపోయాయి!

నందివర్మకీ ప్రసంగం మళ్ళీ ఎత్తడంవల్ల పరిసితి విషమించిందని తెలిసింది. అందుచేత తన ప్రసంగం చల్ల చల్లగా జారవిడిచివేశాడు:

"శర్వవర్మే దీని కంతటికీ మూలకారణమని నా దృఢనిశ్చయం. అయితే తమ కీమాట బొత్తిగా రుచించడంలేదు! ఆరు మాసాల అనంతరం నామాట నెగ్గి తీరుతుంది! చక్రవర్తి శర్మవర్మ తప్పిదం గుర్తించి తీరతారు! అంతవరకు మాత్రం కొంచెం నిదానించి చూడండి! అంతమాత్రంలో మునిగిపోయేదేమీ లేదుకదా! నా మాట కొంచెం మన్నించండి!"

గుణాఢ్యుడు కొంతసేపటి వరకు సమాధానం చెప్పలేదు! తరవాత ఒక నిట్టూర్పు విడిచి "సరే! అలాగే కానీ!" అన్నాడు.

అనంతరం అతడేదో గాఢాలోచనలో మునిగిపోయాడు. అంతలో ప్రతిష్ఠానగర రాజవీధులలో అతనికేదో పెద్ద కలకలం వినిపించింది.

గుణాఢ్యుని దృష్టి ఆ కలకలంవైపు తిరిగింది. అది పౌరజానపదుల వసంతోత్సవ కోలాహలం!

గుణాఢ్యుని కది గమనించగానే ఆ వసంతోత్సవ కోలాహలం కేవలం స్వప్నలోక కోలాహలాలం తీరులో స్ఫురించింది!

—సశేషం


RATNAM'S 'N' OIL

సేవించిన పూర్తి సంతోష సౌఖ్యము లనుభవించగలరు.

1 సీసా రూ. 11-4-0.

ఎడ్వాన్సుతో జాబు వ్రాయండి.

డాక్టర్. రత్నం సన్స్,

మలకపేట బిల్డింగ్స్, హైద్రాబాదు - 2.

స్థాపితము : 1920 సం॥రం.

సమస్త చర్మవ్యాధులకు, తెలుపు మచ్చలు వగైరాలకు చికిత్సా నిపుణులు.

కేటలాగు, సలహా ఉచితము.

రెడ్డి & కో, (రిజిష్టర్డు)

గోపాలపురం, తూర్పు గోదావరి జిల్లా (వయా) రేగులకుంట.

# గీర్వాణ భాషాభ్యాసం

గత సంచిక తరవాయి

## 2

"శర్వవర్మామాత్యులు గోదావరీతీరంలో మహాతపశ్చర్యలో నిమగ్నులై సాక్షాత్తు ఆ కుమారస్వామినే సాక్షాత్కరింప జేసుకొన్నారట! స్వామి అనుగ్రహం వల్ల ఒక మాసంలోగానే నూతన గీర్వాణం వ్యాకరణం రచించారట! ఆ వ్యాకరణ సాహాయ్యంతో హాలసాతవాహన సార్వభౌములచే దేవభాషాధ్యయనం చేయిస్తున్నారట! చక్రవర్తి సంస్కృతాధ్యయనం శ్రీరామ బాణంలా అతి త్వరితంగా అమోఘంగా సాగిపోతున్నదట!"

అని ప్రతిష్ఠాన నగర దేవీ మహోద్యాన వనంలో సమావిష్టులై విటమండలిలో ఒక రక్తి ఒక్క తిప్పకోకుండా తనకు తెలిసిన ఆ నూతనోదంతం అభివర్ణిస్తున్నాడు. విటమండలిలోనివారంతా అతడు చెప్పేదంతా అతి శ్రద్ధగా ఆలకించారు.

కాని విష్ణుశర్మ కదంతా అభూత కల్పనగా అతిశయోక్తిగా వినిపించింది. అతగాడు అష్టాధ్యాయి అంతా కాత్యాయన వార్తికాలతో సహా వ్యుత్క్రమిలిగా అధ్యయనం చేసినవాడు. వ్యాకరణశాస్త్రం లోతుపాతు లన్నీ బాగా తెలిసినవాడు. కనక ఆ వక్త చెప్పేదిక వినలేకపోయాడు:

"చాల్చాలు లేవయ్యా! నీ ఈ తరకుగూర ప్రగల్భాలు! మహామహులైన ఆ పాణిన్యాది మహారు లెక్కడ! ఈ శర్వవర్మామాత్యు డెక్కడ! పాణినీయం తరవాత మళ్లీ వ్యాకరణం రచించటం అంటే మాటలటయ్యా! ఇదంతా వట్టి అభూతకల్పన!"

అని నిస్సాకారంగా ముఖం మరిఒకవైపు తిప్పివేసుకొన్నాడు. ఆవక్త శర్వ వర్మామాత్యుని కులపురోహితుని కుమారుడు. అతని నిజ నామధేయమేమో ఎవరికి తెలియదుగాని విటమండలిలో అందరు అతనికి లంబోదర భట్టని నామకరణం చేశారు. అతని ఆకారం అన్నివిధాలా దానికి తగిఉండడమే దానికి కారణం.

విష్ణుశర్మ హఠాత్తుగా తన వాగ్ధోరణికి అడ్డుతగిలేసరికి లంబోదరుని కొంతసేపు వరకు కాలంపాటు నోటమాట పెగల్లేదు. అయినా ఎలాగో అలాగ తమాయించుకొన్నాడు:

"నీవీ బౌద్ధ శ్రమణకులతో చేరి బొత్తిగా పాషండుడవైపోతున్నావు! ఏది చెప్పినా ఇట్టే యద్దివా చేసిపారేస్తావు! కావలిస్తే ఒకమారు నాతో రావయ్యా! నీకు శర్వవర్మామాత్యులు స్వయంగా భూర్జపత్రాల మీద స్వహస్తంతో లిఖించుకొన్న కాలాపక వ్యాకరణం చూపిస్తాను!"

"ఆ! ఆ! ఏమిటా వ్యాకరణం పేరు? కాలాపక వ్యాకరణమా! అంటే?" అన్నాడు విష్ణుశర్మ కొంచెం వెటకారంగా.

"అమాత్రం తెలియనివారు తెలియనట్టుగా కిమ్మనకుండా మాటాడకూరుకోవాలి. అంతేగాని అయినదానికీ కానిదానికీ తగుదునమ్మా అని కలగజేసుకోకూడదు!" అన్నాడు లంబోదర భట్టు బింకంగా మూతిబిగించి.

## ప్రాచీన గాథాలహరి

"అపరాధం! అపరాధం! అదేమిటో సెలవియ్యవయ్యా! లంబోదరభట్టాచార్యా!" అన్నాడు విష్ణుశర్మ అంతకన్నా మరింత వెటకారంగా. లంబోదరభట్టు ఒకింతసేపు సదస్సులందరివైపు హేలగా చూచి కాలాపక వ్యాకరణ పదానికి భాష్యం ఉపక్రమించాడు. దానికోసం ఒకప్రశ్న వేశాడు:

"కార్తికేయస్వామివారి వాహనం ఏమిటండీ?"

"మయూరం!" అన్నాడొక విటశిఖామణి.

"ఆ మయూర వాహనంయొక్క పింఛానికి పర్యాయపదం ఏమిటయ్యా!"

మళ్లీ ప్రశ్నించాడు లంబోదర భట్టు విష్ణుశర్మవైపు తిరిగి.

"కలాపం"

"ఆ కలాపం నామధేయంతోనే శర్వవర్మ మంత్రి తాము రచించిన నవ వ్యాకరణానికి కాలాపక వ్యాకరణమని పేరు పెట్టారు. తెలిసిందా!" అన్నాడు లంబోదర భట్టొక చిరునవ్వునవ్వి.

పి. గణపతిశాస్త్రి

"ఏమో! ఏ పుట్టలో ఏ పాముందో ఎవరు చెప్పగలరు!" అన్నాడింకొక విటముఖ్యుడు.

లంబోదర భట్టా మాటతో మరింత విజృంభించాడు:

"శర్వవర్మ మంత్రివర్యులకొకనాటి రాత్రి అత్యద్భుతమైన స్వప్నం వచ్చినదట! ఆ స్వప్నంలో ఒక తెల్లని వేయిరేకుల తామరపూవు ప్రాతఃకాల సూర్యబింబంలా వికసించినదట!" అని 'చూడండి' నాకెలాంటి అత్యద్భుత రహస్యాలు తెలిశాయో? అన్నట్టు లంబోదర భట్టందరివైపు చూచి మాట్లాడ కూరుకొన్నాడు.

"కథ కానీయవయ్యా! భట్టాచార్యవర్యా!" అన్నాడు విష్ణుశర్మ కొంచెం విసుగ్గా.

లంబోదరభట్టు తిరిగీ తనకథ ప్రారంభించాడు:

"ఆ సహస్రదళ పద్మంలోంచి సాక్షాత్తుగా సరస్వతీదేవి అమ్మవారావిర్భవించినదట! అలాగ ఆవిర్భవించినదై ఆ అమ్మవారు హంసతూలికాతల్పంపై హేలగా శయనించిన హాల సాతవాహన సార్వభౌముల ముఖపద్మంలో ప్రవేశించి అదృశ్యమైపోయినదట!"

"ఆ అద్భుత వృత్తాంతం యావత్తూ శర్వవర్మ మంత్రి వెంటనే సార్వభౌములకు విన్నవించి ఉంటారు! అంతేనా?" అని హాస్యంగా అడ్డుతగిలాడు విష్ణుశర్మ.

"అవును! అది మీకెలాగ తెలిసింది?" అని ఎంతో ఆశ్చర్యపోయాడు లంబోదరభట్టు.

"ఇందులో అంత తెలియడానికేమి ఉంది! ఏమైనా శర్వవర్మ చాలా ఘటికుడు!" అన్నాడు విష్ణుశర్మ మరీ వెటకారంగా.

"ఎందుచేత?" అని తీవ్రంగా ప్రశ్నించాడు లంబోదరభట్టు.

"ఎందుచేతేమిటి? ఏవో నాలుగు కల్లబొల్లి కట్టుకథల్లి చల్లగా చక్రవర్తిని తన వలలో వేసుకొంటున్నాడులే! లేకపోతే

"...ఏమిటనుకుంటాను! చెప్పేవారికి లేకపోతే వినే వారికైనా కించిత్తు వివేకం ఉండవద్దూ! గుణాఢ్య మహామంత్రికి కొంచెం కాలు, చెయ్యి వంగినప్పటినుంచీ ఈ శర్వవర్మ మంత్రికిక పట్టపగాలు లేకుండా పోతున్నాయి! ఒక పెద్ద తాటిచెట్టంత ప్రభ కట్టుకొని అశ్మరథ! శరభ! అని అదేపనిగా నృత్యం చేస్తున్నాడులే!"

ఈ వినంగా తానెంతో భక్తిశ్రద్ధలతో అభివర్ణించినదంతా ఒక్క క్షణంలో యస్వేవా చేసి పారేసేటప్పటికి లంబోదరభట్టు భగ్గున మండిపడ్డాడు:

"నీవు వట్టిపాపండవు! అబద్ధం తలకెక్కినప్పటినించీ నీకున్న మతికూడా పోతూంది! లేకపోతే ఏమిటీ అప్రస్తుతపు మాటలు!"

దానితో విష్ణుశర్మకూడా రెచ్చిపోయాడు:

"ఇదిగో! నన్నేమన్నా అనుగాని బౌద్ధుల నేమైనా అన్నావంటే నేనూరుకోనేదిలేదు. తెలిసిందా! వాళ్లు కేవలం అహింసా స్వరూపులు! ధర్మమూర్తులు! నీకేం తెలుసును వాళ్ల విషయం!"

"వాళ్లా! వాళ్లు వట్టి పరమ మూర్ఖులు. అవైదికులు. పుష్కరం తప్ప వాళ్ళకేమీ తెలియదు! నీవంటి మూర్ఖులింకా కొంతమందిని చేర్చి ఊరూ వాడా ఊరేగుతున్నారు!"

అని లంబోదరభట్టు అట్టుడికి పోయినట్టుడికి పోయాడు అతని ముఖం బాగా ఎర్రబడిపోయింది.

అంతలో ఇంకొక విటశేఖరుడందుకొన్నాడు:

"ఆ! ఆ! ఆగండయ్యా! ఆ బౌద్ధుల సిగతరగా! వాళ్ళగొడవ మనకెందుకయ్యా! కావలిస్తే వాళ్లు, మీరు కలిసి కట్టకట్టుకుని గోదావరిలో దిగండి!...అన్నట్టు ఇదుగో! ఉజ్జయినీ నగరంనించి గన్నెలపుష్పం లాంటి వారాంగనామణి ఒకతె ఈమధ్యనే మన నగరానికి వచ్చిందట! మీరెవరైనా గాని ఆసుందరిని నేత్రపర్వంగా తిలకించారా?" అన్నాడు.

"అవునవును! మాళవికమాటేనా నీవనేది! ఆహా! ఎంతటి అందగత్తె! ఆమె కర్ణాభరణాలల్లల్లాడుతూ, చిన్ని చెక్కిళ్ళపై ముక్కల్లా ప్రతిఫలిస్తాయట!" అన్నాడొక విటుడు.

"సీధు పానం చేస్తూంటే ఆసీధువు గళనాళంలో తళ తళా మెరసిపోతుందట!" అన్నాడు మరి ఒకడు.

"ఈసంగతి అంతా శర్వవర్మ మంత్రి సరస్వతీ సాక్షాత్కారం లాగ ఉందోయ్!" అన్నాడు విష్ణుశర్మ మళ్ళీ.

"శర్వవర్మామాత్యులంటే నీకేదో మహా హేళనగా ఉంది గాని — రేపు మాఘ మాసంలో విద్వత్పరిషత్తుజరిగేదాకా కొంచెం వేచి ఉండవయ్యా! అప్పుడే తెలుస్తుంది నీకు శర్వవర్మ మంత్రి ప్రతిభా చాకచక్యమెలాంటివోను!" అన్నాడు లంబోదరభట్టు కొంచెం గుస్సుగా. అంతలో అనతిదూరంలో మహేశ్వర దేవాయతనంలో సాయంకాల మంత్ర పుష్ప ఘంటానాదనులు మారుమోగాయి.

విటమండలిలో వారందరు ఒకరొక్కరే తమ తమ గృహాలకు మళ్ళిపోయారు.

పదిమంది నోళ్ళల్లోపడి పలువిధాలుగా చిలువలు పలువలు వేసినా శర్వవర్మ మంత్రి కాలాపక వ్యాకరణం రచించిన విషయం వాస్తవమే. ఆవ్యాకరణంలో అతడు పాణినీయవ్యాకరణంలోని ప్రక్రియా భాగం అంతా విసర్జించి సాధుశబ్ద జ్ఞానంకోసం అత్యవసరమైన ప్రక్రియ మాత్రమే కల్పించాడు.

హాల సాతవాహన చక్రవర్తికి గీర్వాణ భాషా ప్రవేశం లేకపోతే లేకపోవచ్చును. కాని అతడు ప్రాకృతవాణిలో పేరెన్నికగన్న పండితుడు.

సంస్కృత ప్రాకృతాలత్యంత సన్నిహితమైన భాషలు కావడంవల్ల క్రమ క్రమంగా చక్రవర్తికి దేవవాణిలో కొంచెం ప్రవేశం కలిగింది. ఆపైన శర్వవర్మ తాను పూనిన ప్రతిజ్ఞ నెరవేరాలనే అహమహమికతో ప్రతిదినము ఆయనచేత దేవభాషాధ్యయనం చేయించాడు.

దేవవాణీ మాధుర్యం ఆస్వాదించాలనే ఆసక్తికొద్దీ చక్రవర్తికూడా ఆ విషయంలో బాగా శ్రద్ధ వహించాడు.

అదీగాక ఆరుమాసాల అనంతరం ఆ విషయంలో విద్వత్పరీక్ష జరగాలనే నిరయం కూడా జరిగింది. అందుచేత ఆ అవధి సమీపించినకొద్దీ చక్రవర్తి సంస్కృత భాషాభ్యాసంలో మరింత శ్రద్ధ వహించాడు. క్రమక్రమంగా ఆ ఆరుమాసాల అవధి పూర్తి అయ్యేసరికి హాల చక్రవర్తికి గీర్వాణ పాండిత్యం అంటే ఏమిటో చాలావరకు అవగాహన అయింది.

అప్పటికి చక్రవర్తికి వాల్మీకిరామాయణంలోని సరళసర్గలు కొన్ని వ్యాఖ్యాన సహాయంతో అర్థంచేసుకొనే శక్తి కలిగింది.

"ఆహా! దేవతావాణిలో వాల్మీకి మహర్షి సరళస్వచ్ఛకవితామృతధార ఆస్వాదింపగలిగిన వారెంతటి ధన్యులు! ఏదో మహత్తరమైన పూర్వజన్మ పుణ్యపరిపాకం లభిస్తేనే గాని ఇంతటి మహాభాగ్యం కలగదు!" అనుకొన్నాడు.

ఒకనాటి రాత్రి మలయవతితో ఆ విషయం చెప్పి తన మహాభాగ్యానికెంతో ఉప్పొంగిపోయాడు. దానికంతటికీ శర్వవర్మామాత్యుడే ప్రధాన కారణమనీ, ఏ ప్రత్యుపకృతి చేసినా మరితానిక అతని ఋణం తీర్చుకోలేననీ అన్నాడు.

ఆ మాటతో చక్రవర్తి గాఢాశ్లేషంలో ఆణిగి మణిగి అతని ప్రసంగం వింటున్న మలయవతి హఠాత్తుగా అతని బాహు బంధనం విడిపించుకొని కుంగుపలాగుతూ దూరంగా తొలగిపోయింది. కాలిబొటన వేలుతో నేలపై వ్రాస్తూ కొంకొరలాడింది.


"ఎంతచేసినా ఇంతే! కృతఘ్నత మీకు వెన్నతో పెట్టినవిద్య!" అని గద్గదికవల్ల మరి మాటాడలేకపోయింది.

చక్రవర్తికి తానుచేసిన అపరాధమేమో బోధపడలేదు కొంతసేపటివరకు ఏమీ పాలుపోక అలాగే తెల్లబోయాడు అంతలో హఠాత్తుగా అతనికి తానుచేసిన తప్పిదం స్ఫురించింది. వెంటనే ఆమె పాదాలపై వాలిపోయాడు:


పేకలను

ఉత్పత్తి చేయుటలో ఇండియాలో పెద్ద సంస్థ

అందరిజేబులకు సరిపోయే పలురకాలు



ఆకర్షణీయమైన అనేకనమూనాల్లో దొరకును

శాంపుల్సుకు వ్రాయండి!

**POPULAR FINE ART LITHO WORKS**

SURVODAY MILL COMPOUND, TARDEO BOMBAY-7

# గీర్వాణభాషాభ్యాసం

"నిజంగా నీమూలంగానే నాకీ గీర్వాణ పాండిత్య భాగ్యం కలిగింది. ఏదోమాట తొందరలో ఆమాట మరిచిపోయాను. పొరబాటే!"

అని ఆమె పాదాంగుళులు ముద్దుపెట్టుకొన్నాడు.

అయినా అది లక్ష్యపెట్టక ఆమె మరింత దూరంగా తొలిగిపోయింది.

చక్రవర్తి మరి వేరే ఉపాయంలేక సమీపంలో ఉన్న సువర్ణవేత్రం ఆమె చేతిలో ఉంచి అరిచేయి ఆమె కెదురుగా ఎత్తిపెట్టి అతి వినయంగా విన్నవించుకొన్నాడు:

"లీలావతీ! నావల్ల పెద్ద తప్పిదమే జరిగిపోయింది. దానికి మరి నీవే శిక్ష విధించినా సరే!" అతని వైఖరి చూచేసరికి లీలావతి కోపం అంతా ఒక్కసారిగా అదృశ్యమైపోయింది. ఎంత నిగ్రహించుకొన్నా లోలోపలనించి పొంగి పొంగి వస్తున్న చిరునవ్వాగలేదు:

"ఇచ్చకాలు చెప్పడంలో ఇంతటి నైపుణ్యం ఉన్నవారితో ఇక ఎవరు నెగ్గగలరు!"

అని అదేపనిగా అతని అరిచెయ్యి ముద్దుపెట్టుకొన్నది:

"ఇంత కష్టపడి మీకు సంస్కృతం బోధించానే! నాకు గురుదక్షిణ ఇవ్వాలనైనా అనిపించలేదు గదా మీకు!"

"ఏదీ! నీ విప్పుడు కోరనేలేదే!

"అయితే కోరినకోరిక తప్పక చెల్లిస్తారు కదూ?"

"అలాగే!"

"అయితే ఆలోచించి మరీ కోరుకుంటాను." అని లీలావతి అతని గాఢాశ్లేషంలో లీనమైపోయింది.

౨

మాఘమాసప్రారంభానికి శర్వవర్మ మంత్రి పెట్టిన ఆరుమాసాల గడువు తీరిపోయింది. మహామాత్యుడు చక్రవర్తి సన్నిధిలో ఉన్న సమయంలో శర్వవర్మ తన ప్రతిజ్ఞా నిర్వహణ విషయం ఆయనకు తెలియజేశాడు. గుణాఢ్యుడు మొట్టమొదట చక్రవర్తి గీర్వాణ పాండిత్య విషయంలో అంతగా ఆసక్తి కనబరచలేదు.

"మంత్రివర్యా! దీనిలో ప్రత్యేకంగా పరీక్షించవలసింది ఏమిఉన్నది! మీరెంతో శ్రమపడి ఒక వినూతనవ్యాకరణంవిరచించి స్వయంగా శ్రీవారిచేత గీర్వాణ భాషాభ్యాసం చేయించారయిరి! మీ వ్యాకరణమే చాలు! ఎలాంటి మందబుద్ధులకయినా ఆరుమాసాలల్లో గీర్వాణ పాండిత్యం కలిగించడానికి! ఆపైన చక్రవర్తి వంటి మహా ప్రతిభావంతులు వ్యాకరణం పఠించినప్పుడు వారికి గీర్వాణంలో పాండిత్యం కలగకుండా పోతుందా ఏమన్నానా? ఎంతమాట!" అని ఆ విషయం అంటీ అంటనట్టుగా తేల్చివేశాడు. అలాగ తేల్చివేశాడన్నమాటే గాని చక్రవర్తి కంతటి పాండిత్యం కలిగిందని గుణాఢ్య మంత్రికేమీ నమ్మకం కలగలేదు.

కాని శర్వవర్మ ఆ విషయం అంతటితో విడిచిపెట్టలేదు. ప్రతిష్ఠాన నగర విద్వద్వరేణ్యులందరు చక్రవర్తి పాండిత్య ప్రకర్ష పరిశీలించి జేజేలర్పించాలనీ, ఆమహోత్సవం తాను కళ్ళారా చూచి ఆనందించాలనీ పట్టుపట్టాడు. అలాంటి సందర్భంలో చక్రవర్తి అతని మాట కాదనడానికి ఇష్టపడలేదు. విద్వత్పరీక్ష జరిపించడానికి ఒక శుభముహూర్తం కూడా ఏర్పాటయిపోయింది.

అనంతరం కొన్నాళ్ళకు దక్షిణాపథ సార్వభౌముడు హాలసాతవాహన చక్రవర్తి నిండు పేరోలగంలో కొలువై ఉండగా వందిమాగధులందరు ముక్తకంఠాలతో కైవారాలు చేశారు. మహామాత్యుడు గుణాఢ్య మంత్రి, శర్వవర్మ, మరికొందరు రాజమంత్రులు తమ తమ సముచితాసనాలలో సమాసీనులైఉన్నారు. చక్రవర్తి కిరువైపులా చామరగ్రాహిణులు వింజామరలు వీచుతూండగా విదూషకుడు విశ్వంభరశర్మ నెమ్మదిగావచ్చి కొలువుకూటంలో ఒక మూల కూర్చున్నాడు. శర్వవర్మ మంత్రి ఆనాటి విద్వత్పరీక్షకు అయిదుగురు గీర్వాణ విద్వాంసుల నేర్పాటు చేయించాడు.

ఆ అయిదుగురు విద్వాంసులను గుణాఢ్య మహామాత్యులే ఎన్నుకోవాలని మొట్టమొదట అతడెంతైనా పట్టుబట్టాడు.

కాని దానికి గుణాఢ్యుడెంత మాత్రము అంగీకరించలేదు. "మంత్రి వర్యా! ఈ ఎన్నిక మీరు చేస్తే ఒకటి నేను చేస్తే ఒకటినా! ఎంత మాట సెలవిచ్చారు! దీనిలో మీరంతగా పట్టుబట్ట వలసిందేమి ఉంది! ఎవరు ఎన్నిక చేసినా ఒకటే!"

అని చాలా మృదువుగా ఆ విషయం తేల్చివేశాడు. అయితే శర్వవర్మ అంత మాత్రం చేత ఆ విషయంలో ఉపేక్ష వహించలేదు. గుణాఢ్య మంత్రికి అన్ని విధాలా బాగా సన్నిహితులయిన గీర్వాణ విద్వాంసులనే పరీక్షకులుగా ఏర్పాటు చేశాడు. అందుచేత చక్రవర్తి ఆ స్థానంలోని వారంతా శర్వవర్మ చాతుర్యము, రాజనీతిజ్ఞత వేనోళ్ళ ప్రశంసించారు.

కనకనే శర్వవర్మ ప్రభువు వారి కృపాకటాక్షానికంతగా సన్నిహితులైనారనీ ప్రభువుల గుణజ్ఞత కది ఒక ప్రబలనిదర్శనమనీ శర్వవర్మకు వినపడీ వినబడనట్లుగా గుసగుసలాడుకొన్నారు.

అంతలో గుణాఢ్య మహామంత్రి ఆగామి వసంతోత్సవానికి ప్రత్యేకంగా ఏర్చికూర్చిన ప్రాకృత గాథలు కొన్ని శర్వవర్మకు నివేదించాడు. ఆవిషయం చక్రవర్తి చూచీ చూడనట్లూరుకున్నాడు.


"ఈ కవితావిషయం నావంటి అల్పజ్ఞునికేమి తెలుస్తుంది! ప్రాకృత గాథాభిమానులు ప్రభువువారుండగా మధ్య నేనెంతటివాణ్ణి!" అని ఆ గాథలు గుణాఢ్యుని దగ్గరనించి స్వీకరించి వెంటనే చక్రవర్తికి సమర్పించాడు. సాతవాహన చక్రవర్తి కటాక్షలేశం ఒక క్షణకాలమా గాథలవైపు, గుణాఢ్యునివైపు ప్రసరించింది.

ప్రతివిషయము అత్యంత జాగరూకతతో గమనిస్తున్న విశ్వంభరశర్మ దృష్టి ఒకమారు చక్రవర్తివైపు తిరిగింది:

"చక్రవర్తి తమ సుదీర్ఘ నేత్రాంతాలు కుంచించి ఏదో దీర్ఘాలోచనలో పడ్డట్టున్నారు! ఇంకా రూపకప్రారంభానికి నాందీ ప్రస్తావన జరగలేదేమా!" అని ఆలోచిస్తున్నారేమో" అని విశ్వంభరశర్మ కొంచెం జిజ్ఞాసలో పడ్డాడు.

అనంతరం శర్వవర్మ లేచినిలబడి విద్వద్వరేణ్యులందరికీ సవినయంగా నమస్కరించి తత్కాలకర్తవ్యాన్ని గురించి ప్రసంగించాడు:

"నావంటి అల్పజ్ఞుడీ కాలాపక



ఫిలిప్స్

★

BCA - 645 A

7 వాల్వులు, 6 బాండ్సు ఎ. సి. రేడియో

ధర: రు. 650/-

PHILIPS

మోడరన్ ఆటో స్టోర్సు, విజయవాడ-1

వ్యాకరణం రచించడము చేసి సాక్షాత్తు ఆ కార్తికేయ స్వామి కరుణా కటాక్షంవల్లనే సిద్ధించింది. కాకపోతే మహర్షి ప్రతిభా సాధ్యమైన వ్యాకరణ రచన ఎక్కడ! నేనెక్కడ!

ఆ వ్యాకరణం వలన అత్యంతక్లిష్టమయిన సంస్కృత భాషాభ్యాసం బాగా సుగమమయినదనిని వైయాకరణ విద్వాంసులందరు సెలవిస్తున్నారు. అది వారి అపార సౌజన్యానికి మాత్రమే తార్కాణమనీ నిజంగా నా వ్యాకరణంలో అంతటి ఘనత ఏమీ లేదనిన్నీ నాకు తెలియకపోలేదు.

"అయితే ప్రభువు వారింతటి స్వల్పం కాలంలో అంతటి దుస్సాధ్యమయిన సంస్కృత పాండిత్యం ఎలాగ సంపాదించగలిగారయ్యా! అని తామెవరైనా ప్రశ్నించవచ్చును ప్రాకృత విద్వద్వరేణ్యులు, అపార ప్రతిభాశాలురు అయినందువల్లనే ప్రభువువారా విధంగా అంతటి మహాపాండిత్యం సాధింపగలిగారనిన్నీ కార్తికేయ స్వామి కరుణా కటాక్షం వల్లనే నేనీ విధంగా నా ప్రతిజ్ఞ చెల్లించుకోగలిగాననిన్నీ భావిస్తున్నాను ఇంతకీ ఇవ్వన్నీ మీవంటి మహా విద్వాంసులు సెలవీయవలసినమాటలు! దీనిలో నా అవినయం మన్నించవలసిందని ప్రార్థిస్తున్నాను.

"తమ గీర్వాణ పాండిత్య ప్రకర్ష ఒకసారి విద్వాంసులందరికీ చవిచూపించవలసిందని శ్రీ వారిని ప్రార్థింపగా మన అందరియెడల వారికుండుకున్నటువంటి ఆదరణ విశేషం చేతనే వారీ విద్వత్పరీక్షకు అంగీకరించినారు. అది వారి అపారౌదార్యానికి మాత్రమే తార్కాణం!"

శర్వవర్మ ఈవిధంగా విన్నవించగానే నిండు పేరోలగంలో అంతటా సాధువాదాలు, అభినందన పరంపరలు చెలరేగాయి.


వెంటనే విద్వత్పరీక్ష ప్రారంభమయింది. పరీక్షకేర్పరచిన విద్వాంసులు, వాల్మీకి రామాయణ శ్లోకాలు, కొన్ని ప్రాస్తావిక శ్లోకాలు పఠించారు. చక్రవర్తి వెంటనే వాటికన్నింటికీ అర్థాలు అంతరార్థాలుకూడా వివరించాడు. ఆవిధంగా ఒక గడియవరకు పరీక్ష సాగింది.

అటుపిమ్మట ఒక విద్వాంసుడు లేచి— "సార్వభౌమా! తమ పాండిత్యం నిరుపమానం! ఇక ఎంత పరీక్షించినా చర్విత చరణమే!" అన్నాడు.

వెంటనే కొలువుకూటంలో హర్షాభినందనాలావిర్భవించాయి.

అంతలోనే మరి ఒక విద్వాంసుడు లేచి నిలుచున్నాడు:

"ఇంతటి స్వల్పకాలంలో గీర్వాణ పాండిత్యం సంపాదించడం అత్యద్భుతం! అయితే దీనికి శర్వవర్మాచార్యుల వ్యాక



రణం కారణమో ప్రభువర్యుల ప్రతిభా విశేషం కారణమో సరిగా నిర్ధారణ చెయ్యలేక పోతున్నాను." అని నెమ్మదిగా కూర్చున్నాడు.

"రెండూ కారణాలే! దానికి శర్వవర్మామాత్యుల ప్రతిభా విశేషంకూడా తోడైనది! ఇక చెప్పేదేముంది!" అన్నాడు విదూషకుడు విశ్వంభరశర్మ.

గుణాఢ్యుడింతా జాగ్రత్తగా పరిశీలిస్తూనే ఉన్నాడు. తన కత్యంతాప్తులయిన విద్వాంసులుకూడా ముక్తకంఠాలతో చక్రవర్తి పాండిత్యం ఆకాశానికెత్తి ప్రశంసించే సరికతడిక తన కన్నులే నమ్మలేకపోయాడు! అయినా ఎక్కడా చెక్కు చెదరకుండా శిలాప్రతిమలా అలాగే కూర్చున్నాడు.

అంతలో విశ్వంభరశర్మ తిరిగీ లేచి నిలుచున్నాడు:

"మహాప్రభూ! మా తాతముత్తాతలందరు మహా సంస్కృత విద్వాంసులు. చిన్నతనంనించి ఆకతాయిగా తిరగడంవల్ల నాకొక్కడికే వారి వైదుష్యం పట్టుబడలేదు. అయితే శర్వవర్మామాత్యులొక చక్కని రాజమార్గం వెయ్యడంవల్ల ఇక నాలాంటివాడు కూడా సులువుగా మహావిద్వాంసుడై పోవచ్చును సందేహమేమీ లేదు. అయితే దీనివల్ల ఒక్క పెద్ద ప్రమాదం ఏర్పడేటట్లుంది. ప్రతిష్ఠాన నగరంలో నావంటి మందబుద్ధులందరూ ఇక మహా గీర్వాణ విద్వాంసులయిపోయే పక్షంలో వీరందరిని పోషించడానికి ప్రభువులవారి కోశాగారానికి శక్తిచాలదేమోనని భయంగా ఉంది! ఇది చాలా గాఢంగా పరిశీలించవలసిన విషయం! ఆ పైన మరి తమ చిత్తం!"

అటుపిమ్మట పరీక్షక విద్వాంసులిద్దరు ముగ్గురు ప్రసంగించారు. వారంతా చర్విత చర్వణంగా చెప్పినదే చెప్పుకుపోయారు


అంతవరకు గుణాఢ్యుడు తానై లేచి నిలబడి ప్రసంగించడానికిష్టపడనే లేదు. కాని శర్వవర్మ అతనిని విడిచిపెట్టలేదు. సవినయంగా లేచి నిలుచున్నాడు. ఒకసారి చక్రవర్తి ముఖం పరిశీలించాడు. ఇంకొకమారు గుణాఢ్యుని ముఖంవైపు చూచాడు. నెమ్మదిగా అంటున్నాడు:

"ఎందరెన్నివిధాల ప్రశంసించినా మహామహామాత్యుల అభ్యనుజ్ఞ లభిస్తే తప్ప చక్రవర్తి కింకా సంతృప్తి కలిగినట్లు కనబడదు. ఇంతకీ మరి గుణాఢ్యమహామాత్యులేమని సెలవిస్తారో!"

ఆపైన గుణాఢ్యునికిక ప్రసంగించక తప్పలేదు. అతను సువిశాల నేత్రాలతో సదస్సంతా ఒకమారు పరిశీలించాడు. ఎక్కడా చెక్కు చెదరకుండా ఒక చిరునవ్వు చిలకరించాడు:

"ఇది గీర్వాణ విద్వాంసులందరికీ పర్వదినం! ఎందుచేతనంటే శర్వవర్మామాత్యుల తపోబలంవల్ల, వ్యాకరణంవల్ల గీర్వాణవాణి అందరికీ కరతలామలకమైనది.

(53-వ పేజీ చూడండి)




ఆంధ్ర రాష్ట్రమునకు ఏజెంట్లు:
సీతారామ్ జనరల్ స్టోర్సు, మెయిన్ రోడ్, విజయవాడ.

# ★ అరుణవలయం ★

విదేశాలతో వర్తకసంబంధాలున్నాయి మళ్లీ ఏదో కొత్త వ్యాపారం తలపెట్టి ఉండవచ్చు. షాంపేన్‌లోని ద్రాక్షతోటల్లో మూడో వంతు అతనివే. నీకు తెలుసుగా?"

ఇన్‌స్పెక్టరు తల ఊపాడు. కొంతసేపు ఇద్దరూ మౌనంగా ఉండిపోయారు. ఉభయులూ తమ తమ ఆలోచనలలో మునిగి తేలుతున్నారు. ముఖ్యంగా ఫ్రాయంట్‌ను గూర్చి పార్ ఆలోచిస్తున్నాడు. ఫ్రాయంట్ టులూజ్ నగరం ఎందుకు వెళ్లాడో అతనికి బోధపడలేదు.

"అతడు టులూజ్ వెళ్ళాడని నీకెలా తెలుసు?" డెరిక్ యేల్ ప్రశ్నించాడు.

హఠాత్తుగా వచ్చిన ఈ ప్రశ్నకు పార్ అదిరిపడ్డాడు. తన మనస్సులో తాను ఆలోచిస్తున్న దాన్ని యేల్ ఎలా ఊహించాడు?

"ఇతరుల ఆలోచనలను కనిపెట్టే విద్య కూడా ఉందన్నమాట నీకు?" అన్నాడు పార్.

"ఒక్కొక్కసారి కనిపెట్టగలను" అని యేల్ గంభీరంగా అన్నాడు. "ఫ్రాయంట్ పారిస్ వెళ్లాడనుకున్నానే!"

"ఉహూ, అతడు టులూజ్ వెళ్ళాడు." అన్నాడేగాని పార్ అది తనకెలా తెలిసిందో చెప్పలేదు.

డెరిక్ యేల్ ఇదివరలో ప్రదర్శించిన అలౌకికశక్తులేవీ ఇన్‌స్పెక్టరు పార్‌కు ఇంతగా దిగ్భ్రమ గొలుపలేదు. హఠాత్తుగా తన మనసులో ఉన్న దాన్ని ఉన్నట్లుగా చెప్పివేయడం అతనికి ఆశ్చర్యం కలిగించింది. అంతేకాదు, ఒక విధంగా అతనికి భయం కూడా పట్టుకుంది. చాలసేపటివరకూ అతనికా భయం తొలగలేదు. ఇంతలో హార్వీ ఫ్రాయంట్ ఇంటినుండి టెలిఫోను పిలుపు వచ్చింది.

"నువ్వేనా, మిస్టర్ పార్? నువ్వు వెంటనే మా ఇంటికి రావాలి. యేల్‌ను కూడా తీసుకురా. ఒక ముఖ్యమైన విషయం చెప్పాలి నీతో."

రిసీవరు మూసివేసి పార్ తనతో తానే బిగ్గరగా "ఫ్రాయంట్‌కు తెలిసింది ఏమై ఉంటుంది?" అనుకున్నాడు. పార్ టెలిఫోనులో మాట్లాడుతున్నంత సేపూ అతని ముఖం వంకే చూస్తున్న డెరిక్ యేల్ ముఖంలో ఒక వింత మెరుపు మెరిసింది.

(ఇంకా ఉంది)

# ప్రమాదో ధీమతామపి?

(35- పేజీ తరువాయి)

కాబట్టి, తగిన ప్రచారంతో ఈ చిత్రాన్ని కూడా, మిగతా పెద్ద చిత్రాలలాగే శాస్త్రోక్తంగా వాణిజ్యస్థాయిలో ప్రదర్శనకు విడుదల చేయడం అవసరం అవుతోంది. ఈ సంస్థకూడా అలాగే అనుకొంటున్నట్లు తెలుస్తోంది. ఈ దృష్ట్యా శ్రీ సిప్పీ నిర్మించే "లైట్ హౌస్"కు, వీరి "లైట్ హౌస్"కూ పోటీ, తద్వారా పేరులో పేచీ వస్తాయి.

మామూలుగా నిర్మాతలు, ఒకరు తీసుకొన్న కథను మరొకరు తీసుకోవడం (నాగపంచమి, నాగులచవితి లాగ), ఒకరు పెట్టిన పేరే మరొకరు వాడుకోబోవడం (రౌహూదీకా చేటీ) అవాంఛనీయమనీ, అధోరణిని అరికట్టాలనీ పెద్దా చిన్నా విమర్శిస్తున్నారు. ఇప్పుడు బాల చలనచిత్ర సంస్థవంటి బాధ్యతగల సంస్థ విషయంలోనే ఇటువంటిది జరుగుతోంది. ఈ పేరు మార్పించవలసిందిగా నిర్మాతల సంఘం ద్వారా ఈ సంస్థను కోరుతున్నట్లు శ్రీ సిప్పీ ప్రకటించారు.

"చార్ దోస్త్" అనే పిల్లలచిత్రం దర్శకుడు శ్రీ బి. ఎస్. సర్కార్ అని గత వారం "ఆంధ్రపత్రిక"లో పడింది. ఆ చిత్రానికి శ్రీ సర్కార్ నిర్మాత, శ్రీ నితిన్‌బోస్ దర్శకుడు అని గమనించ ప్రార్థన.

# గీర్వాణభాషాభ్యాసం

(10 వ పేజీ తరువాయి)

ఆపైన సార్వభౌములు కూడా సంస్కృత పాండిత్యం లోతులు చక్కగా ఆకళించుకొన్నారు. అయితే ఒక్క మనవి!

ఇంద్రచంద్ర వ్యాకరణాలవతరించినా పాణినీయం ముందవి దివిటీముందు దివ్వెలే అయి ఊరుకున్నాయి. ఇక శర్వవర్మాచార్యుల వ్యాకరణంమాత్రం అంతకంటే వెలగబెట్టేదే ముందిలే! అని నేను మొట్టమొదటి నించీ ఈ విషయం అంతగా లక్ష్యపెట్టనే లేదు. కాని ఈ క్షణంతో నాకా భ్రమ తొలగిపోయింది.

అథవా, కలాపకవ్యాకరణంవల్ల సంస్కృతాధ్యయనానికి కొంత సౌలభ్యం చేకూరిందని అనుకొన్నా-ఆరుమాసాలలో గీర్వాణపాండిత్యం సాధించవచ్చునంటే నాకేమాత్రము నమ్మిక కలగలేదు! ఆరుమాసాల పాటహోరాత్రాలు కష్టిస్తే-ఏదో ఎంపగారి ప్రతానికి కల్పం చెప్పడానికి తగినంతటి ప్రవేశం కలిగితే కలగవచ్చునని అనుకొన్నాను. మహా గహనమైన గీర్వాణవాణీ పాండిత్యంలో అనేకమైన పెద్దపెద్ద అంతరువులున్నాయని భావించడంవల్ల నేనిటువంటి భ్రమప్రమాదాలకు గురి అయినాను!

అయితే సార్వభౌములనితర సాధారణ ప్రతిభావంతులు కావడంవల్లను, ఆపైన శర్వవర్మాచార్యుల ప్రజ్ఞాపాటవం కూడ తోడుపడడం వల్లను ఏలినవారి సంకల్పం ఇంత తేలికగా నెరవేరిందని అనిపించింది. ఇక దేవసేనాని అయినటువంటి కుమారస్వామి కటాక్షం ఒకటి మన అందరిమీద ఉండనే ఉన్నదిగదా! ఆ స్వామి కటాక్షం వల్ల దేవర వారికీర్తి దిగ్దిగంతాలవరకు వ్యాపించవలెననీ, శ్రీవారి కితోధిక శ్రేయోభివృద్ధి చేకూరవలెననీ, వారి కరుణ కటాక్షపాతంచేత జ్యోతిప్రాబల్యం వల్ల అట్టడుగున పడిపోయిన గీర్వాణవాణి తిరిగీ సార్వభౌములకు శిరోధార్యమై విరాజిల్లవలెననీ కోరుకుంటున్నాను."

గుణాఢ్యుని ప్రసంగం పూర్తి అయ్యేసరికొక క్షణకాలంపాటు కొలువుకూటం అంతా చిత్ర ప్రతిమలా మారిపోయింది. శర్వవర్మకు, చక్రవర్తికి ముచ్చెమటలు పోశాయి. అయినా వారిద్దరూ అతి గంభీరంగా ఉండి వెనువెంటనే చిరునవ్వులు చిందించారు. శర్వవర్మ సమస్తము తన కనుకూలంగానే సాగిపోతున్నదని లోలోపల ఆనందిస్తూనే ఉన్నాడు. అంతలోనే హఠాత్తుగా విదూషకుడు లేచి నిలుచున్నాడు:

"మహాప్రభూ! గీర్వాణాధ్యయనానికి తమ కారుమాసా లెందుకు? ఆరు రోజులు చాలవా? అని అనుకొన్నాను. గుణాఢ్యులంతటివారే తమ ప్రతిభా గుణగణాలు ప్రశంసించిన తరవాత తమ కారురోజులు కూడా అక్కరలేదనీ, ఆరు క్షణాలే చాలునని అనిపించింది!

ఇకనుంచీ నేను తమదగ్గర గీర్వాణాధ్యయనం చేదామని సంకల్పించాను. "శిష్యస్తేహం శాధిమాం ప్రపన్నమ్!" అన్నట్లు అర్జునునిలాగే నేనూ తమ అంతేవాసిత్వం అభ్యర్థిస్తున్నాను. కటాక్షించండి!"

అని అతివినయంగా అభ్యర్థన నటించడం ప్రారంభించాడు. ఆ వికట నటన చూడగానే సదస్యులు ప్రస్తుత వృత్తాంతంఅంతా విస్మరించి కలాకలా నవ్వడం ప్రారంభించారు!

—సశేషం.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.

# గీర్వాణ భాషాభ్యాసం

గతసంచిక తరువాయి

౯

“నాలుగైదు శ్రీమద్రామాయణ శ్లోకాలకు, పది ప్రాస్తావిక శ్లోకాలకు అర్థం చెప్పినంతమాత్రాన అది గీర్వాణ పాండిత్యం అనిపించుకోదు! ఈ పరీక్షక విద్వాంసులందరు వందిమాగధుల ధోరణిలో పొగడివేసినంతమాత్రాన ప్రభువు వారు గీర్వాణ విద్వాంసులు కాజాలరు! ఈ విద్వాంసులందరు పరాత్మవంచకులు! కూటసాక్షులు! శర్వవర్మామాత్యులారు మాటల్లో తమ ప్రతిజ్ఞ నెరవేరిపోయిందని బుజా లెగరవేస్తున్నారుగాని ఆ ప్రతిజ్ఞ ఆచరింపులో అర భాగంకూడా నెరవేరలేదు! ఇదంతా కేవలం కపటనాటకం! పట్టి కూటసాక్ష్యం.”

అని నిండు పేరోలగంలో చక్రవర్తి సముఖంలోనే ఒక్కసారిగా అందరినీ దులిపి వెయ్యాలని గుణాఢ్యుడనుకొన్నాడు. ఆమాట లతని నోటి చివరిదాకా వచ్చాయి.

కాని దానివల్ల ప్రయోజనం ఏమి ఉంది? కొలువు కూటంలోని సదస్యులంతా ముక్తకంఠాలతో చక్రవర్తి సంస్కృత పాండిత్యం ఆకాశానికెత్తివేశారు! పరీక్షక విద్వాంసులుకూడా స్వీయధర్మం విస్మరించి కేవలం వందిమాగధులుగా మారిపోయారు!

అదీగాక మరి ఒక చిక్కుసంధికూడా వచ్చిపడింది. మొట్టమొదట సంస్కృత పాండిత్యవిషయంలో వాదోపవాదాలు, శపథాలు చెలరేగినప్పుడు సంస్కృతపాండిత్య పదానికి సరియైన అవధి నిర్ణయము, అర్థ నిర్వచనము జరిగిఉండలేదు ఆ సమయంలో ఆ విధంగా అర్థనిర్వచనం జరగనప్పుడా పదాని కెవరికి తోచిన అర్థం వారు చెప్పగో వచ్చును. అలాంటప్పుడిక పదిమందిలోను నోరు పారవేసుకొన్నంత మాత్రాన ప్రయోజనం ఏమి ఉంది?

అదీగాక ఆరుమాసాలపాటు గీర్వాణ భాషాభ్యాసం చేసిన పిమ్మట చక్రవర్తికి మాత్రం సంస్కృతపాండిత్యంలో లోటుపాటులు తెలియుటలేదా? తెలిసి ఉండిన్నీ సదస్యులంతా ముక్తకంఠాలతో తమ పాండిత్యం గోరంతలు కొండంతలుగా అభివర్ణిస్తున్నప్పు డాయన తగుదునని ఆ ప్రశంసలన్నీ ఎంతో ఆప్యాయంగా అందుకున్న తరువాత ఇక వేరే ఇంకొకరిని నిందించవలసిన అవసరం మాత్రం ఏమి ఉంది? చక్రవర్తి కనుకూలంగా సదస్యులు, పరీక్షక విద్వాంసులు పక్కతాళం వెయ్యడంలోమాత్రం ఆశ్చర్యం ఏమి ఉంది! ఈ రాజాస్థానాల తీరే అంత!

ఆ విధంగా గుణాఢ్య మంత్రి హృదయంలో అనేక భావ పరంపరలు చెలరేగాయి. ఆ సమయంలోనే అతని హృదయంలో వింధ్యవాసినీదేవి పాద సన్నిధికి వెళ్లిపోవాలనే సంకల్పంకూడా బలపడిపోయింది. అందువల్ల లోలోపల విజృంభించిన క్రోధాగ్ని జ్వాల అంతా చల్లార్చుకొని చిట్టచివరికా విధంగా ప్రసంగించాడు.

## ప్రాచీన గాథాలహరి

ఎంతగా తమాయించుకొన్నా అతని వాక్కుల్లో తీవ్రా అధిక్షేపము, నిశిత వ్యంగ్యము ఏమాత్రం చలారలేదు చిట్టచివరి కతని కోపాగ్ని కీల అంతా ఆ విధంగా అధిక్షేపరూపంలోనే నిప్పులు చెరిగింది. సదస్యులంతా అది గ్రహించినా గ్రహించనట్టే నటించి, విదూషకుని ప్రసంగానికంతగా నవ్వు రాకపోయినా నవ్వు వచ్చినట్టే నటించారు. చక్రవర్తి శర్వవర్మామాత్యులే ఆ విధంగా నటించినప్పుడిక ఇతరులా విధంగా నటించడంలో ఆశ్చర్యం ఏమి ఉంది?

గుణాఢ్య మహామాత్యుడానాటి రాత్రి బాగా చీకటిపడినదాకా తన భవంతికి చేరుకోలేదు. అతని ముఖవైఖరి చూడగానే నందివర్మ నిలువునా నిర్ఘాంతపోయాడు. అతని కానాటి నిండు పేరోగలంలో జరిగిన విశేషాలన్నీ కూలంకషంగా తెలిశాయి. అదా ద్యుని ప్రసంగధోరణినిబట్టి ఆయన కొంత వరకు ఆత్మనిగ్రహం అవలంబించాడనే అనుకొన్నాడు. కాని ఆయన ముఖవైఖరి చూడగానే అది కేవలం భ్రమేనని తేలిపోయింది. అయినా గుణాఢ్యుడు కొంచెం విశ్రమించేవరకు ఆ ప్రసంగం ప్రారంభించడానికి సాహసించలేదు. ప్రసంగంలోకి దిగిన తరువాత మరిక అతనికి గుణాఢ్యుని కోపధాటికి తట్టుకొనే సాహసం కలగలేదు.

“నేనిది అంతా మొట్టమొదటనే గ్రహించాను! నీవే కాదని వాదించావు! ఇప్పటికైనా నీకు తెలిసివచ్చిందా? ఈ మాయారూపకాని కంతటికీ సూత్రధారులెవరో?” అన్నాడు గుణాఢ్యుడతనివైపు తిరిగి చూచి.

“అదే నాకవగాహన కావడం లేదు! ఈ విధంగా మిమ్మల్ని కించపరచడంవల్ల ప్రభువు వారికి ప్రత్యేకంగా ఒరిగేదేముంది? వారు మీ విషయంలో అంతగా పగబట్టవలసిన అవసరం మాత్రం ఏముంది! వారికంతగా లోటుపాటులు తెలియకపోవడంవల్లనే గీర్వాణ విద్వాంసులమైపోయామని భ్రమించారేమో!” అన్నాడు నందివర్మ కొంచెం సంకోచిస్తూ.

ఆమాట విని గుణాఢ్యుడొక్కమారుగా ఉవ్వెత్తుగా నవ్వాడు అఘాంతంగా విరగబడి నవ్వడము, అంతలోనే మండిపడిపోవడము గుణాఢ్యుని కలవాటే! కనక అంత మాత్రంచేత ఆయన హృదయం కలతదేరినదని నందివర్మకు నమ్మకంకలగలేదు.

“చక్రవర్తికేమీ భ్రమప్రమాదాలు లేవు గాని, నిన్నే ఇంకా అవి పట్టుకొని పీడించడం మానలేదు.” అన్నాడు గుణాఢ్యుడింకా కొంచెం నవ్వుముఖంతోనే.

“పోనీ! అంతమాత్రంచేత మనకువచ్చిన తలవంపేమీ లేదుగదా! కొలువుకూటంలో జరిగిన కూటతంత్రం పదిమంది నోళ్లలోను పడకపోతుందా? పదిమంది విద్వాంసులకు నిజానిజాలు తెలియకపోతాయా?” అన్నాడు నందివర్మ ఎంతో ధీమాగా.

“తెలిస్తేమాత్రం?”

“చక్రవర్తికది పెద్ద అప్రతిష్ఠకాదా?”

“ఈ ప్రతిష్ఠాననగరంలో ఇలాంటి అప్రతి

పి. గణపతి శాస్త్రి

ష్కరమైన వ్యవహారాలెన్నెన్నో సాగాయి ....దానికేమిగాని రేపు మాఘ పౌర్ణమినాటికి మనమంతా వింధ్యవాసినీ దేవి సన్నిధికి వెళ్ళిపోతున్నాము తెలిసిందా?" అన్నాడు గుణాఢ్యుడు తీవ్రంగా.

"అంటే?" అని నందివర్మ నిర్ఘాంతపోయాడా విషయం పూర్తిగా అవగాహన కాక "అంటే ఏమీ లేదు, ఆనాటితో మనకీ, ఈ మహానగరానికీ ఋణం తీరిపోయినదన్నమాట నేనీ మహామాత్య భారమిక నా నెత్తిమీద పెట్టుకోదలుచుకోలేదు!"

"అంతటి మహాపదవి విసర్జించి వెయ్యవలసినంత అవసరమేమివచ్చింది? మీ శపథానికీ దీనికీ సంబంధమేమీ లేదే?" అన్నాడు నందివర్మ కొంచెం సంకోచిస్తూ

"ఉన్నా సరే? లేకపోయినా సరే! నేనీ దురహంకారపూరితులైన ప్రభువుల సన్నిధి నికనీ నీచదాస్యం చెయ్యదలుచుకోలేదు! ఇక ఈ విషయంలో ఎవరితోను సంప్రతించ దలుచుకోలేదు." అన్నాడు గుణాఢ్యుడెంతో చిరాకుగా.

గుణాఢ్యుడంతటి దృఢనిశ్చయానికి వచ్చివేసిన తరవాత మరి ఆయననిక ఎవరు కదపలేరని నందివర్మకు తెలియకపోలేదు అయినా సాహసించి నెమ్మదిగా నసిగాడు:

"అయితే ఇంతటి వార్ధక్యంలో—"

"ఇలాంటి ప్రభువుల సేవ చెయ్యడంకన్న అడవిలో కాయాకసరు ఏరుకుతినడమే మేలు!" అన్నాడు గుణాఢ్యుడింకా కొంచెం ఘుమఘుమ లాడుతూ

ఇక ఆపైన ప్రసంగిస్తే ఆచార్యుడింకా మండిపడిపోవడం తప్ప వేరే ప్రయోజనమేమీ ఉండదని నందివర్మ గ్రహించి వేశాడు

గుణాఢ్యామాత్యునికి కలిగిన పుత్రికలయిదుగురికి వివాహాలై అత్తవారిళ్ళకు వెళ్ళిపోయారు. ఇక మిగిలిన కుమారులిద్దరు బాగా పసివారు పైగా గుణాఢ్యుని వార్ధక్యం కూడా బాగా ముదిరిపోయింది. అలాంటి సమయంలో వింధ్యాటవికి వెళ్ళి అరణ్యవాసం చెయ్యడమే చాలా క్లేశసాధ్యమైన పని ఆపైన తపశ్చర్య మరింత దుష్కరం. చాలా కాలంనించీ భాగ్యభోగాలు కలవాటుపడిన వారవన్నీ ఒక్కసారిగా విడిచి అరణ్యవాసం చెయ్యడమంటే మాటలతో పనిగాదు

నందివర్మతోబాటు గుణాఢ్యునిధర్మపత్నికూడా అతనికనేక విధాలుగా చెప్పిచూచింది మహామాత్య పదవి నిర్వహించడానికంగీకరించని పక్షంలో ప్రతిష్ఠాన నగరంలోనే నివసిస్తూ గోదావరీ తీరంలో తపశ్చర్యనుపక్రమించవచ్చుననీ, ఆ వార్ధక్యంలో అరణ్యవాసం అత్యంత దుష్కరమనీ అనేక విధాలుగా చెప్పిచూచింది. ఎంత చెప్పినా గుణాఢ్యుడు తన పట్టు విడవలేదు. రాజులకు, రారాజులకు, దూర దూరంగా తొలగిపోయితీరాలని పట్టుపట్టాడు. అటుపిమ్మట ఆమె మరి మాట్లాడలేదు. అతని అభీష్ట ప్రకారం అరణ్యవాసానికవసరమైన ప్రయాణ సన్నాహాలు చేయించింది.

అనంతరం కొన్నాళ్లకు గుణాఢ్యుడు చక్రవర్తిని సందర్శించి ఆయనకు తన సంకల్పం తెలియజేశాడు.

చక్రవర్తి గీర్వాణ భాషాభ్యాస వ్యవహారం ఇంతవరకు ముదురుతుందని ముందెన్నడు ఊహించలేదు గుణాఢ్యుడు తన శపథం ప్రకారం కవితా వ్యాసంగంలో సంస్కృత ప్రాకృతాలు విసర్జించవచ్చుననీ, కాకపోతే మహామాత్యపదవికి కూడా తిలోదకాలిచ్చి ప్రతిష్ఠాననగరంలోనే కాలక్షేపం చేస్తూ ఉండవచ్చుననీ అనుకొన్నాడు. కాని ఆయన కేవలం వానప్రస్థాశ్రమ పద్ధతి అవలంబింపగలడనీ, వింధ్యాటవిలో అరణ్యవాసం చెయ్యగలడనీ కలలోనైనా ఊహించి ఉండలేదు.

అయినా పైపైకతి మర్యాదగా గుణాఢ్యునివంటి విద్యావయోవృద్ధుల సదుపదేశాలు ఆంధ్ర శాతవాహన సామ్రాజ్యనిర్వహణ కత్యంతావశ్యకాలనీ, ఒకవేళ వార్ధక్యంవల్ల మహామాత్యపదవి నిర్వహించడానికంగీకరించకపోయిన పక్షంలో ప్రతిష్ఠాననగరంలోనైనా నివసించడానికంగీకరించవలసిందనీ అనేక విధాలుగా బతిమాలుకొన్నాడు. గుణాఢ్యుడంతకన్నా మర్యాదగా ప్రత్యుత్తరం ఇచ్చాడు. ఆ వార్ధక్యంలోనైనా వింధ్యవాసినీ దేవి చరణ సన్నిధిని తపశ్చర్యకంగీకరించవలసినదనీ తన కోరిక మన్నించవలసినదనీ పదేపదే ప్రార్థించాడు.

మహామాత్యుడంతగా ప్రార్థిస్తున్నప్పుడు చక్రవర్తికిక అతని ప్రార్థన అంగీకరించక తప్పలేదు

ఆమరునాడే గుణాఢ్యుడు తన ధవంతి, మహామాత్యసంపత్తి అంతా ప్రతిష్ఠాన నగర శ్రేష్ఠి శ్రేణికి తెగనమ్మివేసి ఆ మహాధనరాసులన్నీ దేవాయతనాలకు, విద్వాంసులకు, కవీశ్వరులకు, యాచకులకు, దీనులకు పంచిపెట్టించాడు కేవలం వానప్రస్థాశ్రమం స్వీకరించలేదుగాని అదే వ్రతం అవలంబించినట్టుగా కట్టుబట్టలతో వింధ్యాటవికి వెళ్ళిపోయాడు.


బారులుతీర్చి నిలబడిన ప్రతిష్ఠాన నగర పౌరులతని హఠాన్నిర్గమనానికెంతో ఆశ్చర్యపడ్డారు.

శర్వవర్మ మూలంగానే ఆ వృద్ధ మహామాత్యునికంతటి విపత్తి, విరక్తి కలిగాయని కొందరు పౌరులతన్ని దుయ్యబట్టారు.

మరికొందరు దీనికంతటికీ చక్రవర్తే మూలకారణమనీ, ఆయనవల్లనే ఇంతింత విడ్డూరాలు పుట్టుకొస్తున్నాయనీ, రాజా తలచుకొంటే దెబ్బలకు కొదవా అనీ అన్నారు.

## ౧౦

వింధ్యవాసినీ దేవాలయం వింధ్యాటవీ మధ్యభాగంలోనే ఉంది అయినా అది అంతగా సాంద్రారణ్యప్రదేశం కాదు. తీర్థయాత్రాపరు లక్కడికి కోకొల్లలుగా రాకపోకలు సాగిస్తూంటారు అందువల్ల ఆ దేవాలయ పరిసరాలలో ఒక చిన్న



ఒక రాణికి
కిరీట ధారణ
ఒకటేసారి


కాని...
ఓ అందాల రాణీ! ఏ వైతే, ఏ ఏసిల కోమల దీర్ఘకేశాళితో రోజుకొక రీతిని అనుదినం మూర్ధాభిషిక్తురాలవుతున్నావు. శ్రీవిస్ ఆమ్లా తైలము-అమూల్య మూలికలతో, అత్యుత్తమ వస్తు విశేషాలతో, నవకోమల పరిమళ మిళితమై, ఆయుర్వేద పద్ధతిని తయారు చేయబడిన అమోఘ కేశపోషక రాజము. అందాలరాణుల కొరదగిన అత్యుత్తమ అలంకరణ విశేషము.

శ్రీవిస్ - ఆమ్లా
హెయిర్ ఆయిల్



- తలవెంట్రుకలను పెంచునది.
- తలవెంట్రుకలు రాలుట ఆపునది.
- చుండును తొలగించునది.
- మృదుత్వం కాంతి ఇచ్చునది.
- చల్లదనం హాయిని కలుగజేయునది.
- కోమల పరిమళ మిళితమైనది.

తయారిక.
శ్రీవిస్-పర్ఫ్యూమరీ వర్క్స్. మదరాసు-1.



ఏరువాక సాగాలోయ్!

ఫొటో—శ్రీపాద వెంకన్న.

## ★ గీర్వాణ భాషాభ్యాసం ★

గ్రామం కూడా పెరిగింది అయితే ఆ గ్రామం సమీపంలో ఎటుచూచినా వింధ్యారణ్యమే. నలుగురైదుగురు దేవాలయార్చకుల కుటుంబాలు తపోనిరతులైన పదిమంది బ్రాహ్మణుల కుటుంబాలు తప్ప, ఆ గ్రామంలో మిగిలినవన్నీ ఆటవికులకు సంబంధించినవే

గుణాఢ్యుడా గ్రామానికనతిదూరంలో అరణ్యసమీపంలోనే తన కుటీరం నిర్మించుకొన్నాడు. వింధ్యవాసినీ చరణసన్నిధిని స్థిరనివాసంకోసమే మహామాత్యుడక్కడికి విచ్చేశాడన్న వార ఆ గ్రామంలో అందరికీ తెలిసిపోయింది వారందరు ఎంతో భక్తిశ్రద్ధలతో అతని సుఖవసతికి తగిన సదుపాయాలన్నీ ఏర్పాటు చేశారు. అయినా అతడెంతో కాలంవారి ఆతిథ్య మర్యాదలు స్వీకరించ దలుచుకోలేదు. స్వయంగా సేద్యం సాగించి తన కుటుంబం పోషించుకోవాలని నిశ్చయించుకొన్నాడు

కుటీర ప్రాంగణంలో దర్భాసనం మీద మేను వాల్చి వింధ్యవాసినీ దేవాలయ శిఖర సువర్ణకలశంతిలకిస్తూంటే గుణాఢ్యునికేవేవో దివ్యలోకాలలో విహరిస్తున్నట్టనిపించింది

ప్రాతఃకాల సూర్యకాంతులలో ఆ దేవాలయ శిఖర స్వర్ణకలశం హేమసరోవరంలో వికసించే పైడి తామరపువ్వులా భాసించింది ఒక్కొక్కప్పుడా దేవాలయం అతనికి శిశిరహిమావగుంఠనంతో సాక్షాత్కరించిన వింధ్యవాసినీ దేవతలాగే స్ఫురించేది

గుణాఢ్యుడా ఆనందతన్మయతలో మునిగి బాహ్య ప్రపంచమే విస్మరించేవాడు.

"నా జీవనం అంతా దురహంకార పూరితులయిన దుష్టదక్షిణాపథ రాజన్యుల దాస్యభారంలో కుంగి భంగపడిపోయింది! ఆహా! రాత్రాలా దుర్భర దాస్యంలోపడి వింధ్యవాసినీదేవి అడుగుదామరలే విస్మరించాను సంకల్పించిన మహాకావ్యాలన్నీ స్వప్నాలలోనే అంతరించి పోయాయి! ఎంతటి భీమ ప్రమాదాలలో పడిపోయాను!

అని అనేక విధాలుగా మథనపడేవాడు

క్రమంగా శిశిరం గడిచి చైత్రం ప్రవేశించే సరికి గుణాఢ్యుని జీవితము, హృదయము కొంచెం కుదుటబడ్డాయి అతనితోబాటతని కుటుంబంలోని వారంతా ఆ అరణ్య జీవనానికలవాటు పడ్డారు గుణదేవనందిదత్తులిద్దరు గాఢ జరాభారంలో ఆ చార్యునికేవిధమైన లోపమురాకుండా అతిజాగ్రత్తగా కంటికి రెప్పలా కాపాడుతూ, ఎంతో భక్తి శ్రద్ధలతో శుశ్రూష చేశారు

క్రమ క్రమంగా గుణాఢ్యుని హృదయం తిరిగి కవితావ్యాసంగంలో పడింది ప్రాతఃకాలం అంతా వింధ్యవాసినీ చరణ సన్నిధిని

గాథ తపశ్చర్యతోనే గడిచిపోయేది. మధ్యాహ్నం కొంచెం విశ్రమించిన పిమ్మట గుణాఢ్యుని మహాకావ్య వ్యాసంగం ప్రారంభమయ్యేది.

అతడెంతో కాలంనించి బృహత్కథా మహాకావ్యం రచించవలెనని సంకల్పించాడు ఇన్నాళ్ళనించీ ఆ సంకల్పాని కంకురార్పణ కూడా జరగలేదుగాని చైత్రమాసంలో అది చిగిరించి మొగ్గతొడిగింది.

గుణదేవ నందివర్మ లిద్దరు అతని ముఖతః ఆ సుధారా ప్రవాహంలో అవతరింపబోయే బృహత్కథా గంగావాహినికి భగీరథులై నిలిచారు. భూర్జ పత్రాలలో ఆ కథ అంతా లిఖిస్తే తమ జన్మ ధన్యమైపోగలదని భావించారు.

చిత్రచిత్రమైన దేవమానవ గంధర్వగాథలతో విలసిల్లే ఆ మహాకావ్యం గీర్వాణ వాణిలో అవతరిస్తే అది వాల్మీకి వ్యాసమహర్షుల మహాకీర్తికూడా కించపరగలదనీ ప్రపంచంలో అంతటా అజరామరమై వర్ధిల్లగలదనీ మొట్టమొదటగా నందివర్మ గుణసేను లిద్దరు అనుకొన్నారు అయితే ఆవిషయం ఆచార్యుని ఎదుట ప్రసంగించడాని కెవరికీ సాహసం కలగలేదు.

కాని నందివర్మ మహాకావ్య ప్రారంభ సమయంలో ఆమాట ఆచార్యుని ఎదట ఎత్తకుండా ఉండలేకపోయాడు. దానితో గుణాఢ్యు డతనిపై విరుచుకు పడ్డాడు:

"ఏమైనా సరే! నేను నాఘోరశపథం విసర్జించేది లేదు! సంస్కృత శౌరసేనీ మాగధీ ప్రాకృతాలు రాజాధముల ప్రాపకంలో పడి భ్రష్టమై పోయాయి! నేనిక ఆ అధమాధముల ఆప్యాయతకోసం కవితా వ్యాసంగం చెయ్యదలుచుకోలేదు అమాయికులైన ఆటవిక జనం అభినందన కోసమే నా మహాకావ్యం రచించవలెనని సంకల్పించాను అందువల్లనే అమాయికులైన ఆ ఆటవికుల పైశాచీ ప్రాకృతంలోనే నా బృహత్కథా మహాకావ్య రచన కుపక్రమిస్తున్నాను!"

ఆచార్యు డీవిధంగా మండిపడిన తరవాత నందివర్మ కిక ఊపిరాడలేదు.

ఆటుపిమ్మట ఒక శుభముహూర్తంలో బృహత్కథా మహాకావ్య రచన ప్రారంభమై శరవేగంతో సాగిపోయింది

నందివర్మ గుణసేను లిద్దరు అతని ముఖతః అనర్గళ ఝరివేగంతో సాగిపోయే బృహత్కథా కవితావాహినీ గాథలు వెనువెంటనే భూర్జ పత్రాలపై లిఖించడానికికూడా అల్లల్లాడిపోయారు!

క్రమక్రమంగా నిసర్గసుందర ప్రకృతి పరిసరాలలోను, వింధ్య వాసినీచరణసాన్నిధ్యం లోను, గుణాఢ్యుని హృదయ శరీరాలలో అపూర్వమైన యౌవనోత్సాహాలంకురించి వేయివిధాలుగా విజృంభించాయి

అలాగ ఒక సంవత్సరం గడిచిపోయేసరికి గుణాఢ్యుని బృహత్కథలో 6 లక్షల శ్లోకాల గ్రంథం నిర్విఘ్నంగా కొనసాగిపోయింది. ఇక మిగిలినది ఒక లక్ష గ్రంథం మాత్రమే

అప్పటికప్పుడే ఆటవికులందరు ఆ గాథలు గానం చెయ్యడం మొదలు పెట్టారు వింధ్య పర్వతారణ్యాలలో ప్రతిధ్వనించే ఆ గాథా సంగీతం వింటూంటే గుణాఢ్యమహాకవి హృదయం ఉత్సాహానందాలతో ఉరకలు వేసింది

"అమాయికులయిన ఆటవికులానందించి గానం చేసినదే మహాకవిత! అహంభావ పూరితులయిన మహారాజుల ఆస్థానాలలో గీర్వాణ కవిత కేవలం గణికగా మారి భ్రష్టమైపోయింది!"

అని గుణాఢ్యు డొకనాడు నందివర్మతో అన్నాడు.

"మీరన్నది నిజమే! అయితే "విరాశ్రయా న శోభంతే కవితా వనితా లతా" అని పెద్దలంటారు గదా! రాజాశ్రయం లేనిదే కవిత పదిమంది విద్వాంసుల నోళ్ళలోను పడదు గదా! అమాయికులయిన ఆటవికు లేవో వెర్రిమొర్రిగా పాడితే మాత్రం ప్రయోజన మేమిటి?" అన్నాడు నందివర్మ

మీ ప్రతిష్ఠ ప్రతిష్ఠాన నగరంలో అంతటా మారుమోగిపోతున్నదట!" అన్నాడు గుణసేనుడు

"నీకెలాగ తెలిసింది?" అని ప్రశ్నించాడు గుణాఢ్యుడు

గుణసేనుడు తనకథ ప్రారంభించాడు

"మన ఆటవికులలో కొంతమంది ప్రతిదినము హాలసాతవాహన చక్రవర్తికి అడవి పందిమాంసం కానుకగా తీసుకుపోతూంటారట ఒకనాడు చక్రవర్తి కామాంసం రుచించక దానికి కారణమేమని ప్రశ్నించారట దానిపైన మహానసాధికారులందరు మహాప్రభూ! ఆటవికులందరు అహోరాత్రాలు గుణాఢ్యమహాకవి గాథలుపాడుకుంటూ ఆ తన్మయతలోపడి తిన్నగా వేటాడడం కూడా మానివేశారట! అని సమాధానం చెప్పారట!" అన్నాడు

ఆ ప్రత్యుత్తరంవిని గుణాఢ్యుడొక్కసారిగా విరగబడినవ్వాడు!

ఒకనాడు చక్రవర్తికా అడివిపందిమాంసం అంతగా రుచించదనిమాట వాస్తవమే! అయితే మహానసాధికారులు వంటలో ఏర్పడినతమతప్పిదం తప్పించుకోడానికని అదంతా ఆటవికుల నెత్తిమీదకి తోసివేశారు. ఆటవికుల కొక్కొక్కనాడు బాగా బలిసిన అడివి పందిమాంసం దొరకకపోవడంకూడా జరుగుతూనేఉంటుంది. వెంటనే వారంతా తమ మీదపడిన ఆ తప్పిదం అంతా గుణాఢ్యుని కావ్యగానం మీదికి తోసివేశారు. ఏమైనా ఇకముందలాంటి అపరాధం జరగకుండా జాగరూకత వహించగలమని చెంపలు వేసుకొన్నారు. ఆటవికులతప్పిదానికనేక కారణాలున్నా గుణాఢ్యుని గాథాగాన తన్మయతకూడా ఒక చిన్న కారణమే అయితే హఠాత్తుగా తమపైన పడిన ఆ అపరాధం తప్పించుకోవడాని కమాయికంగా వారా కారణం పేర్కొన్నారు!

క్రమక్రమంగా గుణాఢ్యుని మహాకావ్య కీర్తి ప్రతిష్ఠాన నగరంలోను, దక్షిణాపథ విద్వాంసులలోను బాగా వ్యాప్తిచెందింది.

గుణాఢ్యుని అరణ్య ప్రవేశం జరిగిన పిమ్మట ఇంచుమించుగా ఒక సంవత్సరం వరకు శర్వవర్మ కుండెమీద చెయ్యివేసుకొని హాయిగా నిద్రపోయాడు.

గుణాఢ్యుని అనంతరం చక్రవర్తి శర్వవర్మనే మహామాత్య పదవిలో ప్రతిష్ఠించాడు.

అప్పటినించీ శర్వవర్మామాత్యుని ఆజ్ఞ ప్రతిష్ఠాన నగరంలోనేకాక దక్షిణాపథంలో అంతటా అప్రతిహతంగా సాగిపోయింది. ఈలోగా చక్రవర్తికంకొక అదృష్టంకూడా కలిసివచ్చింది. క్రమంగా కొన్నాళ్ళకు లీలావతీదేవికి కూడా ఒక మగశిశువు కలిగాడు.

ఆ కుమారుడు కలగగానే చక్రవర్తికా శిశువుకే యౌవరాజ్య పట్టం కట్టబెట్టవలెననే అభిలాష అంకురించింది. దానికి మలయవతీదేవి కుమారుని అనారోగ్యంకూడా తోడుపడింది. ఆమె లీలావతి తన గీర్వాణ భాషా శిక్షణకు గురుదక్షిణగా తన కుమారునికి యౌవరాజ్యాభిషేకం చెయ్యవలసిందని పట్టుపట్టింది. కుమారుడు యువసార్వభౌముడైనప్పుడు జనని కెలాగైనా పట్టమహిషీ గౌరవం తప్పదు గదా! కనకనే లీలావతి ఆ విషయంలో అంత పట్టుపట్టింది

చక్రవర్తికాపరిస్థితులలో లీలావతి కుమారునికి పట్టంకట్టక తప్పలేదు ఆమె పట్టమహిషి అయిన తరవాత స్వీయ ప్రతిభా చాకచక్యంవల్ల లీలావతీ వివాహానికి కారణభూతుడయిన శర్వవర్మా మాత్యుని గౌరవం మరింత పెరిగింది

అంతవరకు శర్వవర్మపట్టినదంతా బంగారమే అయిందిగాని గుణాఢ్యుని మహాకావ్య ప్రతిష్ఠ ప్రతిష్ఠాన నగరంలో వ్యాపించినకొద్దీ శర్వవర్మ హృదయంలో కొంచెం అలజడి ప్రారంభమైనది.

దానికింకొకటి కూడా తోడుపడింది. లీలావతికి పట్టమహిషీ గౌరవం లభించిన తరవాత మలయవతి ఇక ఆ అంతఃపురంలో

(54-వ పేజీ చూడండి)

# తిమ్మరుసు

(50-వ పేజీ తరువాయి)

బాలుడు రాజముద్రను స్వీకరించ గల డనుకున్నాడు. రాజముద్రను కంబళీలు త్రొక్కక స్వీకరించ మన్నాడు. ఒక క్షణం శూన్యంలోనికి దృష్టి ప్రసరించి బాలుడు గదిని చేరి ఒక్కొక్క కంబళి చుట్టచుట్టి రాజముద్రను పట్టుకుని, తిరిగి వచ్చునపుడు ఒక్కొక్క చుట్ట విప్పి వచ్చాడు. ఆస్థానపండిత పామరులు ఆశ్చర్యమొందారు. రాజు మేరువు పర్వతం లభించినంత ఆనందం పొందాడు. "ఇటువంటి శిష్యులను తయారుచేయండ"ని రాజు ఉపాధ్యాయునికో అగ్రహారం బహుమతిగా యిచ్చాడు. ఆ బాలుడే మంత్రిపదవి స్వీకరించాడు. ఆ బాలు డెవరో తెలుసా? మహాంధ్ర సామ్రాజ్య రథసారథి తిమ్మరుసు. ఆ రాజు గర్భము నుదయించినవాడే మన శ్రీకృష్ణదేవరాయలు. ★

# గీర్వాణ భాషాభ్యాసం

(11-వ పేజీ తరువాయి)

నిలువలేకపోయింది. ఒకమారు పుట్టింటివారిని సందర్శించవలెననే మిషతో తన కుమారుని వెంటబెట్టుకొని భరుకచ్ఛదేశ రాజధానికి ప్రయాణమై వెళ్ళిపోయింది.

మలయవతి పుట్టింటికి వెళ్ళిపోగానే ఆ నింద అంతా ఒక్కసారిగా శర్వవర్మ తలపై విరుచుకుపడింది. ప్రతిష్ఠానగర పౌరులందరు గుణాఢ్యుని అరణ్యవాసానికీ, మలయవతి నిర్గమనానికీ శర్వవర్మామాత్యుని కుతంత్రాలే కారణమని అతని ననేకవిధాలుగా దుయ్యబట్టారు. కొందరింకా లోతుగా ఆలోచించి వీటన్నింటికీ చక్రవర్తే కారణమన్నారు. ఆంధ్ర శాతవాహన సామ్రాజ్యంలో అధర్మం పెరిగిపోతున్నదనీ అలాంటి విడ్డూరాలెన్నడూ కనీవినీ ఎరగమనీ అన్నారు.

గుణాఢ్యుని ప్రతిజ్ఞతో పాటు చక్రవర్తి శర్వవర్మామాత్యులపై పౌరులు చేసే నిందారోపణలు, ఈసడింపులు కూడా బాగా పెచ్చుపెరిగిపోయాయి. క్రమక్రమంగా అవన్నీ చక్రవర్తిదాకా వెళ్ళిపోయాయి.

ప్రతిష్ఠాన నగరంలో శర్వవర్మ ప్రతిష్ఠ అంతా క్రమక్రమంగా అప్రతిష్ఠ పాలైపోయింది.

శర్వవర్మ ఒకనాటి రాత్రి ఆవిషయంలో బాగా మథనపడి "పుట్టింటికి వెళ్ళినా పట్టపురాణి, అడవులుపట్టిపోయినా మహామాత్యుడు ఇంకా నాపైన పగసాధిస్తూనే ఉన్నారు!" అనుకొన్నాడు. ఆరాత్రి అంతా అతనికి తిన్నగా నిద్రపట్టనేలేదు. —సశేషం.

# ఆషాఢ తగూ

(12 వ-పేజీ తరువాయి)

అరె! ఎప్పుడొచ్చారు? వచ్చినట్టు శ్రీమణి తనతో చెప్పనైనా లేదే! అయినా ఏ సంగతీ నా తను చెప్పనిస్తేకదా! కోపంతో వచ్చి పడుకొన్నాడాయె. మాట్లాడటానికి వస్తే గైగై చెప్పాడు.

వంటింట్లోంచి మాటలు వినిపిస్తున్నాయి. తాను ఇంకా ఇంటికి రాలేదా అని మామగారు అడుగుతున్నారు. వచ్చి గదిలో పడుకున్నారు నాన్నా అంటూంది మణి. ఇక గోపాలం తప్పని సరిగా లేచి హాల్లోకి వస్తూన్నాడు. అప్పుడే మామగారు కూడా వంటింట్లోంచి వస్తున్నారు. ఇద్దరూ రేడియో దగ్గరే రెండు కుర్చీల్లో కూర్చున్నారు.

"రేడియో ఎలాగుందోయి?" అని మామగారే ప్రసంగం ఎత్తారు కుశల ప్రశ్నలు ముగిశాక.

రేడియో మాట ఎత్తే సరికి గోపాలానికి అభిమానం మళ్ళీ తలెత్తింది. "ముచ్చటగా ఉంది" అని ముక్తసరిగా జవాబిచ్చాడు.

"మీ కాలేజీలో కృష్ణమూర్తి అని ఒక లెక్చరరు ఉన్నాడట కాదూ, అతని అన్నగారి స్టోర్సులోనే ఇది తీసికొన్నది. నీతో కూడా పరిచయమేనని చెప్పాడు. చాలా మంచి పెద్దమనిషి, మర్యాదస్థుడూనూ"

"ఓహో అలాగా" అని ఊరుకున్నాడు గోపాలం. కూతురిగారి ప్లాను నెరవేరడానికి తండ్రిగారే పన్న మాట సాయం చేసింది.

"కొత్తల్లుడికి పెండ్లయిన సంవత్సరము ఆషాఢతగూ అని ఇస్తారు ఒక ప్రెజంటు. నాకు ఇది తెస్తే బాగుంటుందని తోచి తీసుకొచ్చాను. నీ మనసుకు నచ్చుతే నాకదే సంతోషం నాయనా'' అంటూ అలుడి ముఖంలోకి ఉత్సుకతతో చూశారు మామగారు.

ఇంతలో, లోపల్నుంచి హాలుగుమ్మంలో నుంచుని నవ్వుతున్న శ్రీమణివైపు చూసి, మామగారన్న సంగతే మరిచిపోయి, గోపాలం నవ్వాపుకోలేక పక్కరించేశాడు. ముసలాయన తెల్లబోతూ కూతురు ముఖం అల్లుడి ముఖం చూసి, సంగతి తెలీకపోయినా వాళ్ళతో పాటు నవ్వేశాడు. ★

## "కాబట్టి నీ ఓటు నాకే"

ఎన్నికల ప్రచారం జరుగుతోంది. అభ్యర్థి పెద్ద ఉపన్యాస మిచ్చి, "మీ ఓటు నాకే" అంటూ ముగించాడు.

"నువ్వు దేముడివైనా సరే నా ఓటు నీకివ్వను" అన్నాడు శ్రోతలలో ఒక పెంకె ఘటం.

"నేను దేముడినే అయితే, నా నియోజకవర్గంలో అసలు నీకు చోటుండదు" అన్నాడు అభ్యర్థి.

విచిత్ర వ్యక్తి
మూలం: మార్క్ ట్వేన్
అనువాదం: నండూరి రామమోహనరావు
వెల రూ. 1-8-0
పోస్టు ఖర్చులు ప్రత్యేకం
ఆంధ్ర గ్రంధమాల, మద్రాసు -1.

# గీర్వాణ భాషాభ్యాసం

## ప్రాచీన గాథాలహరి

౧౧

(గత సంచిక తరువాయి)

అటు పిమ్మట ఇంకొక ఆరుమాసాలకాలం గడిచి పోయేసరికి గుణాఢ్యుని బృహత్కథామహాకావ్య రచన సమాప్తమై పోయింది. ఆ ఆరుమాసాలలోను గుణాఢ్యుడు మరి ఒక లక్ష శ్లోకాల గ్రంథం రచించాడు. మొత్తంమీద బృహత్కథ అంతా ఏడు లక్షల శ్లోకాల మహాకావ్యంగా అవతరించింది.

"వ్యాసమహర్షి మహాభారతం దీని ముందెక దిగదుడుపే! ఎన్నెన్ని రోమహర్షణ ఘట్టాలు! ఒక మహాగాథలో ఇంకొకకథ చొప్పున ఎన్నెన్ని చిత్రవిచిత్రమైన చరిత్రలు దొర్లిపోయాయి! ఎన్నెన్ని దేవమానవ గంధర్వ గాథలు!"

అని నందివర్మ ఆ మహాకావ్య రచనకెంతైనా మురిసిపోయాడు. కాని అరణ్యంలో శబరులు మొదలైన ఆటవికులా కావ్యగాథా గానం చేసినంత మాత్రాన ప్రయోజనమేమీ లేదనీ తాను లిఖించిన మాతృకననుసరించి కరపరంపరగా ఎన్నెన్నో ప్రతికలావిర్భవించాలనీ, ప్రతిష్ఠాననగర విద్వాంసు లందరు స్వయంగా ఆ మహాకావ్య ప్రతికలు చదివి హర్షించాలనీ అనుకొన్నాడు.

అయితే ఇంకా కొన్ని ప్రతులు వ్రాయించడానికి హాల చక్రవర్తి ఆదరం అత్యంతావశ్యమని అతనికి తోచింది. లేకపోతే బృహత్కథ ఆటవికుల గేయరూపం కొంతకాలం నిలబడి ఆపైన క్రమక్రమంగా ఖిలమై నశించి పోగలదని భయంవేసింది.

కాని గుణాఢ్యుడు హాల చక్రవర్తి మాట పొత్తిగా చెవికెక్కనియ్యడం లేదు. అందుచేత ఆ విషయం ఆయన దగ్గర ప్రస్తావించి ప్రయోజనం లేదు. అయితే మరి గత్యంతరం?

నందివర్మకేమీ పాలుపోక ఒకనాడా విషయం గుణసేనునితో ప్రస్తావించాడు.

గుణసేనునికి కూడా కొంత కాలానికా మహాగ్రంథం ఖిలమై పోగలదని భయంవేసింది. కాని ఆ విషయంలో హాల శాతవాహన చక్రవర్తి ఆదరం అర్థించడం అతనికేమీ నచ్చలేదు.

"నేను కూడా చక్రవర్తి సాహాయ్యం అర్థించ దలుచుకోలేదు. ఒకసారి ఆయన సమక్షంలో ఆమహాకావ్య ప్రశస్తినిగురించి ప్రసంగిస్తాను. ఆ గ్రంథంలో కొన్ని ఘట్టాలాయనకు స్వయంగాచదివి వినిపిస్తాను. ఏది ఏమైనా చక్రవర్తి ప్రాకృత కవితాభిమానులు గదా!

నూతనంగా పైశాచీ ప్రాకృతంలో అవతరించిన బృహత్కథ విని చక్రవర్తి ఎంతైనా ఆనందిస్తారనే అనుకొంటున్నాను. ఆయన ఆనందిస్తే గ్రంథవ్యాప్తి కేదైనా సదుపాయం చెయ్యకుండా ఉంటారా?" అన్నాడు. "ఇది ఆచార్యునికి తెలిస్తే వ్యవహారం చాలా విషమిస్తుందేమో!" అన్నాడు గుణసేనుడు.

"ఆయనకు తెలియకుండా నేనీ కార్యం సానుకూలపరుచుకొని వస్తాను గదా!" అన్నాడు నందివర్మ.

"తీరా పోనీ చక్రవర్తి ఆదరణ అంటే ఆచార్యులంగీకరించకపోతేనో!"

"అంతవరకు వచ్చిన తరువాత ఆయన మాత్రం కాదంటారా? అది నేను చూసుకుంటానులే!" అన్నాడు నందివర్మ.

ఆచార్యుడు వింధ్యవాసిని సన్నిధికి వెళ్ళిపోయినప్పటినుంచీ చక్రవర్తికావిషయంలో బాగా పశ్చాత్తాపం కలిగిందని నందివర్మకు కొంచెం మాచాయగా తెలిసింది. అందుచేతనే చక్రవర్తిసమక్షంలో బృహత్కథను గురించి ప్రసంగించడంవల్ల తాను తలపెట్టిన కార్యం సానుకూలపడవచ్చునని అనుకొన్నాడు. అదీగాక కాలం గడిచిన కొద్దీ గుణాఢ్యునికి చక్రవర్తిపై కలిగిన క్రోధంకూడా కొంతవరకు ఉపశమించింది. ఆ కారణాలన్నిటివల్ల తన సంకల్పం నెరవేరవచ్చునని బృహత్కథ బాగా వ్యాప్తి పొందవచ్చునని నందివర్మకు ధైర్యం కలిగింది.

తరవాత ఒకనాడతడాచార్యునికి తెలియకుండానే ప్రతిష్ఠానగరం వెళ్ళిపోయాడు. కాని ఎంత ప్రయత్నించినా నందివర్మకు చక్రవర్తిదర్శనం దొరకలేదు. రాజద్వారంలో ప్రతీహారులుకూడా గుణాఢ్యమంత్రి శిష్యుడన్న మాట చెవిని పడగానే ఈసడించి మాట్లాడారు.

ఇక నందివర్మకేమి చెయ్యడానికీ పాలుపోక విదూషకుడు విశ్వంభరశర్మకా విషయం తెలియజేశాడు. విశ్వంభరశర్మకాచార్యునియెడల అఖండమైన భక్తిప్రపత్తులున్నాయనీ అందువల్ల అతడా విషయంలో సాయపడగలడనీ గ్రహించి నందివర్మ అతని ఆవిధంగా సాహాయ్యం అర్థించాడు.

విదూషకుడా ప్రార్థనవిని బాగా దీర్ఘాలోచనలోపడ్డాడు. కొంచెంసేపాలోచించి నందివర్మకేసి చూచి నుంధనగా ఒక చిన్ని చిరునవ్వు చిందించాడు.

"నందీ! చక్రవర్తిసందర్శనం కోసం నీ వింత శ్రమపడనక్కరలేదు. నేనే నిన్ను నావెంటబెట్టుకొని ప్రభు సన్నిధికి తోడుకు పోగలను. కాని ఒక్క మాట! నీ వొక్కసారివెళ్ళి శర్వవర్మామాత్యులనే ఆదర్శనం ఇప్పించవలసిందని ప్రార్థిస్తావా!"

"అబ్బే! అది లాభంలేదు! ఇందులో ఆయన సాయపడతాడా ఏమన్నానా? నేనాయన దగ్గరికి వెళ్ళేదిలేదు!" అన్నాడు నందివర్మ.

"పోనీయనయ్యా! ఆ మాట ఆయన నోటినించేరానీ! ఆపైన నేనున్నానుగా!" అన్నాడు విదూషకుడు.

"అసావాదిత్యో బ్రహ్మ అని ఆ డొంక తిరుగుడు వ్యవహారం ఎందుకు?" అన్నాడు నందివర్మ.

"అదిగో! అదే పరమ ఛాందసం అంటేను! ఎదటి పెద్ద మనిషి ఎందుకు మాట్లాడుతున్నారో కూడా గ్రహించుకోలేరు! మళ్ళీ పెద్ద పెద్ద మహా విద్వాంసులమని విర్రవీగు

పి. గణపతిశాస్త్రి

# ★ గీర్వాణభాషాభ్యాసం ★

లారు!" అన్నాడు విదూషకుడు కొంచెం వెటకారంగా.

"శర్వవర్మామాత్యుల కిదంతా తెలిస్తే వ్యవహారం అంతా పూర్తిగా చెడుతుందేమో!"

"చెడనీ! అసలే నేనున్నానుగా! నీకెందుకు భయం!" అన్నాడు విదూషకుడు.

ఇక నందివర్మ ఏమి చెప్పడానికీ పాలుపోలేదు. వెంటనే శర్వవర్మామాత్యుని భవంతికి వెళ్ళిపోయాడు. మంత్రి నందివర్మను చూడగానే, చాలా చాలా గౌరవించాడు. స్వయంగా తన భవంతిలోనే అతనికి విడిది ఏర్పాటు చేయించాడు. గుణాఢ్యామాత్యుని గురించి ఎన్నెన్నో కుశలప్రశ్నలడిగాడు.

ఆ ధోరణిచూచి నందివర్మ మొట్టమొదటగా తన కన్నులే నమ్మలేక పోయాడు. శర్వవర్మామాత్యులంతటి సత్పురుషులని నా కంతకుముందన్నడు చూచాయగానైనా తెలియలేదే! అని తనలో తానెంతో కించపడ్డాడు.

తరవాత వినయంగా తన అభ్యర్థన శర్వవర్మకు తెలుపుదు చేశాడు. శర్వవర్మ అదంతా ఎంతో ఆప్యాయంగా, అతిశ్రద్ధగా ఆలకించి మెల్లిదిగా బుజగించాడు:

"నాయనా! ప్రభువుల దగ్గర పొందికగా, అతికినట్టుగా మాట్లాడడమనేది మాటలతో పనిగాదు! నీకెందుకా శ్రమ అంతాను! నేనే స్వయంగా ఆ విషయం ప్రభువారికి పూర్వాపరాలతో సహా విశదపరిచి క్షణంలో ఆ వ్యవహారం అంతా సానుకూలపరుచుకొని వస్తానుగదా!"

ఆ భరవసాతో నందివర్మ బ్రహ్మానందభరితుడై ఒక్కమారుగా ఉబ్బి తబ్బిబ్బై పోయాడు!

అటుపిమ్మట నాలుగైదు రోజులదాకా నందివర్మ మళ్లీ ఆ విషయం ప్రసంగించలేదు. అలాగలాగ రోజులు గడిచిపోయినా శర్వవర్మ తిరిగి ఆ ప్రసంగం ఎత్తేధోరణే కనిపించలేదు! ఇక వేచిఉండలేక నందివర్మే శర్వవర్మామాత్యునితో తాను వచ్చినపని ఏమైనదని అడిగాడు. శర్వవర్మ బాగా గాఢాలోచనలో పడ్డాడు.

"అయితే నాయనా! గుణాఢ్యామాత్యులీమధ్యన ఎప్పుడైనా చక్రవర్తిని గురించి భలోక్తులేమైనా విసిరారా?" అన్నాడు.

"ఎందుకలా అడుగుతున్నారు?"

"కొంచెం అవసరమే వచ్చిందిలే! ముందు నేనడిగినదానికి సమాధానం చెప్పు!"

"వారికి భలోక్తులతో పనేముంది! అవి వస్తే చాటంగా వెంటనే విసిరేస్తారే!"

"అదే ప్రస్తుతం మన కొంపముంచింది!"

"ఏమి జరిగింది!"

"కిట్టనివాళ్లెవళ్లో గోరంతలు కొండంతలు చేసి అవన్నీ చక్రవర్తిగారికి మోసుకుపోయారు!"

"చక్రవర్తి ఆ స్థానంలో ఆయన కంత కిట్టనివా రెవరూ లేరే!" అన్నాడు నందివర్మ ఎంతో అమాయకంగా.

"అయ్యో పిచ్చివాడా! ఇక్కడ గోడలు కూడా ఒకరి ఉన్నతిచూచి సహించలేవయ్యా!"

"ఇంతకీ ఏమయింది?"

"కావడానికేముంది? చక్రవర్తి గుణాఢ్య పండితులమాట పొత్తిగా చెవికెక్కనియ్యలేదు!"

"ఏమన్నారు?"

"అనడానికేముంది! అనార్యమైన ఆ పైశాచీభాషలో కావ్య వ్యాసంగమేమిటండీ! అని ఈసడించి కొట్టిపారేశారు."

అమాటవిని నందివర్మ నిలువునా నీరయిపోయాడు. తాను వచ్చినపని అంతా సానుకూలపడిపోయినదని అనుకొన్న అతని కదంతా ఒక పెద్ద పిడుగులా విరుచుకుపడింది.

ఆ తరవాత నందివర్మ ఎంతో మర్యాదగా శర్వవర్మదగ్గర సెలవుతీసుకొని వెంటనే విశ్వంభర శర్మగృహానికి వెళ్ళి జరిగినదంతా అతనికి పూసగుచ్చినటేకరువు పెట్టాడు. విదూషకు డదంతా విని ఒక్కమారుగా విరగబడి నవ్వాడు! నందివర్మ కదేమీ బోధపడలేదు.

"ఎందుకలా నవ్వుతారు?" అన్నాడు ఎంతో మథనపడుతూ.

"ఏమీ లేదు! సరిగా నేననుకున్నట్టే జరిగిపోయింది. అందుకనే నా కంత నవ్వు వచ్చింది!"

నందివర్మ ఆ సమాధానం విని ఎంతైనా ఖిన్నుడైనాడు:

"చివరికి మీకుకూడా ఇదంతా వట్టి పరిహాసంగానే తోచిందన్నమాట!"

"నందీ! మన మహర్షులేమో పరబ్రహ్మమనీ, పరమేశ్వరుడనీ అంటారుగాని ప్రపంచం అంతా నాకొక పెద్ద భలోక్తిగా వట్టి పరిహాసంగా కనిపిస్తూంది! నువ్వేమనుకున్నా సరే! నాకు తోచినదది!"

"మీకేమి! మీ రదృష్టవంతులు! పొద్దస్తమానము హాస్యప్రసంగాలతో కాలక్షేపం చేస్తారు! నే నిప్పుడు రెండిటికీ చెడ్డరేవణ్ణైనాను! అసలే ఆచార్యుల అనుమతిలేకుండా నే నిక్కడికివచ్చాను. ఆపైన చక్రవర్తి అలాగన్నాక తిరిగి ఆచార్యులముఖం చూడడానికి కూడా నాకు భయంగా ఉంది!" అని ఎన్నోవిధాల గుంజాటన పడ్డాడు.

"ఏమీ భయపడనక్కరలేదు! అన్నీ సవ్యంగా నడిచిపోతాయి. నేనున్నానన్నానుగా! నీకెందుకాభయం! వింధ్యవాసినీదేవి ఆలయానికివెళ్లి హాయిగా కళ్లుమూసుకు పడుకో?" అన్నాడు విదూషకు డెంతో ధీమాగా.

అత డావిధంగా ఎందుకు భరవాసా ఇచ్చాడో నందివర్మకు తెలియలేదు. ఎంతగా అడిగినా కారణం చెప్పలేదు. వ్యవహార మేమీ చెయ్యిదాటిపోలేదని మాత్రమే నొక్కినొక్కి చెప్పాడు

అటుతరవాత ఇక చేసేదేమీ లేక నందివర్మ తిరిగి వింధ్యాటవికి వెళ్లిపోయాడు.

—సశేషం.

టామ్‌సాయర్ ప్రపంచయాత్ర

మూలం:

మార్క్ ట్వేన్

వెల రు 2-0-0

తపాలాఖర్చు ప్రత్యేకము

ఆంధ్రగ్రంథమాల - మద్రాసు 1.

# గీర్వాణ భాషాభ్యాసం

(గత సంచిక తరువాయి)

## ౧౨

మలయవతీదేవి పుట్టినింటికి వెళ్ళి అప్పుడే ఆరుమాసాలకాలం గడిచిపోయింది. భరుకచ్ఛ దేశాధిపతి ఆమె జనకుడు. ఆ రోజుల్లో భరుకచ్ఛం ఆంధ్ర సాతవాహన చక్రవర్తులకు లోబడిన రాజ్యమే. మలయవతీదేవికి సహజంగా సంక్రమించిన పట్టమహిషీ గౌరవం మరొకరికి సంక్రమించినదన్నవార్త చెవినిపడగానే ఆమెవైపు రాజబంధువులందరికీ లోలోపల కావేషీలు రాజుకొన్నాయి. అయినా సాతవాహన చక్రవర్తి కెదటనిలబడి అది అన్యాయమని చెప్పడానికెవరికీ సాహసం కలుగలేదు.

ఆ కావేషీలు రాజుకొంటున్న విషయం చల్లచల్లగా సాతవాహన చక్రవర్తి చెవిని పడింది. అదీగాక మలయవతీదేవి అలాగ పుట్టినింటికి వెళ్లి అంతకాలమయినా తిరిగి రాకపోవడం చక్రవర్తికి బొత్తిగా రుచించలేదు. పైగా జ్యేష్ఠకుమారుడు రుగ్ణతతో తీసుకొంటున్న సమయంలోనే ఆమె అలాగ హఠాత్తుగా వెళ్ళిపోవడం అతనికి మరింత బాధకలిగించింది. ఆ పసివాణ్ణి ఒకసారి కళ్లారా చూస్తే తప్ప అతనికి కంటికి కునుకు పటలేదు.

గుణాఢ్యుని అరణ్యగమనంకూడా మలయవతీదేవి పుట్టింటికి వెళ్ళిపోవడానికి కొంతవరకు కారణమే. మహామాత్యుని తాతతండ్రులు భరుకచ్ఛదేశంలో అంతటా మహా వేదవిద్వాంసులని ప్రసిద్ధికెక్కారు. గుణాఢ్యుడాంధ్ర సాతవాహన సామ్రాజ్యానికి మహామాత్యుడైన తరవాతనే మలయవతీదేవి వివాహం జరిగింది. ఆ వివాహం ఎక్కువగా గుణాఢ్యుని ప్రోద్బలం వల్లనే సాధ్యపడింది. అదీగాక గుణాఢ్యుడు ప్రతిష్ఠాన నగరానికి రాకపూర్వం భరుకచ్ఛ దేశాధీశుల కొలువులో కొంతకాలంపాటు మాత్యాధికారం చేపట్టి వారి మన్ననలందుకొన్నాడు.

అందుచేత మలయవతీదేవి గుణాఢ్యుని వనగమనవార్త వినగానే ఒక్కనిట్టూర్పు విడిచిపెట్టింది:

"చిరకాలంనించీ ప్రభువులమన్ననలందుకొన్న గుణాఢ్యులంతటివారికే ఈ ప్రతిష్ఠాన నగరంతో ఋణం తీరిపోయిన తరవాత నావంటివారికిక విలవేముంది?"

అని సేవంతికతో చెప్పి అమరునాడే ఏదో మిషమీద పుట్టింటికి వెళ్లిపోయింది. ఎంతకాలానికీ ఆమె తిరిగి రాకపోయేసరికి సేవంతిక చక్రవర్తితో ఆ విషయం విన్నవించి మలయవతీదేవి పుట్టింటికి వెళ్లిపోవడానికి కది కూడా ఒక ముఖ్యకారణమే అని నొక్కి చెప్పింది.

చక్రవర్తికా విషమ సమస్యలో గుణాఢ్యామాత్యుడు ప్రతిష్ఠాన నగరానికి వచ్చివేయడం అత్యావశ్యమని అనిపించింది. కాని ఆయన మళ్ళీ ప్రతిష్ఠాన నగరానికి వచ్చే మార్గమేమీ గోచరించలేదు. తిరిగీ ఆయనకు మహామాత్య పదవి అప్పగింతపెటడం చక్రవర్తికేమీ రుచించలేదు. అయినా గుణాఢ్యుని పునరాగమనం ప్రస్తుత విషమ సమస్యలో అత్యంతావశ్యకమై కూర్చుంది. ఆయన ప్రతిష్ఠాన నగరానికి మరలివచ్చే పక్షంలో మలయవతీదేవికూడా మళ్ళీ ప్రతిష్ఠాన నగరానికి చేరుకోవచ్చును. అంతేకాక దానివలన హాలసాతవాహన చక్రవర్తి రాజ్యకాలంలో గుణాఢ్యునివంటి మహాకవి అడవులుపట్టి పోయాడనే అపకీర్తి కూడా తొలగిపోతుంది. ఆయా కారణాలన్నిటివల్ల హాలసాతవాహన చక్రవర్తి హృదయంలో ఎలాగైనా తిరిగీ గుణాఢ్యుని ప్రతిష్ఠాన నగరానికి రప్పించవలెననే సంకల్పం బయలుదేరింది. మలయవతి రాక ఆలస్యమయినకొద్దీ గుణాఢ్యుని ప్రతిష్ఠ దిగ్దిగంతాలలో వ్యాపించినకొద్దీ ఆ సంకల్పం మరింత బలపడింది.

ఆదేసమయంలో నందివర్మ ప్రతిష్ఠాన నగరానికి రావడం జరిగిందిగాని రాజద్వార ప్రతీహారులతనిని సింహద్వారానికి సమీపానికికూడా చేరనీయలేదు. విదూషకుడు విశ్వంభరశర్మకు చక్రవర్తి హృదయసంకల్పం కొంచెం సూచనగా తెలిసింది. అయితే చక్రవర్తి ఆ విషయం శర్వవర్మామాత్యునితో సంప్రతించలేదు. ఆ విషయం కూడా విదూషకుడెరుగును. కనకనే నందివర్మతో అతడంత ధైర్యంగా మాట్లాడడం జరిగింది.

నందివర్మ వింధ్యాటవికి వెళ్ళిపోయిన మరునాటి ఉదయమే విదూషకుడు చక్రవర్తి సన్నిధికి వెళ్లాడు. జ్యేష్ఠకుమారుని గురించీ మలయవతిని గురించీ అనేకవిధాలుగా మథనపడుతున్న చక్రవర్తి కతనిరాకతో ముఖం కొంచెం వికసించింది. చక్రవర్తి విదూషకునివైపు కొంచెం ప్రశ్నార్థకంగా చూచాడు:

"ఇకముందు మావంటి అల్పులకు తమ దర్శనం కూడా లభించదేమోనని భయంపట్టుకుంది. అందుకనే అమాత్యులు రాకపూర్వమే తమ దర్శనం చేసుకొనిపోదామని వచ్చాను!" అన్నాడు విదూషకుడొక నవ్వు నవ్వి ఆ విధంగా చక్రవర్తితో అతిచనువుగా మాటాడేఅధికారం విశ్వంభరశర్మకొక్కడికే కద్దు.

చక్రవర్తి పక్కుమని ఒక్క నవ్వు నవ్వాడు.

"నీవుకూడా నన్నే నిందిస్తున్నావూ? సరే కానీ!"

"తమరిని కాక మరెవరిని నిందించమన్నారు! అడవులుపట్టి పోయిన మహామాత్యుల అంతేవాసి నందివర్మ ద్వారం దగ్గర పడిగాపులు పడి కూర్చున్నా తమ దర్శనమైనా లభించలేదటే!"

ఆ మాట విని చక్రవర్తి నిలువునా నిర్ఘాంతపోయాడు:

"నాకేమీ తెలియనే తెలియదే!"

"నేనూ అదే అనుకొన్నాను!" అని విదూషకుడొక్కమారుగా విరగబడి నవ్వాడు.

"పోనీ శర్వవర్మామాత్యులైనా తమతో నందివర్మవిషయం విన్నవించలేదా?"

ప్రాచీన గాథాలహరి

పి. గణపతి శాస్త్రి

# గీర్వాణ భాషాభ్యాసం

"నిన్ననే వారితో ఏవేవో విషయాలు సంప్రతించాము. వారీ విషయమే ఎత్తుకోలేదే!"

విదూషకుడు మళ్ళీ విరగబడి నవ్వాడు:
"అందుకనే మనవి చేసుకొన్నాను! అస్మదాదుల కిక తమదర్శనం కూడా లభించదేమో నని!"

చక్రవర్తి ఆ విషయం అంతా సవిస్తరంగా వివరించి చెప్పవలసిందని అడిగాడు. శర్వవర్మ నందివర్మకు, తనకు మధ్యన నడిచిన వ్యవహారం అంతా వరసగా తు, చ తప్పకుండా ఏకరువు పెట్టాడు. శర్వవర్మ చేసిన మోసం అంతా చక్రవర్తి కొక్క క్షణంలో అవగాహన అయిపోయింది. అతడావిధంగా మోసగించడానికి కారణం కూడా మంచు విడిపోయినట్టు విడిపోయింది.

చక్రవర్తి వినువెంటనే ప్రతిహారిని పిలిచి వెంటనే శర్మవర్మామాత్యులను వెంటబెట్టుకుని రావలసిందని ఆజ్ఞాపించాడు. అతడు వచ్చేవరకు అలాగే గంభీరంగా ప్రతీక్షిస్తూ కూర్చున్నాడు. శర్వవర్మకు నిలుచున్నపాటుగా చక్రవర్తి పిలిపించడానికి గల కారణమేమో బోధపడలేదు. అందుచేత కంగారుపడుతూ చక్రవర్తి కెదురుగా వచ్చి నిలుచున్నాడు. చక్రవర్తి మంత్రిని చూచి కూర్చోమని కూడా అనలేదు:

"ఈ గుణాఢ్యామాత్యులరణ్యానికి వెళ్ళినప్పటినించీ నాకు తిన్నగా నిద్ర కూడా పట్టడం లేదు!" అన్నాడు.

చక్రవర్తి ఆవిధంగా ప్రసంగించడానికి కారణమేమీ శర్వవర్మకు తెలియలేదు. అలాగే తెల్లబోయి నిలుచున్నాడు.

చక్రవర్తి మళ్ళీ అందుకొన్నాడు:
"మీరు వెంటనే బయలుదేరివెళ్ళి గుణాఢ్యామాత్యులెలాగైనా తిరిగీ మహామాత్య భారం స్వీకరించేటట్టు చెయ్యాలి!"

ఆ మాటతో శర్వవర్మ తలపై ఒక పెద్ద పిడుగు పడ్డట్టయింది! ఆ పరిస్థితిలో సార్వభౌముని మాటకెదురాడడానికతనికి సాహసం కలగలేదు! కనక నెమ్మదిగా నీళ్లు నమిలాడు:

"చిత్తం అలాగే! అయితే వారిప్పుడు తిరిగీ ఇక్కడికి వస్తారా అని—"

"ఎలాగైనా సరే! మీరు వారి నిక్కడికి తోడుకునివచ్చి తీరాలి!" అని గర్జించాడు చక్రవర్తి.

శర్మవర్మ కిక నీళ్లు నములడంవల్ల లాభం లేదని అనిపించింది:

"అలాగే తోడుకువస్తాను గాని అంత నిలుచున్నపాటుగా వారినిక్కడికి తోడుకు రావలసినంత అవసరం ఏమి వచ్చిందీ!" అని సూటిగా అడిగాడు.

"అది మీ. కనవసరం!" అని తిరిగీ గర్జించాడు చక్రవర్తి. తరవాత కొంత తమాయించుకొన్నాడు: "గుణాఢ్య మాత్యులను అడవులపాలు చేశావనీ, పట్టపురాణిని కట్టుబట్టలతో పుట్టింటికి పంపించి వేశావనీ లోకమంతా నన్ననరానిమాట లంటున్నారు! నేనెంతటి అప్రతిష్ఠపాలై పోయానో మీకేమి తెలుసు!" అన్నాడలాగే రుసరుసలాడుతూ.

"దాసుల తప్పిదాలు ధర్మప్రభువులకంట గడుతుందీ పామరలోకం!" అని విదూషకుడింకొక సమిధ వేశాడు.

ఆ మాటతో శర్మవర్మామాత్యునికిక ఊపిరే ఆడలేదు. ఒకమారు దురుసుగా విదూషకునికేసి చూచి నెమ్మదిగా విన్నవించుకొన్నాడు: "తమ ఆజ్ఞ ప్రకారం నేడే వింధ్యాటవికి వెళ్ళిపోతాను. కాయకష్టలా కాళ్లా వేళ్లా పడి వారిని ప్రార్థిస్తాను. అయితే మరి వారు నా మాట మన్నిస్తారో మన్నించరో అని మాత్రం భయపడుతున్నాను!"

"మీరు స్వయంగా వెళ్లి ప్రార్థిస్తే మీ ప్రార్థన అంగీకరించి తీరతారు. కావలిస్తే విశ్వంభర శర్మను కూడా వెంటబెట్టుకుని వెళ్ళండి. ఏమి చేసినా సరే! వారినిక్కడికి తోడుకువచ్చి తీరాలి! తెలిసిందా!"

అని చక్రవర్తి సింహాసనందిగి వెంటనే తన అభ్యంతర మందిరంలోనికి వెళ్ళిపోయాడు:

శర్మవర్మామాత్యునికి భీభత్సంతో ఒక్కసారిగా తలకొట్టి వేసినట్టయింది. చక్రవర్తి ఆ విధంగా దురుసుగా ప్రసంగించడం అతడిదివర కెన్నడూ చవి చూడలేదు! అందులోను విదూషకుని సమక్షంలో ఆ విధంగా పరిచారకుని కాజ్ఞాపించినట్లాజ్ఞాపించడం అతనికి మరింత తలవంపయింది. చక్రవర్తి అక్కడనించి వెళ్లిపోయినదాకా అతడు దించినతల ఇక మళ్లీ ఎత్తనేలేదు. ఆతరవాత కొంతసేపటివరకు అలాగే తలవంచుకొని కూర్చున్నాడు. తరవాత తలఎత్తి విదూషకుని వైపు చూచాడు. అతనిని చూచిన తరవాత మళ్ళీ అతనికింకొకమారు తలకొట్టి వేసినట్లయింది!

చక్రవర్తి అభ్యంతర మందిరంలోనికి వెళ్ళిపోగానే విదూషకుడు విశ్వంభర శర్మ పొట్ట చేత్తో పట్టుకుని కడుపు చెక్కలయ్యేటట్టు విరగబడి నవ్వుతున్నాడు!

౧౩

అటువిమ్మట వినువెంటనే శర్వవర్మ తన భవంతికి చేరుకొన్నాడు. ఆనాటి చక్రవర్తి క్రోధావేశం తలుచుకొన్నకొద్దీ అతని హృదయం దహించుకుపోయింది. హఠాత్తుగా చక్రవర్తికంతటి క్రోధావేశం కలగడానికి కారణమేమో అతనికి బోధపడలేదు. పరిచారికలను కొందరిని పిలిపించి అంతఃపురంలో ఇటీవల జరిగిన విశేషాలన్నీ చాలా వరకవగాహన చేసుకొన్నాడు. అయినా చక్రవర్తి కతనిపై అంతటి ఆగ్రహం కలగడానికి కారణమేమో అతనికి తెలియలేదు.

కాని అంతమాత్రంచేత శర్వవర్మ కంగారుపడిపోలేదు. చక్రవర్తి క్రోధానికి అజ్ఞేయ


మీ బిడ్డ...

1, 3 సంవత్సరముల మధ్య, శాకాహారులైన మగ బిడ్డలలో, లివర్ వ్యాధులు సామాన్యమని, మా లెక్కలవల్ల తేలుచున్నది.


తరుచుగ అజీర్ణ వ్యాధులు, కడుపు ఉబ్బరము, చికాకు పడుట, కోపము, ఆకలి మందగించుట మొదలైన గుణములు లివర్ వ్యాధిని సూచించు లక్షణములు.

వకాలంలో జమ్మివారిని సలహా చేయండి.

జమ్మిస

లివర్ క్యూర్

జమ్మి వెంకటరమణయ్య & సన్స్
జమ్మి బిల్డింగ్స్, మైలాపూర్, మద్రాసు-4.
బ్రాంచి: విజయవాడ, అరంటివారి వీధి, గవర్నరుపేట, విజయనగరము పేట, బ్రాడీగంజివారి వీధి.



మైన కారణమేదో ఉండి తీరాలనీ క్రమక్రమంగా అది తెలియక పోదనీ అనుకొన్నాడు.

విదూషకుడంతగా విరగబడి నవ్వడం అతనికి మరింత యాతన కలిగించింది. ఆ అజ్ఞేయమైన రహస్యమేదో విదూషకునికి తెలిసి ఉండవచ్చునని అతనికి కొంచెం అనుమానం కలిగింది. ఏమైనా తానేమీ తొందరపడి పోకూడదనీ చక్రవర్తి ప్రసన్నంగా ఉన్నప్పుడింకొకమారాయన దర్శనం చేసుకోవడం మంచిదనీ అనుకొన్నాడు.

గుణాఢ్యుడు తిరిగివచ్చి మహామాత్యాధికారం స్వీకరించేపక్షంలో తన మహాప్రాభవానికిక తిలోదకాలే శరణ్యమనీ అంతకంటె వేరే గత్యంతరమేమీ లేదనీ నిశ్చయించుకొన్నాడు. అయితే గుణాఢ్యుడు తిరిగి వచ్చి మహామాత్యాధికారం స్వీకరిస్తాడా?

ఎలాగైనాసరే ఆ విషయంలో శాయశక్తులా ప్రయత్నించి తీరవలసిందేనని చక్రవర్తి అతికఠినంగా ఆజ్ఞాపించాడు. ఒకవేళ గుణాఢ్యుడు తిరిగి రాకపోతేనో!

ఏమైనా చక్రవర్తి దురాగ్రహానికి శర్వవర్మ గురికావలసిందే!

శర్వవర్మామాత్యునికదంతా ముందు గొయ్యి వెనక నుయ్యి మాదిరిగా కనబడింది అయినా అతడంతమాత్రం చేత బెదిరిపోకుండా తిరిగి ఇంకొకమారు చక్రవర్తి సన్నిధికి వెళ్ళి గుణాఢ్యుని సందర్శించడానికి బయలుదేరుతున్నానని అన్నాడు. తన కర్తవ్యంలోగల కష్టసుఖాలన్నీ చక్రవర్తికింకొకమారు విన్నవించుకొన్నాడు. శర్వవర్మ అదృష్టవశాత్తు ఆనాడు చక్రవర్తి ముఖంలో కొంచెం ప్రసన్న భావం ప్రత్యక్షమైంది. అయితే గుణాఢ్యుడు తిరిగి మహామాత్య భారం స్వీకరించేటట్లు ప్రయత్నం చెయ్యవలసిందేనని చక్రవర్తి నొక్కి నొక్కి చెప్పాడు.



ఫిలిమ్స్ డివిజన్ వారి డాక్యుమెంటరీ "ఖజురాహో" లో ఒక శిల్పం. ఈ డాక్యుమెంటరీని మోహన్ వాధ్వానీ డైరెక్టు చేశారు.

ఒకవేళ గుణాఢ్యుడే కారణం చేతనయినా దాని కంగీకరించని పక్షంలో శాతవాహన సామ్రాజ్య ఆస్థాన మహాకవి పదమైనా స్వీకరించేటట్లు చెయ్యవలసిందనీ అది అత్యంతావశ్యకమనీ అన్నాడు. శర్వవర్మకు చక్రవర్తి ప్రసన్న ముఖ భంగిమ చూడగానే మరి కొంచెం ధైర్యం కలిగింది. "ఒకవేళ వార్ధక్యంలో వారు దానికి కూడా సమ్మతించక పోతేనో—?" అన్నాడు కొంచెం సందేహిస్తూ.

"చక్రవర్తి బృహత్కథా మహాకావ్యం దక్షిణాపథ విద్వత్కవులకే గాక ఆర్యావర్త విద్వాంసులందరికీ అందించవలెనని అభిలషిస్తున్నారనీ, ఆ కావ్యం స్వయంగా పరిశీలించవలెనని ఎంతో ఉత్సాహిస్తున్నారనీ చెప్పండి! ఎలాగైనా వారా మహాకావ్యం మన ఆస్థానానికి సమర్పించేటట్లైనా ప్రయత్నించండి! అది చాలా ముఖ్యం!" అన్నాడు చక్రవర్తి కొంత లోతుగా ఆలోచించి.

ఆ చివరి మాటతో శర్వవర్మకు ప్రాణం లేచి వచ్చినట్లయింది.

ఇటీవలనే నందివర్మ అతని సన్నిధికి వచ్చి ఆ విషయంలో సాయం చెయ్యవలసిందని ప్రార్థించాడు. కాని అది గుణాఢ్యుని అభ్యర్థనగా పేర్కొని ఉండలేదు. బహుశః గుణాఢ్యుడే ఆ విధంగా నందివర్మను పంపించి ఉండవచ్చునని శర్వవర్మ అనుమానించాడు. దానితో గుణాఢ్యుడు తిరిగి ప్రతిష్ఠాన నగరానికి రావాలని అభిలషిస్తున్నాడనీ క్రమక్రమంగా అది తన మహామాత్యాధికారానికొక పెద్దప్రతిబంధకంగా ఏర్పడగలదనీ భయపడ్డాడు. వెంటనే నందివర్మనా విధంగా మభ్యపెట్టాడు.

అటుపిమ్మటనే చక్రవర్తి అతనిమీద ఆ విధంగా విరుచుకు పడడం జరిగింది. బహుశః విదూషకుని వలననే ఆ విషయం ఆలాగ వివరించి ఉండవచ్చునని అందువల్లనే చక్రవర్తికి తనపై అంతటి క్రోధావేశం కలిగి ఉండవచ్చునని శర్వవర్మకు కొంచెం మాచాయగా స్ఫురించింది. కనకనే గుణాఢ్యుని దగ్గరకు వెళ్ళేటప్పుడు విదూషకుని వెంటబెట్టుకుని పోవడం మంచిది కాదని నిశ్చయించుకొన్నాడు. మాటవరసకొకమారు తనతో రావడానికి వీలుపడుతుందా అని విదూష

# ★ గీర్వాణ భాషాభ్యాసం ★

కుణ్ణి అడిగిచూచాడు. విదూషకుడా మాటకు కొంచెం హేళనగా సమాధానం ఇచ్చాడు:

"పెళ్ళికి వెళ్ళేవారెవరైనా పిల్లినికూడా చంకబెట్టుకు పోతారా? మీవెనక నేనెందుకు? ఆమాత్రం స్వల్పకార్యం మీరు సాధించలేరు గనకనా?" అన్నాడొక నవ్వునవ్వి.

ఆ సమాధానంతో శర్వవర్మ ఒక పెద్ద నిట్టూర్పు విడిచిపెట్టి వెంటనే వింధ్యాటవికి వెళ్ళిపోయాడు.

నందివర్మ అంతకుపూర్వమే వింధ్యాటవికి వెళిపోయారు. కొన్ని రోజుల పాటతడు వింధ్యాటవిలో లేనివిషయం గుణాఢ్యునికి తెలిసింది. దానికి కారణమేమని గుణసేనుని ప్రశ్నించాడు. గుణసేనుడావిషయం తనకంతబాగా తెలియదనీ అయితే నందివర్మ బంధువుల నెవరినో సందర్శించడానికని ప్రతిష్ఠాన నగరానికి వెడితే వెళ్ళి ఉండవచ్చుననీ అన్నాడు. నందివర్మ తిరిగివచ్చి ప్రతిష్ఠాన నగరంలో జరిగిన విషయాలన్నీ గుణసేనునితో చెప్పి అవన్నీ అతి రహస్యంగా దాచవలసిందని ఆదేశించాడు. ఆపైన గుణసేనునికిక ఆ విషయంలో నోరుమెదపడానికి కూడా ధైర్యం చాలలేదు.

అటుపిమ్మట రెండు మూడు రోజులు గడిచిన తరవాత శర్వవర్మ వింధ్యాటవికి వెళ్ళి వెంటనే గుణాఢ్యుని సందర్శించాడు.

గుణాఢ్యు డతనిరాకకెంతో ఆశ్చర్యపోయాడు. ఆపైన శర్వవర్మ కోరికవిని మరింత నిర్ఘాంతపోయాడు. అయినా ఎంతో మర్యాదగా ప్రత్యుత్తరం ఇచ్చాడు:

"అయితే మీరింతదూరం శ్రమపడి ఇక్కడికి వచ్చిన దిందుకే అంటే నేను నమ్మలేకపోతున్నాను. లేకపోతే ఈ వయస్సులో నేను తిరిగీ ప్రతిష్ఠాన నగరానికి రావడమేమిటి చెప్పండి?"

"ఇది నా అభ్యర్థనకాదు. స్వయంగా శాతవాహన చక్రవర్తి చేసిన అభ్యర్థన. అంతవారి అభ్యర్థన తిరస్కరించడం సముచితంకాదు. ఆపైన మరి తమ చిత్తం!"

ఎంతచెప్పినా గుణాఢ్యుడా ప్రార్థన కంగీకరించలేదు. చివరకాస్థాన మహాకవిగా ఉండడానికి కూడా అంగీకరించలేదు. శర్వవర్మ దానికి లోలోపల సంతోషించకపోలేదు. అయితే పైపైకి చాలా నిరుత్సాహపడిపోయినట్టే నటించాడు. చిట్టచివరికి చక్రవర్తికి బృహత్కథ ఆర్యావర్త విద్వాంసులందరికీ అందించిన గౌరవమెలనా దక్కించవలసినదనీ, చక్రవర్తి స్వయంగా ఆ మహాకావ్యం చదివి ఆనందించవలెనని ఎంతో కుతూహలపడుతున్నారనీ అన్నాడు. గుణాఢ్యుడా అభ్యర్థనకింకా గౌరవంగా ప్రత్యుత్తరం ఇచ్చాడు.

"అదంతా పైశాచీ భాషలో రచించిన కావ్యం. కేవలం ఆటవికులు అమాయికంగా గానం చేసుకోడానికే నేనది రచించాడు. ఆర్యావర్త విద్వాంసులు, అరుమాపాల్లో అఖండ గీర్వాణ పాండిత్యం సంపాదించిన చక్రవర్తి అది పరిశీలించి ఆనందించవలసినంతఘనత దానిలో ఏమీ లేదు! నా మాట నమ్మండి! చక్రవర్తికీ విషయంలో నా క్షమాపణ తెలుపుడు చెయ్యండి!"

ఆమాటలు వినగానే శర్వవర్మకు ముచ్చెమటలుపోశాయి. ఆవిధంగా గుణాఢ్యునికి విన్నవించడానికే అతనికి తలకొట్టివేసినంత పని అయింది. పైగా అతని వాక్యంలోని నిగూఢ వ్యంగ్యం శర్వవర్మ హృదయంలో ఒక విష దిగ్ధబాణంలా నాటుకొన్నది. నందివర్మ చెప్పిన దానినిబట్టి గుణాఢ్యుడు తప్పక ఆ ప్రార్థన అంగీకరింప గలడని శరవర్మ నిశ్చయించుకొన్నాడు. కాని ప్రత్యుత్తరం ఆ విధంగా వినిపించేసరికిక నోటమాట లేక నిర్ఘాంతపడిపోయాడు. కొంత సేపటికి నెమ్మదిగా తనసంశయం వెల్లడించాడు. "ఇటీవలనే నందివర్మ ప్రతిష్ఠాన నగరం వచ్చి ఈ విషయంలో చక్రవర్తి దర్శనం ఇప్పించవలసిందని సన్నభ్యర్థించాడు. అయితే—" అని శర్వవర్మ ఆ విషయం నెమ్మదిగా ఉపక్రమించాడు.

"నందివర్మ ఈ విషయంలో మీ సన్నిధికి వచ్చాడా? నిజంగా నే!" అన్నాడు గుణాఢ్యుడెంతో ఆశ్చర్యపడి.

"అవును! అతడు మీ అభ్యనుజ్ఞ మీదనే నా దగ్గరకు వచ్చాడని అనుకొన్నాను."

"నా అభ్యనుజ్ఞ మీదనా? చక్రవర్తి సన్నిధికా?" ఎంతటి అభూత కల్పన!" అని గుణాఢ్యుడలాగే నిర్ఘాంతపోయాడు.

"ఆహవనీయాగ్నిలో హోమమైనా చేస్తానుగాని నేనా కావ్యం చక్రవర్తికెన్నడు సమర్పించేది లేదు! స్వప్నంలోనైనా నాకటువంటి సంకల్పం కలగలేదు! మరి కలగబోదు కూడా?" అని తిరిగీ గర్జించాడు గుణాఢ్యుడు.

ఆ ప్రత్యుత్తరంతో ఆచార్యుని అభ్యనుజ్ఞలేకుండానే నందివర్మ ఆ విధంగా కోరి ఉంటాడని శర్వవర్మ గ్రహించుకొన్నాడు. ఇప్పుడైనా వ్యవహారం చెయ్యిదాటిపోకుండా జాగ్రత్త పడవలెనని నిశ్చయించుకొన్నాడు.

గుణాఢ్యుని అరణ్యగమనంతో చక్రవర్తికి కలిగిన పశ్చాత్తాపము, ఆమహాకావ్యంపై చక్రవర్తికీ, దక్షిణాపథ విద్వాంసులకు కలిగిన మహాగౌరవము, మొదలైన విషయాలేకరువుపెట్టి ఆకావ్యం చక్రవర్తి కర్పింపవలసిందని సవినయంగా అభ్యర్థించాడు. కాని గుణాఢ్యుడు వినలేదు! శర్వవర్మ గుణాఢ్యుని చేతులు పట్టుకొని ప్రతిమాలుకొన్నాడు. అయినా గుణాఢ్యుడు వినలేదు! పైగా నందివర్మ చేసిన ద్రోహానికతనిపై మండిపడ్డాడు. 'నందీ! నందీ!' అని గట్టిగా ఒకటిరెండు మారులు పిలిచాడు. అదృష్టవశాత్తు నందివర్మ ఆ సమయంలో అక్కడ లేడు. లేకపోతే శర్వవర్మ సముక్షంలోనే గుణాఢ్యు డతనిపై మండిపడేవాడు.

గుణాఢ్యుడు క్రోధావేశంలో ఉన్నప్పుడతనినిక ఎవరు అడ్డుకోలేరనీ ఆసమయంలో ఏది చెప్పినా ఇక బూడిదలో పోసిన పన్నీరేననీ శర్వవర్మకు తెలుసును. ఇక చేసేదేమీ లేక సవినయంగా గుణాఢ్యుని దగ్గర సెలవు తీసుకుని తిరిగి ప్రతిష్ఠాన నగరానికి బయలుదేరాడు.

—సశేషం




సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి ఆరోగ్యమును సంతానమునుకలుగజేయును. అన్ని చోట్లదొరకును. సీసా రు. 2/8

కృష్ణా లేబరేటరీ, బెజవాడ

# గీర్వాణ భాషాభ్యాసం

## ౧౪

[గత సంచిక తరవాయి]

శర్వవర్మ వింధ్యాటవికి వచ్చేవరకు గుణాఢ్యుని జీవితం బహు ప్రశాంతంగా సాగిపోయింది. బృహత్కథాకావ్య పరిసమాప్తితో అతని కొక సత్రయాగం నిర్విఘ్నంగా, సమగ్రంగా కొనసాగించినంత సంతోషం కలిగింది.

కాని శర్వవర్మ తెలియజేసిన నందివర్మ వృత్తాంతం వినగానే అతని హృదయంలో దావానలం చెలరేగింది. బృహత్కథా వ్యాప్తికోసం నందివర్మకు శర్వవర్మామాత్యుని ప్రార్థింపవలసినంత అవసరం ఏమి కలిగిందో తెలియలేదు. ఆ విషయంలో గుణాఢ్యు డెన్నడు నందివర్మతో ప్రసంగించనైనా ప్రసంగించలేదు. అలాంటప్పుడు నందివర్మ పనిగట్టుకుని శర్వవర్మామాత్యుని దగ్గిరికి వెళ్ళి, ఆవిధంగా ప్రాధేయపడవలసినంత అవసరం ఏమివచ్చింది?

శర్వవర్మ ప్రతిష్ఠాన నగరానికి ప్రయాణ మయ్యేసరికి బాగా చీకటిపడింది. వింధ్యాటవిలో కీచురాళ్ళ మోత గింగురుమని మారుమోగింది. గుణాఢ్యు డగ్నిహోత్రం గృహంలో కూర్చుని హోమజ్వాలలపై పవలోకిస్తూ వెంటనే నందివర్మను తీసుకురావలసిందని గుణసేనుని కాజ్ఞాపించాడు. ఆ సమయంలో ఆచార్యుని ముఖం గుణసేనుని కింకొక అగ్నిజ్వాలలా భాసించింది!

వెంటనే అతడు నందివర్మకోసం అరణ్యంలోనికి వెళ్ళిపోయాడు. అంతవరకు నందివర్మకు శర్వవర్మ వింధ్యారణ్యానికి వచ్చిన వృత్తాంతమే తెలియలేదు. అత డానాటి మధ్యాహ్నంనించీ ఆచార్యుని క్షేత్రసస్య సంరక్షణలో పడి సతమతమవుతున్నాడు. గుణసేను డతని కాచార్యుని ఆజ్ఞ తెలియబరిచాడు. శర్వవర్మామాత్యునికీ, గుణాఢ్యునికీ మధ్య నడిచిన ప్రసంగం కూడా సంగ్రహంగా తెలియజేశాడు.

చక్రవర్తి ఆజ్ఞానుసారంగానే శర్వవర్మామాత్యు డావిధంగా వింధ్యాటవికి వచ్చి ఉండవచ్చునని నందివర్మ ఊహించాడు. బహుశః విదూషకుని ప్రేరణవల్లనే చక్రవర్తి తమ అభిప్రాయం మార్చుకొని ఉండవచ్చునని అనుకొన్నాడు.

అంతేగాని విదూషకుడు విశ్వంభర శర్మ నడిపించిన గ్రంథం కొంచెమైనా అతనికి తెలియలేదు. అతని ఊహాంచాలాలలోకూడా అది స్ఫురించలేదు. ఏది ఏమైనా వ్యవహారం అంతా పూర్తిగా విషమించిపోయినదని నందివర్మకు భయం వేసింది. ఆ తరుణంలో జరిగినదంతా ఆచార్యునికి పూసగుచ్చినట్లు చెప్పడంకంటె గత్యంతరమేమీ లేదని నిశ్చయించుకొన్నాడు. తొందర తొందరగా ఆచార్యుని సన్నిధికివెళ్ళి తాను చేసినదంతా ఆచార్యునికి విన్నవించి బృహత్కథావ్యాప్తికోసమే తానా విధంగా ప్రయత్నించాననీ తన తప్పిదం మన్నించవలసిందనీ ప్రార్థించాడు. గుణాఢ్యుడు కొంతసే పతనివైపు నిశితంగా చూశాడు:

## ప్రాచీన గాథాలహరి

"నేను సమస్తము విడిచిపెట్టి ఈ వింధ్యాటవి కెందుకు వచ్చానో నీకు కొంచెమైనా తెలియలేదన్నమాట!"

"కొంచెం తెలియకపోలేదు"

"నీ కేమీ తెలియలేదు! తెలిసి ఉంటే నీ వావిధంగా శర్వవర్మామాత్యులను ప్రాధేయపడి ఉండవు!" నందివర్మ ఆమాటతో బాగా దిగులుపడిపోయాడు.

"ఈ రాజాస్థానాల గాలి కూడా సోకని వింధ్యాటవిలో నా వార్ధక్యం వెళ్ళబుచ్చుకుందామని అనుకొన్నాను. గాని ఇక్కడ కూడా నాకా కల్లోలం తప్పలేదు." నందివర్మ కిక ఏమనడానికీ పాలుపోలేదు. గుణాఢ్యుడు కొంతసేపటివరకు మాట్లాడలేదు. అలాగ కొంతసేపూరుకొని ఒక్క వేడి నిట్టూర్పు విడిచిపెట్టాడు:

"చివరికి కన్నకొడుకులవంటి శిష్యులను కూడా నేనిక విశ్వసించడానికి వీలు లేదన్న మాట!"

ఆచార్యు డామాట ఎందుకన్నాడో నందివర్మకు తెలియలేదు. ఒక్కొక్క మాట అంటున్నకొద్దీ ఆచార్యుని ముఖం హోమజ్వాలలా వెలిగిపోయింది. నందివర్మ కిక ఏమనడానికీ ఏమి చెయ్యడానికీ పాలుపోలేదు. కొంచెంసే పూరుకుని నెమ్మదిగా నసిగాడు: "చక్రవర్తి ప్రార్థనపై శర్వవర్మామాత్యులే మిమ్మల్ని అంతగా ప్రాధేయపడినప్పుడిక దీనిలో మనకు తలవంపేముంది?"

"అవును! తలవంపేమున్నది! శర్వవర్మామాత్యులిప్పుడు గుణాఢ్యుని మహాకావ్యం స్వయంగా సముద్ధరించిన మహామహులని ప్రతిష్ఠాన నగరంలో అంతటా ఊరేగుతారు! దానిలో మనకు తలవంపేమున్నది! తలలెత్తుకొని తిరిగేవారికే తలవంపులుగాని అడవులు పట్టిపోయినవారి కిక తలవంపులేమున్నాయిలే! నీ వన్నది నిజమే!"

ఆచార్యుని వాక్కులోని నిశితవ్యంగ్యం నందివర్మ హృదయంలో శూలాగ్రంలా వేధించింది. తరవాత నందివర్మ మరింక దించిన తల పైకెత్తకుండా చల్లచల్లగా అక్కడనించి జారిపోయాడు.

అటుపిమ్మట గుణాఢ్యుడు నాలుగైదు రోజులవరకు శిష్యులతో ప్రసంగించనే లేదు. దానికి కారణమేమో శిష్యులిద్దరికీ బోధపడలేదు. ఆవిధమైన దీర్ఘక్రోధం వారెన్నడు చవిచూడలేదు. ఆ పరిస్థితిలో వారిద్దరు గుణాఢ్యున్ని అగ్నిహోత్ర గృహ సమీపానికి వెళ్ళడానికికూడా సాహసించలేదు.

ఆచార్యు డా నాలుగైదురోజులు అగ్నిహోత్రగృహంలోనే ఉండిపోయాడు. ఎప్పుడోగాని ఇవతలకు వచ్చేవాడుకాడు.

ఒకనాడు నందివర్మ సాహసించి గుణాఢ్యుని అగ్నిహోత్రగృహద్వారంలో నిలబడి కనురెప్పపాటులేకుండా ఆచార్యుని ధోరణి పరిశీలించాడు.

అంతే! నందివర్మ కా దారుణం చూడగానే నాలుక పిడచగట్టుకుపోయింది. నోట మాటరాలేదు. కాళ్ళాడలేదు!

పి. గణపతి శాస్త్రి

గుణాఢ్యుడు తానిన్నాళ్లుగా రచించిన బృహత్కథ అంతా ఒక్కొక్క పత్రమే చదివి అగ్నిహోత్రంలో ఆహుతి చేస్తున్నాడు. ఆ తాళపత్రాహుతితో ఆహవనీయాగ్నిహోత్రం జాజ్వల్యమానంగా వెలిగిపోతూంది. అలాగలాగ వందలాది తాళపత్రాలగ్నిహోత్రంలో ఆహుతి అయిపోతున్నాయి. గుణాఢ్యుడెంతోకాలం నించి సంకల్పించి సంకల్పించి వార్థక్య దౌర్బల్యావస్థలో కూడా దైవందిన దీక్షలో సమాప్తి చేసిన మహాకావ్యమది! అదంతా నేటికీవిధంగా అగ్నిహోత్రజ్వాలకాహుతి అయిపోతున్నది!

నందివర్మ ఇక నిలవలేక తొందర తొందరగా లోపలికి వెళ్ళి ఆచార్యుని పాదాలపై వ్రాలి ఆ గ్రంథం ఆ విధంగా ఆహుతి చెయ్యవద్దని అనేకవిధాలుగా ప్రాధేయపడ్డాడు. తాను చేసిన అపరాధం మన్నించవలసినదనీ అనుమతిలేనిదే ఇంకెన్నడు అటువంటి పని చెయ్యననీ కాళ్ళా వేళ్ళా పడి ప్రతిమాలుకొన్నాడు.

గుణాఢ్యుడంతటితో ఆహోమం ముగించి లేచాడు. అతనిలో జాజ్వల్యమానంగా ప్రజ్వలించిన క్రోధాగ్నిజ్వాల అంతా అంతటితో చాలా వరకు ఉపశమించింది. ఒక్క దీర్ఘనిశ్వాసం విడిచి నిశితంగా నందివర్మకేసి చూచాడు.

"నేను జీవించినంతకాలము ఇటువంటి పొరబాటిక జరగకపోవచ్చును. కాని ఆపైన జరగదనే నమ్మకం ఏమి ఉంది?"

ఆచార్యుని అనంతరంకూడా ఆ మహాకావ్యం రాజన్యులెవరికీ అర్పించనని నందివర్మ వింధ్యవాసినీదేవి సాక్షిగా ఘోరశపథం పట్టాడు. ఆ శపథంతో గుణాఢ్యుని హృదయానికి బాగా ఊరట కలిగింది.

అయితే ఏమి ప్రయోజనం? అప్పటికప్పుడే గుణాఢ్యమహాకవి రచించిన ౭ లక్షల గ్రంథంలోను ఆరులక్షల గ్రంథం ఆహవనీయాగ్నిజ్వాలలో ఆహుతి అయిపోయింది. ఆ గ్రంథం అంతా ఆహుతి అయిపోగానే గుణాఢ్యుని హృదయంలోని ఉత్సాహ సందోహాలన్నీ ఒక్కమారుగా నశించిపోయాయి. జవసత్వాలన్నీ హఠాత్తుగా హరించుకుపోయినట్లయింది.

మొదలు నరికిన తరువులోని జీవచైతన్యం కొంతకాలంవరకు ఎక్కడా చెక్కు చెదరకుండా అలాగే నిలిచి సంచలిస్తున్నట్టు కనిపిస్తుంది. ఆచార్యునికి కూడా అదే అవస్థ పట్టింది.

గుణాఢ్యుడానాటినించీ శిష్యులతోను, ఆటవికులతోను, ఎంతో ఆప్యాయంగా ప్రసంగిస్తూనే ఉన్నాడు. అయినా అతని హృదయం ఎందుచేతనో అంతర్ముఖమై అనుక్షణము వింధ్యవాసినిచరణధ్యా


## భలే బాగుంది, నాన్నా!

అవును, ఈ పిల్లవాడు సంతోషముగా ఉన్నాడు. వాని తండ్రి ఎల్లప్పుడూ జాన్సన్స్ బేబీ పౌడరు వాడును. అది మెత్తగా, చల్లగా ఉండి ఆ లేత చర్మమునకు ఎంతో హాయి నిచ్చును!



Johnson's TRADE MARK

జాన్సన్స్ బేబీ పౌడరు




### ఉచితము

పిల్లల సంరక్షణను గురించిన ఉచిత యింగ్లీషు పుస్తకము కావాలని వ్రాయండి. దీనిలో తల్లి తండ్రులకు ఉపయోగపడే విషయములు ఎన్నో ఉన్నాయి.

జాన్సన్ & జాన్సన్

పి. ఓ. బాక్సు 1976, డిపార్టుమెంట్ 22 పి.

# ★ గీర్వాణభాషాభ్యాసం ★

సంలో లీనమైపోయింది. బృహత్కథాదహనంతో అతని హృదయంలోని లౌకికరాగద్వేషాలు, ఈర్ష్యాసూయలు అన్నీ ఒక్కసారుగా అంతరించిపోయాయి. పిమ్మట ఒక విధమైన నిర్లిప్తస్థితి ఏర్పడింది.

అప్పటినించీ ఆచార్యుని హృదయంలో అనిదంపూర్వమైన ఆధ్యాత్మిక పరిణతి ఏదో కలిగిందని శిష్యులిద్దరు అనుకొన్నారు. నానాటికీ కృశించిపోతున్న ఆచార్యుని కేలోటురాకుండా అత్యంత భక్తిశ్రద్ధలతో పరిచర్యలు చేశారు. అయినా ఆచార్యుని ముఖభంగిమ వారికి కేవలం నివురుగప్పిన హోమాగ్నిలా కనిపించింది.

౧౫

శర్వవర్మ వింధ్యాటవికి రాగానే మొట్టమొదటగా ఎలాగైనా నందివర్మను కలుసుకొని సంప్రతించవలెననీ అనంతరమే గుణాఢ్యునితో సంప్రతించవలెననీ అనుకొన్నాడు. కాని అనుకొన్నట్టుగా మొట్టమొదట నందివర్మ కనిపించలేదు. అయినా బృహత్కథాకావ్యం సంపాదించలేకపోతామా అనే ధైర్యంతో, గుణాఢ్యుని సందర్శించాడు. శర్వవర్మ సంకల్పం నెరవేరలేదు. సరిగదా గుణాఢ్యుని క్రోధం ఆ ప్రార్థనతో మరింత రెచ్చిపోయినట్లు కనబడింది. ఇక చేసేదేమీ లేక వెంటనే ప్రతిష్ఠాన నగరానికి వెళ్లి చక్రవర్తికి జరిగినదంతా విన్నవించాడు. ఆవార్త వినగానే చక్రవర్తిముఖంలో ధూమరేఖ ధుమధుమలాడింది:

"చివరికి ఆ మహాకావ్యం మనకర్పించడానికి కూడా వారంగీకరించలేదా?"

"అంతకన్న ఆ కావ్యం ఆహవనీయాగ్నిలో హోమం చెయ్యడమే సముచితమని వారి భావన!"

అని శర్వవర్మ చక్రవర్తి ముఖంవైపు పరిశీలనగా చూచాడు. ఆ మాటతోనైనా చక్రవర్తి గుణాఢ్యునియెడల విరక్తి కలగకపోతుందా అని అతని ధైర్యం!

కాని ఆమాట వినిన్నే చక్రవర్తి పక్కున నవ్వాడు:

"అంతమాత్రంచేతనే మీరు చేతులు ముడుచుకొని తిరిగి వచ్చివేశారన్నమాట! అంతేనా?"

శర్వవర్మ చక్రవర్తి మాటలలోని అధిక్షేపం గ్రహించి తెల్లబోయాడు

"శాతవాహన సామ్రాజ్య మహామాత్యులైనా తామీమాత్రం స్వల్పకార్యం నెరవేర్చుకొని రాలేకపోతారా! అని అనుకొన్నాను నేనే కొంచెం భ్రమప్రమాదాలకు లోనయినాను!" అన్నాడు చక్రవర్తి హేలగా నిట్టూర్చి.

శర్వవర్మ చేతులుజోడించి నిలబడ్డాడు:

"మహాప్రభూ! తమకు భ్రమప్రమాదాలేమిటి? నేనే ఆమాత్రం స్వల్పకార్యం సాధించుకు రాలేకపోతానా? అని అహంకరించాను. నావల్ల పెద్ద తప్పిదమే జరిగిపోయింది." అని నెమ్మదిగా కూర్చున్నాడు.

శర్వవర్మ ప్రభువులాగ్రహావిష్టులైఉన్నప్పుడవలంబించవలసిన మెళుకువలన్నీ బాగా తెలిసినవాడు. అందుచేతనే మరింక క్షమాపణ


చల్లనైన, తెల్లని

బ్రిల్‌క్రీమ్ BRYLCREEM

బ్రిల్‌క్రీమ్ వాడి మీ కేశములను ఎక్కువ నిగనిగలాడుచు నలుపుగా ఉంచుకొనండి

★ బ్రిల్‌క్రీమ్‌లోనున్న పరిశుభ్రమైన పేరుకున్న నూనెలు మీ కేశముల సహజ నల్లదనమును, తళతళ మెరుస్తు కనపడేలాగ చేయును.

★ శుభ్రమైన, తెల్లని బ్రిల్‌క్రీమ్‌ను ప్రతిరోజు మీ శిరస్సునకు వాడండి. ఇది చుండ్రు రాకుండా మీ కేశములను శుభ్రముగ మరియు ఆరోగ్యకరముగా నుంచును.

★ బ్రిల్‌క్రీమ్ కొద్దిగా రాచుకుంటేనే చాలును! అందువలన పొదుపు చేకూరును. నేడే ఒక సీసాను కొని మీరు మీరే నిర్ధారణ పరచుకొండి.






ఇతర ఉన్నతి పొందిన వారివలె వినూ మన్‌కడ్ కూడ బ్రిల్‌క్రీమ్ వాడును

ఇహా ఉన్నతి పొందిన వారు వాడేది

బ్రిల్‌క్రీమ్


BRL. 2968 (Tel.)

కంటె ఉపాయాంతరమేమీ లేదను కొన్నాడు. కాని చక్రవర్తి ఆ వ్యవహారం అంతటితో విడిచిపెట్టలేదు.

"విశ్వంభరశర్మ విజ్ఞప్తికూడా వారు పెడచెవిని పెట్టారన్నమాట!" అన్నాడు కొంచెం పరీక్షగా శర్వవర్మవైపు చూచి.

"విశ్వంభరశర్మను నేను వెంటబెట్టుకు పోలేదు!" అన్నాడు శర్వవర్మ కొంచెం తలవంచి.

"ఎందుచేత!"

"ఆమాత్రం స్వల్పకార్యం నేను సాధించుకు రాలేకపోతానా! అని అహంకరించానని తమకిదివరకే మనవి చేసుకున్నాను అదే పెద్ద పొరబాటైపోయింది."

"లేకపోతే విదూషకుడేమైనా మీ అమాత్యాధికారం అపహరించగలడని అనుమానించారేమో!" అన్నాడు చక్రవర్తి ఒక చిరునవ్వు చిలకరించి. శర్వవర్మ కామాటతో నిలుచున్న పాటుగా గండ్రగొడ్డలితో తల నరికివేసి నట్లయింది:

"మహాప్రభూ! ఈ మహామాత్యాధికారం నిర్వహించడానికి నేను కేవలం అసమర్థుణ్ణి! దీనికి గుణాఢ్యామాత్యులే సర్వసమర్థులు!" అన్నాడు.

ఆపైన శర్వవర్మ దించినతల తిరిగీ పైకెత్తలేదు. చక్రవర్తి అంతటితో విడిచిపెటలేదు:

"అయితే వింధ్యాటవికి వెళ్ళినా గుణాఢ్యుల విధంగా సిద్ధసంకల్పులైనవారు చాలా అనుదుగా ఉంటారు!" అన్నాడు.

"తమ సెలవైతే వింధ్యాటవి కింకొకమారు వెళ్ళి వారిని తిరిగీ ప్రార్థింతామని అనుకుంటున్నాను." అన్నాడు శర్వవర్మ ప్రభు హృదయం గ్రహించి.

"మీరు వెళ్ళితే వ్యవహారం మరి విషమిస్తుంది. ఆ విషయం నాకింతవు ముందే తెలుసును!"

అని చక్రవర్తి అలాగే ఔదాసీన్యం వహించాడు. చక్రవర్తికి ముందే తెలిసి నప్పుడు నన్నెందుకు పంపించారో! అని శర్వవర్మ కొంచెం మథనపడ్డాడు. ప్రభువు హృదయగాంభీర్యం ఇంతవరకు శర్వవర్మకు పూర్తిగా అవగాహన కానేలేదు. అయిన దనుకొని భ్రమప్రమాదాలలో పడ్డానని శర్వవర్మ చాలా పశ్చాత్తాపపడ్డాడు. ఆపైన మరి చేసేదేమీ లేక చక్రవర్తిదగ్గర సెలవుతీసుకొని వెళ్ళిపోయాడు.

అటుపిమ్మట కొంతసేపటికి విదూషకుడు విశ్వంభరశర్మ అక్కడికి వచ్చి చక్రవర్తి సన్నిహితంగా కూర్చున్నాడు:

"వ్యవహారం అంతా చెయ్యి దాటిపోయింది! మహాప్రభూ!" అన్నాడెంతో వ్యథిత హృదయంతో.

"ఏమి జరిగింది?" అన్నాడు చక్రవర్తి.

"గుణాఢ్యామాత్యులు తమ మహాకావ్యం ఆహవనీయాగ్నిజ్వాలలలో ఆహుతి చేసివేశారట! "ఇదిగో నందివర్మ అంచీల మీద పంపిన భూర్జపత్రలేఖ! తమరే చిత్తగించండి." అన్నాడు విదూషకుడు కంగారుగా అది అందించి. చక్రవర్తికది చదివినా ఆ హఠాత్సంఘటనకు కారణం తెలియలేదు.

"ఇంతకీ ఈ దుస్సంఘటనకు కారణం?" అన్నాడు చక్రవర్తి ఇంకా ఆ లేఖవైపు చూస్తూ.

"కారణం వేరే అన్వేషించాలా! మన శర్వవర్మమాత్యుల రాజకార్య ధౌరంధర్యమే దానికి కారణమై ఉండాలి! అయితే ఇంకా ఒకలక్షగ్రంథం మిగిలి ఉండడం కొంచెం గుడ్డిలో మెల్లగా కనిపిస్తోంది."

హాలశాతవాహనునికీ మహాకావ్య దహన వృత్తాంతం వినగానే నవనాడులుకుంగిపోయినట్లయింది. ఇంతటి వైపరీత్యం జరగగలదని చక్రవర్తి ఎన్నడు ఊహించిఉండలేదు.

ఆంధ్ర శాతవాహన సామ్రాజ్యంలో అంతటా హాల చక్రవర్తి కవివత్సలుడనే బిరుదు వహించాడు. అపూర్వమైన కవి కార్యాదరణవల్లనే చక్రవర్తికా బిరుదేర్పడి అతనిసామ్రాజ్యంలో అంతటా పేరుమోసింది.

అవిధంగా కీర్తి వహించిన చక్రవర్తికా వృత్తాంతం విపరీతంగా మనోవేదన కలిగించింది పరీక్షగా విదూషకునివైపు చూచాడు:

'మరిక మన కర్తవ్యం?" విదూషకుడేమీ మాటలాడలేదు.

"నీవొకసారి వెళ్ళి గుణాఢ్యులను సందర్శిస్తే?"

"నాకీవిషయంలో శర్వవర్మామాత్యుల కున్న అహంభావమేమీ లేదు." అన్నాడు విదూషకుడు కొంచెం సంకోచిస్తూ. "నాకది తెలియకపోలేదు! ఇది వినయంతో సాధించవలసిన విషయం." అన్నాడు చక్రవర్తి.

"మేమంతా కొద్దో గొప్పో అహంభావ దూషితులమే. నిజానికి తమరొక్కరే సహజ వినయ సంపన్నులు!"

చక్రవర్తి పకపక్కన నవ్వాడు: "దానికేమి గాని నీవొక్కసారి వింధ్యాటవికి వెళ్ళివస్తే సర్వం సానుకూలపడవచ్చును!"

"ఇది నా ఒక్కడివల్ల సాధ్యం కాదేమోనని భయపడుతున్నాను. ఆపైన తమచిత్తం" "అది నాకు తెలియక పోలేదు."

"అయితే వింధ్యాటవిలో మృగయోత్సవం చాటింపించండి!"

"సరే!" అని చక్రవర్తి ఒక దీర్ఘనిశ్వాసం విడిచిపెట్టాడు. ★


గెలవండి **64,000** గెలవండి

రిజిస్టర్డు నెం. 1257. పోటీ నెం. V-3

మా సీల్డు అఫిషియల్ కీ సొల్యూషన్ ప్రీమియర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు వారివద్ద ఉన్నది. వారి అధికారముతో అది ప్రకటించబడును. ప్రథమ బహుమతి ఆల్ కరెక్టు రు. 32,000. రెండవబహుమతి మొదటి రెండు లైనులు కరెక్టు రు. 16,000 మూడవ బహుమతి మొదటి ఒక లైన్ కరెక్టు రు. 8,000. నాలుగవ బహుమతి మొదటి రెండు నెంబర్లు కరెక్టు రు. 4,800 (మా కీ సొల్యూషన్ ప్రకారం నిలువుగా, అడ్డంగా వుండవలెను.) ఎక్కువ ఎంట్రీలు పంపినవారికి రాయల్ ఎన్‌ఫీల్డు మోటారుసైకిల్ నెం. 499 మోడల్ లేక రు 3,200 ప్రత్యేక బహుమానము.

KEY. S.No V-1

50

| | | | |
|---|---|---|---|
| 15 | 10 | 8 | 17 |
| 20 | 5 | 11 | 14 |
| 9 | 16 | 18 | 7 |
| 6 | 19 | 13 | 12 |

**ఆఖరు తేది 28-8-56 ఫలితములు 31-8-56**

ప్రవేశ రుసుము: ఒక ఎంట్రీకి రు. 1/-; 4 ఎంట్రీలకు రు. 3/-; 16 ఎంట్రీలకు రు. 10/- 50 ఎంట్రీలకు రు. 26/-; 100 ఎంట్రీలకు రు. 40/.

58

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

సాల్వ్ చేయవలసిన విధానము:-ఈ చదరములో 7 నుండి 22 వరకు గల అంకెలు నిలువునా అయిమూలగా అడ్డముగా ఎటు కూడినా 58 వచ్చేట్లు వేయాలి ఒక అంకె ఒకమారే వాడాలి. సాదా కాగితముమీద ఎన్ని ఎంట్రీలైనా పంపవచ్చును. ప్రతి ఎంట్రీకింద, పంపేవారి పేరు అడ్రసు అంకెలు స్పష్టంగా పెద్ద అక్షరాలతో ఇంగ్లీషులో వ్రాయాలి. సొమ్ము ఇండియన్ పోస్టల్ ఆర్డర్లుగా, లేక మనియార్డర్లుగా పంపాలి. మనియార్డరు రశీదులు యెంట్రీల వెంట పంపవలెను. ప్రతి మనియార్డరు ఫారమునకు జతపరుచు కూపనులో సొమ్ము పంపువారు తన పేరు, అడ్రసు ఇంగ్లీషులో వ్రాయవలెను. విదేశములవారు ఎంట్రీ సొమ్మును బ్రిటిషు పోస్టల్ ఆర్డరుద్వారా పంపించవలెను. "వసూలును బట్టి బహుమతుల సొమ్ము మారుచుండును." మేనేజరు తీర్మానము ఆఖరు, చట్టబద్ధమైనది. 0-4-0 స్టాంపులు. పంపినచో పోస్టులో ఫలితములు తెలుపబడును. మా ప్రత్యేకరూల్సు, షరతులు బాగా తెలిసినవారేపోటీలో పాల్గొనాలి.

Vijaya Competitions 25-A Sunkurama Chetty Street Madras-1.

# గీర్వాణ భాషా భ్యాసం

## ప్రాచీన గాథాలహరి

పి. గణపతిశాస్త్రి

(గతసంచిక తరవాయి)

౧౬

పట్టరాని క్రోధావేశంతో బృహత్కథలో చాలా భాగం దహించివెయ్యగానే గుణాఢ్యుని కొకటి రెండు రోజుల వరకు ఒక పెద్దబరువు దించివేసినట్లయింది పిమ్మట లోలోపల భరింపరాని వేదన బయలుదేరింది ఆ వేదనాతీవ్రతలో అతని హృదయం వింధ్యవాసినీ పాదపద్మధ్యానంలో లీనమై పోయింది

కాని ఇంకా నాలుగైదురోజులు గడిచి పోయేసరికి దుర్భరమైన పశ్చాత్తాపం పీడించడం మొదలుపెట్టింది

గుణాఢ్యు డెన్నోనాళ్ళుగా సంకల్పించిన మహాకవిత అక్షరరూపంలో సాక్షాత్కరించి అతని కళ్లెదురుగ్గా మూర్తీభవించింది ఆ మహాకావ్యం తిరిగీ పఠించుకొన్నప్పు డతని కది స్వీయ పోలికల్లా కనిపించలేదు వింధ్యవాసినీ కృపావిర్భూతమైన అమర కవితావాహినిగా స్ఫురించింది ఆ కవితావాహిని అంతా ఒక్కమారుగా నామరూపాలైనా లేకుండా నశించిపోయింది నందివర్మ అడ్డుపడకపోతే ఆ మిగిలిన లక్ష గ్రంథముకూడా అగ్నిజ్వాలలో భస్మీపటలమైపోవలసిందే

ఏమైనా ఆ నశించిపోయిన కావ్యం అతడీక తిరిగి రచించలేడు అదంతా మహా విస్మృతికథంలో పడి నశించిపోయింది అంతే!

గుణాఢ్యుని జీవచైతన్యంలోని ప్రతి స్పందనము, ప్రతి రక్తాణువు ఆ మహాకావ్య సృష్టిలో అంతర్లీనమై ఆహుతి అయింది కాని చిట్టచివరి కావిధంగా భస్మీపటలమై పోయింది ఆ దుర్భర వేదనాస్మృతి అతని జీవనాడులన్నీ దహించివెయ్యడం మొదలు పెట్టింది

ఆ వేదన దుర్భరమైనకొద్దీ అతనిహృదయం వింధ్యవాసినీ పాదపద్మ స్వచ్ఛ శీతలచ్ఛాయల్లో లీనమైపోయేది ఆ ధ్యాన తన్మయతలో అతని హృదయంలోని నిరంతర దురంత వేదన అంతా అంతరించి హృదయం ఒక ప్రశాంత నిర్లిప్తస్థితిలో నిలిచేది ఆ ప్రశాంతభావంలో అతనికి చక్రవర్తి, శర్వవర్మ మొదలైనవారి చర్యలన్నీ బాలక్రీడల లీలలో భాసించేవి వారిపై అతని హృదయంలో ఆవిర్భవించిన అసూయాద్వేషాదులన్నీ కరిగి సురిగిపోయేవి గుణాఢ్యుడవన్నీ తలుచుకొని తన ఈర్ష్యాసూయలకు తనలో తానే పశ్చాత్తాపపడి చిరునవ్వులు నవ్వుకొనేవాడు వింధ్యవాసినీ పాదపద్మ ధ్యానంలో నిర్లిప్తమైన అతని హృదయంలో జీవనలీల అంతా ఒక నిత్య నూతనమైన దివ్య లీలగా గోచరించింది

అతడావిధమైన పరిణతస్థితిలో ఉన్నప్పుడు శాల చక్రవర్తి విదూషకునితో కలిసి వింధ్యాటవికి వెళ్లడం జరిగింది వింధ్యాటవికి వెళ్లేముందు దర్శనార్థమై వింధ్యాటవికి వస్తున్నానని గుణాఢ్యునికి సందేశం పంపించాడు

కాని ప్రతిష్ఠాననగరంలోని వారందరికీ చక్రవర్తి మృగయా వినోదార్థమై వింధ్యాటవికి వేంచేస్తున్నారని మాత్రమే తెలిసింది చక్రవర్తి తమ సంకల్పం వెల్లడించడానికి సంకోచిస్తున్నారని గ్రహించి విదూషకుడే ఆ విధంగా వెల్లడించవలసిందని సలహా ఇచ్చాడు ఎంతటి ప్రయోజనాపేక్ష కలిగినా ప్రభువులకు స్వీయప్రయోజనం వెల్లడించడం అంటే తల కొట్టివేసినట్లనిపిస్తుంది

చక్రవర్తికి, విదూషకునికి గుణాఢ్యుడు ఆశ్రమవాసులు, అనేక విధాలుగా రాజోచిత మర్యాదలు జరిపారు

అవన్నీ చాలా శుభసూచకంగా ఉన్నాయని విదూషకుడు పసిగట్టివేశాడు అందువలన చక్రవర్తి ప్రసంగ ప్రారంభానికి ముందు గుణాఢ్యునితో కొంచెం కుశల ప్రసంగం నడిపించి తమ ఆగమనానికి పూర్వరంగం తెలియజేశాడు గుణాఢ్యుడంతా విని తటస్థంగా మాట్లాడకూరుకున్నాడు. అంతేగాని అవుననిగాని కాదనిగాని చెప్పలేదు

అప్పటికి మధ్యాహ్నం దాటి బాగా చల్లబడిపోయింది. ఆసమయంలోనే చక్రవర్తి స్వయంగా గుణాఢ్యుని సందర్శనానికి విచ్చేశాడు కొంచెం కుశలప్రశ్నాదికం జరిగిన తరవాత బృహత్కథా ప్రశంసలోనికి దిగి దైవికమైన ఆపత్తువల్ల అదంతా చాలా భాగం అగ్నికి ఆహుతి అయిపోయినదని విన్నాననీ అవశిష్ట గ్రంథమైనా తన కర్పించవలసినదనీ అది ఒక మహాభాగ్యంగా పరిగణించగలననీ అన్నాడు తిరిగీ ఆ మహాకావ్యం అనేక విధాలుగా ప్రశంసించడం ప్రారంభించాడు

గుణాఢ్యుడు చక్రవర్తిచేసిన కావ్య ప్రశస్తి అంతా విని "అదంతా ఆవింధ్యవాసినీజనని కరుణాఫలం! నేనెంతటి వాణ్ణి!" అన్నాడు. తరవాత అతని కంఠం గాద్గదికలో కరిగిపోయింది అంతేనే గాని చక్రవర్తిప్రార్థన కింకా సరియైన ప్రత్యుత్తరం రాలేదు! చక్రవర్తి తిరిగీ తన అభ్యర్థన గుణాఢ్యునికి తెలియజేసుకొన్నాడు ఆ పైన గుణాఢ్యునికి తన తటస్థమానం సముచితం కాదని అనిపించింది చిరునవ్వుతో చక్రవర్తి అభీష్టం ప్రకారమే జరగవచ్చునని అన్నాడు వెంటనే విదూషకుడు విశ్వంభరశర్మ అందుకొన్నాడు

"చక్రవర్తి నిజంగా మహాదృష్టవంతులు! కాకపోతే బృహత్కథాపూజా భాగ్యం కలగడం అంటే సామాన్యమా!"

"గుణాఢ్య మాత్యులకు నాపైన కలిగిన వాత్సల్యానికది తార్కాణం" అన్నాడు చక్రవర్తి అనంతరం ప్రతిష్ఠాన నగరానికివచ్చి రాజకార్యాలలో సదుపదేశ భాగ్యం కలిగించవలసిందని కూడా ప్రార్థించాడు గాని గుణాఢ్యుడా మాటపై ఒక చిరునవ్వు చిందించి మాట్లాడకూరుకొన్నాడు. చక్రవర్తి ఇక లాభం లేదని అంతటితో తన ప్రసంగం విరమించి వేశాడు

౧౭

నందివర్మకు చక్రవర్తి, విదూషకుడు హఠాత్తుగా వింధ్యాటవికి రావడమే ఎంతో

కొత్త ఆకర్షణ

వచ్చేవారమే ప్రారంభం

# "ఫణి"

## సీరియల్ నాటకం

రచన:

## ప్రఖ్యా శ్రీరామమూర్తి.

అపరాధ పరిశోధన ఇతి వృత్తంతో ఫ్రెడరిక్ నాట్ ఆంగ్ల నాటకం మాతృకగా శ్రీ ప్రఖ్యా శ్రీరామమూర్తి రచించిన "ఫణి" నాటకం సీరియల్‌గా ఆంధ్ర వారపత్రికలో పై వారం (5-9-1956) నుండి ప్రచురిస్తున్నాము ఈ నాటక మాతృక ఆధారంగా తీసిన హాలీవుడ్ చిత్రం భారతదేశంలో నిషేధింపబడింది రంగస్థలంపై ప్రదర్శనకు అనుకూలంగా, పాఠకులకు, ప్రేక్షకులకు ఉత్కంఠ కలిగించేరీతిగా రచింపబడిన ఈనాటకం సర్వజనాదరణీయంకాగలదని మానమ్మిక.

నేడే మీ కాపీ రిజర్వు చేసుకోండి.

ఆశ్చర్యం కలిగించింది అప్పైన శర్వవర్మామాత్యునితో ఆ విధంగా ప్రసంగించిన గుణాఢ్యుడు విశ్వంభర శర్మ, చక్రవర్తి ప్రార్థించేసరికి ఆ విధంగా మారిపోవడం మరింత ఆశ్చర్యం కలిగించింది కొవ్వదహనం జరిగిన తరవాత గుణాఢ్యునిలో కొంతవరకు హృదయపరివర్తనం జరిగిన విషయం నందివర్మకు తెలియక పోలేదు అయితే అంతమాత్రం చేత రాజన్యుల పేరు చెబితేనే మండిపడిపోయే ఆచార్యుని హృదయంలో అంతటి మహా పరివర్తనం ఎలాగ కలిగింది? విశ్వంభర శర్మ ఏదో చేసి ఉంటాడని నందివర్మకు కొంచెం అనుమానం కలిగింది విదూషకుడా సమయంలో ఒక వృక్షచ్ఛాయలో కూర్చుని అరణ్య సౌందర్యం అవలోకిస్తూ ఎంతో ఉల్లాసంగా ఉన్నట్లు కనిపించాడు నందివర్మ అతని దగ్గిరికి వెళ్ళి తన హృదయంలో బయలుదేరిన సందేహాలన్నీ ఒకటొకటే వెళ్ళబోసుకొన్నాడు విదూషకుడు వాటి కన్నిటికీ తగిన విధంగా సమాధానాలు చెప్పి చాలా వరకతని సందేహాలన్నీ తొలగించాడు అయితే శర్వవర్మను చూడగానే మండిపడిన ఆచార్యుడు విశ్వంభర శర్మ కొంచెం విన్నవించేసరికి ఆవిధంగా చక్రవర్తిపై అంతటి సుముఖత్వం కనబరచడమే అతనికి అవగాహన కాలేదు దానిపై విదూషకుడో నవ్వు నవ్వి నందివర్మ చెవిలో మెల్లిగా ఊదాడు

"గుణాఢ్యులతో మాట్లాడే విధంగా మాట్లాడితే అంతటి సజ్జనులు, సహృదయులు, మరి కనిపించరు! అది తెలియని వారాయన బొత్తిగా విరసులని భ్రమిస్తుంటారు! అదీగాక ఈ ఘడియవరకు నా ప్రార్థన వారెన్నడు కాదనలేదు వారికి నామీద ఉండుకున్న వాత్సల్యం అటిది

"అయితే అదంతా శర్వవర్మ దోషమే నన్నమాట!" విదూషకుడు పక్కున నవ్వాడు

"నాయనా! నందీ! దీనిలో శర్వవర్మామాత్యుల దోషం మాత్రం ఏముంది? అమాత్యులీ భూచక్రం అంతా తమ భుజస్కంధాలపై జరిగి తిరుగుతున్నదని భ్రమించారు గాని సమస్తము చక్రవర్తి లీలామాత్రమేనని వారు గ్రహించుకోలేకపోయారు!"

"అంటే?"

"శర్వవర్మామాత్యులను పంపిస్తే వ్యవహారం అంతా మొదటికి వస్తుందని వారికి ముందే తెలుసును!"

"ఆఁ అయితే ఎందుకు పంపించినట్లో?"

"ఇంకా ఎంతని వివరించేది? అమాత్యుల అహంభావం అంతా అణిచివెయ్యడానికే!"

"ఆ! ఆ! శర్వవర్మామాత్యులంటే చక్రవర్తి కెంతో గౌరవమనీ వారిమాట వేదవాక్కులా పరిగణిస్తారనీ అంటారే!"

"పరిగణిస్తే పరిగణించవచ్చును దానికేమి? దానిదారి వేరు! దీనిదారి వేరు!

అని విశ్వంభర శర్మ నెమ్మదిగా కన్నుగీటాడు

"అయితే గుణాఢ్యులంటే వారికి బొత్తిగా కిట్టదని అంటారే! హఠాత్తుగా వారిమీద అంతటి గౌరవప్రపత్తులు కలగడానికి కారణం?"

"వారి కొకరంటే కిట్టడం మరొకరంటే కిట్టకపోవడం అనేవి ఏవీ లేవయ్యా! అంతా

# ★ గీర్వాణ భాషాభ్యాసం ★

రాజకార్య ప్రయోజనాలమీద ఆధారపడి ఉంటుందయ్యా! ప్రస్తుతం వారికి శర్వ వర్మామాత్యుల చాకచక్యము అవసరమే! గుణాఢ్యుల బృహత్కథ ఆదరింపారన్న ప్రతిష్ఠ అవసరమే! శర్వవర్మామాత్యుల అహంభావం అణిచివెయ్యడము అవసరమే! అందుచేతనే యవనిక వెనకాల నిలబడి స్వయంగా ఈ నాటకం అంతా వారే ఆడించారు అయితే కేవల భూమికాధారులైన శర్వవర్మామాత్యులు మొదలైన మహామహులంతా దీనికంతటికీ తామే కర్తలమని ఊరేగారు వెంటనే దానికి సముచితమైన ప్రాయశ్చిత్తం కూడా అనుభవించారు. తెలిసిందా?"

"అయితే గీర్వాణ భాషాభ్యాసము, ఆ విద్వత్పరీక్ష అవ్వన్నీ కేవలము నటనలే అన్నమాట!"

దానిమీద విదూషకుడు మళ్ళీ పకపక నవ్వాడు

"నందీ! నీవింకా గహనాతి గహనమైన విషయాలలో ప్రవేశిస్తున్నావు ఇవి అస్మదాదులకు కూడా ఇంకా దృశ్యాదృశ్యంగానే ఉండిపోయినటువంటి వ్యవహారాలు ప్రభువు వారికి గీర్వాణపాండిత్యంమీద అభిమానం ఉండనూ ఉంది లేనూ లేదు వారు విద్వత్ప్రభువులు కాదని ఎవరనగలరు! ఇక వారి విద్వత్పక్షపాతం విషయం వేరే వివరించవలసిన అవసరమే లేదుగదా! అయితే ఏది రాజ్యకార్య ప్రయోజనమో ఏది కాదో నిర్ణయించడంమాత్రం చాలా కష్టం! ఈ గీర్వాణ భాషాభ్యాస వ్యవహారం అంతా లీలావతీ దేవిగారికి పట్టమహిషీ పట్టం కట్టడానికి, శర్వవర్మామాత్యులకు మహామాత్యపట్టం కట్టడానికి మాత్రమే ఉద్దేశింపబడిందేమోనని నా అనుమానం! అయితే ప్రభు హృదయం ఇదమిత్థమని నిరయించడానికి మానవమాత్రులం మనమెవరం! నాయనా! సాక్షాత్తు ఆపరమేష్ఠికి కూడా ప్రభు హృదయం తిన్నగా తెలియదనే నా అనుమానం"

నందివర్మకింకా అనుమానం తీరలేదు.

"దక్షిణాపథంలో అంతటా చక్రవర్తి ఆజ్ఞ ప్రతిహతంగా చెల్లిపోతూంది గదా! దీనికోసమని ఇన్ని డొంక తిరుగుళ్ళెందుకో!"

విదూషకుడు మళ్ళీ నవ్వాడు:

"అయ్యో! వెర్రి వాడా! పరమేశ్వర లీలలైనా అవగాహన చేసుకోవచ్చును గాని ప్రభులీల లెవరికీ అవగాహన కావు అవగాహన అయిపోయిందను కొన్న శర్వవర్మామాత్యుల తల ఏవిధంగా బొప్పి కట్టిందో నీవు చూచావుగదా! నావంటి వాడికిదంతా వారి లీలామాత్రమనే అనిపిస్తూంది నేను 'ప్రభుకృపైవ కేవలం' అని ఇలాగే నా రోజులు వెళ్ళబుచ్చుకుంటున్నాను"

"మీదంతా చమత్కార ధోరణే! ఏమైనా ఆచార్యుల విషయంలో తాము చేసిన ఉపకృతి చిరస్మరణీయం!" అన్నాడు నందివర్మ

"నందీ! 'నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్' అన్నట్టుగా నేను కేవలం నిమిత్తమాత్రుణ్ని ఈ లేనిపోని అహంభావం నాకెందుకు నాయనా!"

అని విదూషకుడు మళ్ళీ కన్నుగీటాడు. అతని కొంటెతనం చూసేసరికి నందివర్మలో నవ్వుఊరకలు వేసుకుంటూ పైపైకి పొంగింది!

## ౧౨

అనంతరం గుణాఢ్య మహాకవి తన అవశిష్టబృహత్కథాకావ్యం చక్రవర్తికి సమర్పించాడు చక్రవర్తి ఆ మహాకావ్యం ఎంతో ఆప్యాయంగా కళ్ళ కద్దుకొన్నాడు.

ప్రతిష్ఠాన నగరానికి విచ్చేయ వలసిందనీ, అగ్నిజ్వాలా దగ్ధమైపోయిన ఆ మహాకావ్యం అంతా తిరిగీ రచించవలసినదనీ, తనకు సదుపదేశ భాగ్యం కలిగించవలసిందనీ తిరిగి ఇంకొకమారెంతో ఆప్యాయంగా ప్రార్థించాడు గుణాఢ్యుడు తనలో జవసత్వాలన్నీ ఉడిగిపోయాయనీ ఇక పరిశిష్టజీవితం వింధ్యవాసినీ చరణసేవలోనే గడిపివెయ్యవలెననీ, తన అశక్తత మన్నించవలసిందనీ అనేక విధాలుగా ప్రార్థించాడు

ఆ మహాకావ్యం ఆస్థాన ప్రవేశోత్సవం ఎంతో మహావైభవంగా జరిగింది దానికి లంబోదరభట్టు, విష్ణుశర్మ, మొదలైన విటవ మహావిద్వాంసు లెందరో విచ్చేశారు ఆ లెఖ్యలేకొక మహావిద్వాంసులందరు ఆమహాకావ్యం ఆలకించి గుణాఢ్యుడు వ్యాసమహాకవి అపరావతారమనీ పరిశిష్ట గ్రంథమే ఆ మహాకవి అతిలోక ప్రతిభ వేనోళ్ళచాటుతున్నదనీ ప్రశంసించారు. చక్రవర్తి ఆజ్ఞపై లేఖకులనేకు లామహాకావ్య మాతృక ననుసరించి తాళభూర్జపత్ర పుత్రిక లెన్నెన్నో లిఖించారు చక్రవర్తి ఆజ్ఞపై ఆ పుత్రికలలో చాలాభాగం ఆసేతుహిమాచల సార్వభౌమాస్థానాలన్నిటికీ పంపించారు ఆ విధంగా బృహత్కథ ఆనాడార్యావర్తంలో అంతటా విశేషఖ్యాతి పొందింది.

మలయవతీ దేవికావార్త ఎంతైనా ఆనందం కలిగించింది చక్రవర్తి గుణాఢ్యామాత్యులను తిరిగీ మహామాత్యాధికారం స్వీకరించవలసినదని ప్రార్థించారన్న శుభవార్తకూడా ఆమె చెవిని పడింది గుణాఢ్యులా ప్రార్థన మన్నించలేదని విని ఆమె ఎంతైనా కించపడింది అయితే గుణాఢ్యులమీద చక్రవర్తికంతటి గౌరవప్రపత్తులు కలిగినతరవాత ఇక శర్వవర్మామాత్యుని ఆట లంతగా సాగవనీ అప్పుడప్పుడు గుణాఢ్యుని సదుపదేశం చక్రవర్తి మన్నింపక పోరని ఆమె గ్రహించింది అదీగాక ఇటీవల శర్వవర్మామాత్యునిపై చక్రవర్తి ఆగ్రహ రామగ్రహాలు సన్నగిల్లిపోయిన విషయం కూడా ఆమెకు తెలిసింది.

ఆపైన ఆమెకుమారుడుకూడా చక్రవర్తికోసమని ఎంతో బెంగపెట్టుకున్నాడు. చక్రవర్తి ఆమెను తిరిగి ప్రతిష్ఠానానికి పంపించవలసినదని భయకచ్ఛ దేశాధిపతి కప్పుడప్పుడు తన అభ్యర్థన లందిస్తూనే ఉన్నాడు.


బొల్లి
మహాపాడ సమస్త చర్మవ్యాధులకు అమోఘ చికిత్స
క్యాటలాగు సలహా ఉచితం
జె.వి.రెడ్డి & కో రిజిష్టర్డ్
భాస్కరాశ్రమము
గోపాలపురం
తూర్పుగోదావరిజిల్లా



— మహిళలకు మాత్రం —

సంతానం కలుగలేదని నిరాశపడకండి—గర్భము వచ్చి పోతూవుంటే గర్భము నిలుపుకొనుటకు సులభసాధ్యం—శిశువులు కొన్ని మాసములే జీవించుచున్నచో, అట్టి మరణములను నివారించగలము ఋతుసంబాధమైన సమస్త వ్యాధి బాధలకు 16 సంవత్సరములనుండి చేయుచున్న గృహవైద్యము

వివరములకు వ్రాయండి

శ్రీమతి జాస్తి పర్వతవర్ధనమ్మ,
పడమర వీధి - ఏలూరు,

క్రమక్రమంగా భయకచ్ఛ దేశాధిపతి కామె వెంటనే ప్రతిష్ఠానానికి వెళ్ళిపోవడమే మంచిదని అనిపించింది దానికి నానాటికీ చిక్కి శల్యమైపోతున్న ఆమెకుమారుని దేహస్థితికూడా తోడైంది ఈ కారణాలన్నిటివల్ల మలయవతీదేవికి ప్రతిష్ఠాననగరానికి తిరిగి వెళ్ళడంకంటె గత్యంతరం కనిపించలేదు

ఆమె 'సందో రాజాధివిష్యతి' అని ఎలాగో అలాగ లేని గుండె ధైర్యం తెచ్చుకొని ప్రతిష్ఠాన నగరానికి వెళ్ళిపోయింది పుట్టింటపడిఉండడంకన్న ప్రతిష్ఠాన నగరాంతఃపురంలో పడిఉండడమే ఎంతో నయమని ఆమెకు తోచింది ప్రతిష్ఠాననగరానికి వెళ్ళినతరవాత ఆమెఊహ చాలావరకు నిజమయింది

ఏతావతా హాల శాతవాహన చక్రవర్తి అన్నివిధాలా కృతకృత్యుడయినాడు దేశదేశాలలో ఆయనకీర్తి వేయిమడుగు లినుమడించింది విద్వాంసులు, పౌరులు అందరు ఆయన విద్వదభిమానము, రాజకార్య ధౌరంధర్యము వేనోళ్ళ ప్రశంసించారు

శర్వవర్మామాత్యునికీ నూతనానుభూతితో ప్రభుహృదయం చాలావర కవగాహన అయింది అతడెంతో జాగ్రత్తతో చక్రవర్తి హృదయంలోతు లాకళించుకొంటూ చక్రవర్తి మన్ననలందుకోవడంలో మరి అంతటి ఘనుడు లేడని అనిపించుకొన్నాడు

విధి విలసితం శర్వవర్మాదు లందరిపట్ల సుముఖంగానే ప్రసరించింది గాని ఒక్క గుణాఢ్యుని పైనే అది తిన్నగా ప్రసరించలేదు

అనంతరం ఆర్యావర్తంలో అంతటా వ్యాపించిన గీర్వాణ భాషాభిమానంవల్లనైతే నేమి, పైశాచీ ప్రాకృతాభిమానం సన్నగిల్లి పోవడంవల్లనైతే నేమి పరిశిష్టమైన గుణాఢ్యుని పైశాచీ బృహత్కథకూడా ఖిలమైపోయింది

అయితే సోమదేవుడు, క్షేమేంద్రుడు ఆ కథ గీర్వాణ వాణిలోనికను అనువదించారు. సోమదేవుడు తన అనువాదానికి కథాసరిత్సాగరమని నామకరణం చేశాడు క్షేమేంద్రుని రచన బృహత్కథా మంజరిగా ప్రసిద్ధి పొందింది

సోమదేవుడు తన కావ్యం కాశ్మీరరాజ్ఞి ఆజ్ఞపై రచించినట్లు కథా సరిత్సాగర పీఠికలో తెలియజేసుకొన్నాడు

ఎక్కడి ప్రతిష్ఠాన నగరం! ఎక్కడి కాశ్మీర శ్రీనగరం! విధి విలసితం విచిత్రం చిత్రవిచిత్రమైన చరిత్రగతికి విద్వాంసు లనేకమైన కారణా లేకయవు పెట్టవచ్చును బృహత్కథా మహాకావ్యం లీలావతీ దేవి 'మోదకైస్తాడయ!' అనే పరిహాస బీజంలో అవతరించి, కాశ్మీరరాజ్ఞి కటాక్షవీక్షణాలంబనంతో ఈ లోకంలో నిలచిందన్నా అతిశయోక్తి కాదేమో! ఎవరు చెప్పగలరు?

ఏది ఏమయినా గుణాఢ్యుని బృహత్కథ ప్రారంభించిన ముహూర్తం చాలా చెడ్డది సంస్కృత ప్రాకృతాలు విసర్జించవలెనని ఆ మహాకవి పట్టిన శపథం వమ్మైపోయింది ఆ కావ్యంలో ఆరుఖండాలు అగ్నిజ్వాల కాహుతి అయిపోయాయి మిగిలినభాగమైనా పైశాచీ భాషలోనైనా నిలవలేదు అతడు విసర్జించవలెనని శపథంపట్టిన సంస్కృతంలోనే అది నిలిచింది కేవలం ఆటవికుల ఆనందం కోసమే అది రచించవలెనని రాజాస్థానాల జోలికైనా పోకూడదనీ గుణాఢ్యుడు సంకల్పించాడు చిటచివరికది సాతవాహన చక్రవర్తి కర్పించక తప్పలేదు ఆంధ్రసాతవాహన చక్రవర్తికైనా అది సముద్ధరించిన అదృష్టం దక్కలేదు! కాశ్మీర మహారాజ్ఞికి మాత్రమే ఆ మహాగౌరవం దక్కింది

అయితే గుణాఢ్యుడు చేసిన శపథంలో ఒక అంశం మాత్రమే నేటికీ యథార్థమై నిలిచింది ఆ మహాకవి ఆరు మాసాలలో గీర్వాణ భాషాభ్యాసం దుస్సాధ్యమనీ అధమం ఆరు సంవత్సరాలైనా పరిశ్రమిస్తే తప్ప గీర్వాణభాషా పాండిత్యం అసాధ్యమనీ అన్నాడు

అధునాతన పండితమ్మన్యు లనేకు లారుమాసాలు కూడా అక్కరలేకుండానే గీర్వాణ పాండిత్యం సాధించి ఉండవచ్చును!

అయితే గుణాఢ్యుని బృహత్కథ ఆధారముగా రచించిన కథాసరిత్సాగరం మాధుర్యం మాత్రం అధమం ఆరుసంవత్సరాలపాటైనా గీర్వాణ భాషాభ్యాసం చెయ్యనివారికి కేవలం గగనకుసుమమే!

సమాప్తము

---

# గులాబీపూల గుబాళింపులు

(5-వ పేజీ తరువాయి)

సరియైన సమాచారం తెలిపే చవుక పుస్తకాలు ఇంతమటుకు ప్రచురించలేదు భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భానికి మాత్రం ఒక వార్షికసంచిక వెలువరించారు దీనికైన ఖర్చు ఎక్కువే క్రింద చేసిన ఉత్సవ సంచికలో ఫోటోలు చాలాఉన్నాయి వాటిలో మన హైకమిషనర్ ఫోటోకూడా ఉంది ఇవిగాక గోపికాపరివేష్టితుడైన కృష్ణభగవానుడి బొమ్మకూడా ఒకటి ఆ సంచికలో ముద్రించారు న్యూఢిల్లీలోని బ్రిటిష్ హైకమీషను కార్యాలయం యిలాంటి సంచికలేమీ ప్రచురించదు కనీసం, బ్రిటిష్ ప్రజలఖర్చుమీద తమ హైకమీషనరుగారి అంద చందాలను, గుణగణాలను ప్రచారం చెయ్యదు పైనచెప్పిన మన రిపబ్లిక్ సంచిక అయినా బ్రిటిష్ ప్రజలకు అందుబాటులో ఉందా అదీ లేదు.

## రోజంతా "టీ"

లండనులోని ఇండియాహౌస్ చూడ వెళ్ళిన ప్రతివాడికీ అక్కడిసిబ్బంది రోజంతా నిర్విరామకృషిలో మునిగి ఉన్నట్లు కనబడక మానదు ఏమిటయ్యా ఈ నిర్విరామ కృషి అంటే, టీ తయారించడం, సేవించడం లండనులో భారతీయ పత్రికా విలేఖరులతో భారతప్రధానిజరిపినఇష్టాగోష్ఠికి నన్ను కూడా ఆహ్వానించారు హైకమీషనరుగారి అధికారిక భవనంలో ప్రధాని మమ్మల్ని కలుసుకున్నారు పెద్దజీతగాడైన బ్రిటిష్‌బట్లరొకడు మమ్మల్ని సాదరంగాలోపలికి ప్రవేశపెట్టేందుకు నియోగింపబడ్డాడు! లోపల ఎక్కడ చూసినా అలంకారార్థం ఉంచబడిన గులాబీపూల గుబాళింపులే

ఇంతకీ నా ప్రశ్న ఏమిటంటే, లండనులోని హైకమీషనుమీద మనం ఖర్చుచేసే అపారధనంలో ఏకాస్తయినా సద్వినియోగం అవుతోందా అని ఇండియాహౌస్ లోని ఈ 1250 మంది స్త్రీపురుష సిబ్బంది ఏంచేస్తున్నట్లు? సిబ్బందిని తగ్గిస్తేవచ్చిన ఇబ్బంది ఏముంది? ఈ కార్యాలయం తనిఖీకోసం పలుసార్లు అధికార్లు నియోగింపబడ్డారు వాళ్ళ తనిఖీ నివేదికలేమైనట్లు? ఇతర దేశాల ఆడిటర్ జనరల్ మాదిరి కాకుండా భారతదేశపు ఆడిటర్ జనరల్ అప్పుడప్పుడు విదేశాలలోని భారతీయ రాయబార కార్యాలయాలు సందర్శిస్తూ ఉంటారుగదా? ఆయనగారీవిషయంలో పల్లెత్తుమాట ఎప్పుడన్నా అన్నారా?

ఆర్థికాభివృద్ధికి భారతదేశానికి విదేశీద్రవ్యం ఎంత ఎక్కువ ఉంటే అంత మంచిది లండనులోని హైకమీషను ఖర్చులు తగ్గించి విదేశీద్రవ్యం మిగుల్చుకునే చర్యలేమైనా ఎవరైనా తీసుకున్నారా? మనకి గులాబీగుత్తి కావాలా, ఉక్కుఉత్పత్తి కావాలా? ఏది ముఖ్యం? ★

---

## దాంపత్య రహస్యములు

ఇది పటములతో 284 పుటలు గలది వెల రు 2/- కామకళా లేక కొక్కోకము పటములతో వెల రు 1/-పోష్టుఖర్చు ప్రత్యేకం.
DS మిత్రా & కో, 26 (BEAT) వీధి, సాకారుపేట, మద్రాసు-1